


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM

నిజామాబాద్ : fb.com/vaartha

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-7-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 169 పేజీలు: 10+4 వెల: 6.50

ఈ దశాబ్దపు అతి పెద్ద వేడుక!
రైతన్నలకు రుణ మాఫీ పండగ!



## రూ.2 లక్షల
## ఏకకాల రైతు రుణమాఫీ

18 జూలై, 2024 నుండి
నేరుగా రైతుల రుణ ఖాతాల్లో డబ్బు జమ

ప్రగతి పథం.. సకల జనహితం.. మన ప్రజా ప్రభుత్వం!

ప్రచురించిన వారు: వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం



సిఎం రేవంత్ బుధవారం రుణమాఫీపై నిర్వహించిన సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు

# నేడు రుణమాఫీ షురూ

>> విడతలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తున్నామన్నారు. 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్‌గాంధీ రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి కూడా కెసిఆర్ రూ.28వేల కోట్లు కూడా రైతురుణమాఫీ చేయలేకపోయారన్నారు. ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పామన్నారు. ఆర్థిక నిపుణులు కూడా రుణమాఫీ కష్టమని చెప్పారని, ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారని పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆనాడు సోనియమ్మ తెలంగాణ ఇచ్చారని, పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియాగాంధీ ఆనాడు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం, రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారని, రాహుల్‌గాంధీ మాట ఇచ్చారంటే అది చేసి తీరుతారన్న నమ్మకం కలిగించడం కాంగ్రెస్ శ్రేణుల బాధ్యత అన్నారు. ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవడాలని, వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా ఉండాలన్నారు. నా జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అని, ప్రతి రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**రుణమాఫీపై ఎన్నో నిద్రలేని రాత్రులను గడిపాం: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**

రుణమాఫీ పేరుతో కెసిఆర్ లాగా మాటలు చెప్పి రైతులను మభ్యపెట్టడం లేదని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని చెప్పారు. అందుకే ఏక మొత్తంలో రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి రూ.2లక్షల రైతు రుణమాఫీ అని ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ శ్రేణులకు వివరించారు. గ్రామ,మండల,నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని కాంగ్రెస్ శ్రేణులకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని సగర్వంగా చెప్పండని,దీనిపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఒకే విడతలో రూ.31 వేల కోట్లతో రుణమాఫీ చేయలేదని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ ఇచ్చిన గ్యారంటీని అమలు చేశామని పార్లమెంట్‌లో ఎంపీలు ప్రస్తావించాలని చెప్పారు. గురువారం గ్రామాల్లో,మండల కేంద్రాల్లో కూడలి నుంచి రైతుల వేదిక వరకు బైక్ ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎక్కడికక్కడ ఒక పండుగ వాతావరణంలో సంబురాలు జరగాలని అన్నారు. ఏడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి రూ.30వేల కోట్లు ఖర్చు చేసిందని సిఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

మరోవైపు రుణమాఫీ పథకాన్ని అమలు చేసేందుకు ఎన్నో నిద్రలేని రాత్రులను గడిపామని కాంగ్రెస్ నేతల సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఆగస్టు దాటకుండానే రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అన్ని కుటుంబాలకు రుణమాఫీ చేస్తామని, రేషన్‌కార్డులు లేని అరు లక్షల మంది రైతు కుటుంబాలకు రుణమాఫీ అందిస్తామన్నారు. అర్హులెవ్వరికీ ఎవరికీ ఆపం, అనర్హులెవ్వరికీ అవకాశం ఇవ్వమన్నారు. రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రతి పోలింగ్ బూతు,ప్రతి ఒటరు దగ్గరకు తీసుకెళ్లాలి. తల ఎత్తుకొని ఎక్కడా తగ్గకుండా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మిగులు బడ్జెట్‌తో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం లక్షల రూపాయల రుణమాఫీని రూ.25వేల చొప్పున నాలుగు దఫాలుగా పూర్తి చేశారన్నారు. రూ.ఏడు లక్షల కోట్ల అప్పులతో అధికారం చేపట్టిన మనం రెండు లక్షల రుణమాఫీని నెలల వ్యవధిలోనే అమలు చేస్తున్నామన్నారు.

## భారీ ఎన్‌కౌంటర్

>> సాయంత్రం 6 గంటలకు పైగా అడపాదడపా కొనసాగాయి. ఈ ప్రాంతంలో సోదాల్లో ఇప్పటివరకు 12 మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. 3 ఏకే47, 2 ఐఎన్‌ఎస్‌ఏఎస్, 1 కార్బైన్, 1 ఎస్‌ఎల్‌ఆర్ సహా 7 ఆటోమెటివ్ ఆయుధాలు ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన మావోయిస్టుల్లో తిప్పగడ్డ దళం ఇంచార్జి డివిసిఎం లక్ష్మణ్ అత్రం అలియాస్ విశాల్ అత్రం ఒకరిగా గుర్తించారు. మావోయిస్టుల గుర్తింపు, ప్రాంతంలో సోదాలు కొనసాగుతున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో సీ -60 పార్టీకు చెందిన ఒక ఎస్సై, మరో ఇద్దరు జవాన్లకు గాయా లయ్యాయి. గాయపడిన జవాన్లను హుటా హుటిన కాంకేర్ జిల్లా బ్యాండ్ పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి అక్కడ నుంచి హెలికా ప్టర్ ద్వారా గడ్చిరోలి తరలించి వైద్య చికిత్స లు అందించారు. ఎదురుకాల్పులు జరిపి తప్పించుకున్న మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## జాగ్రత్త.. లాగౌట్ చేయండి..

>> చర్యలను ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు.ఎవరూ తప్పుదోవ పట్టకుండా ఉండటానికి మనం ఎఐ కంటెంట్‌ను వాటర్ మార్కింగ్ చేస్తూ ఉపయోగించాలని ప్రధాని మోడీ వెల్లడించారు. మోడీ,బిల్ గేట్స్ భారతదేశ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ,టీకా, సాంకేతిక, మహిళాశక్తి, వాతావరణ మార్పుల గురించి మాట్లాడారు. 2023 జి20 సమ్మిట్ సందర్భంగ ఎఐ ఎలా ఉపయోగించారో ప్రధాని మోడీ చెప్పారు. కాశీ తమిళ సంగమం కార్యక్రమంలో ఎఐ తన హిందీ ప్రసంగాన్ని తమిళంలో ఎలా అనువదించిదనే విషయాలను ప్రధాని ప్రస్తావించారు.

## వర్ష సూచన

>> మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ విభాగం పేర్కొంది. బుధవారం అసిఫాబాద్,మంచిర్యాల, భూపాలపల్లి,ములుగు,కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ ఈ మేరకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం ఆసిఫాబాద్,నిర్మల్,నిజామాబాద్,భూపాలపల్లి,ములుగు,కొత్తగూడెం,వికారాబాద్,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్,వనపర్తి,నారాయణపేట,జోగులాంబ గద్వాల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. ఈనెల 21 వరకు ఉత్తర తెలంగాణతో పాటు పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాపాతం రికార్డయ్యే చాన్స్ ఉందని వివరించింది.

# ఇటు వానలు.. అటు వ్యాధులు

>> ఇతర రాష్ట్రాల వారిగా డేటా నమోదు చేస్తున్న పరిస్థితి,ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో డెంగీ కేసులు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంట్లో కనీసం ఒక్కరైనా సీజనల్ వ్యాధులతో సతమతవుతున్నారు. జలుబు,దగ్గు,జ్వరంతో ప్రజలు విలవిలలాడుతున్నారు. మరోవైపు పెరుగుతున్న డెంగీ కేసులు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. జిహెచ్‌ఎంసీ పరిధిలో డెంగీతోపాటు సీజనల్ వ్యాధుల తీవ్రత అధికంగా ఉంది. డయేరియా, ఫీవర్లు,రెస్పిరేటరీ సమస్యలతో నగరవాసులు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్న పరిస్థితి. అక్యూట్ రెస్పిటరీ ఇన్‌ఫెక్షన్‌లు,ఇన్‌ఫ్లుయెంజా కేసులు ఈసారి మరింత ఎక్కువ మందిని ఇబ్బంది పెడుతున్నాయి.

దాదాపు 20వేల మంది ఈసారి ఈ తరహా సమస్య బారిన పడటం ఆందోళన కలిగిస్తున్న అంశం. ఒక్క జులైలోనే 1200 మందికి పైగా ఈ సమస్య బారిపడినట్లు సమాచారం. ఇక ఈ ఏడాది సీజనల్ ఫివర్ బాధితులు అధికంగా ఉన్నారు.ఈనెలలో ఇప్పటి వరకు 1043 మంది సీజనల్ ఫీవర్ బాధితులు ఉన్నారు. ఇక జనవరి నుంచి ఇప్పటి వరకు 7,783 డయోరియా కేసులు వెలుగు చూశాయి. తీవ్రమైన జ్వరం,జలుబు,దగ్గుతో ఆసుత్రులకు క్యూ కడుతున్న వారి సంఖ్య అధికంగానే ఉంటోంది. ఈ నేపథ్యంలో మూడు నుంచి నాలుగు రోజుల పాటు తీవ్రమైన జ్వరం, తలనొప్పి,దగ్గు వంటివి తగ్గకుండా ఉంటే వైద్యులను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# తెరచుకున్న ఆల్మట్టి గేట్లు

>> వస్తున్నది. ఆలమట్టి నీటిమట్టం 100 టిఎంసిలకు చేరుకొంది. పశ్చిమకనుమల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో వరధ ఉధృతి బుధవారం మధ్యాహ్నం వరకు పెరిగింది. డ్యామ్ బ్యాక్‌వాటర్‌కారణంగా మహారాష్ట్రాలో ముంపు సమస్య తలేత్తే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమైనారు. ఆలమట్టిలో గరిష్టంగా 129.72 టిఎంసిల నీరు నిల్వచేసే అవకాశం ఉంది. నారాయణపూర్ రిజర్వాయర్‌కు జలశకల వచ్చింది ప్రస్తుతం అందులో 30.48టిఎంసిల నీరు ఉంది.గరిష్టంగా 33.313టిఎంసిల నీరు అందులో నిల్వచేసే సామర్థ్యం ఉంది. ప్రస్తుతం నారాయణ పూర్ జలాశయంకు 55వేల కూసెక్కుల నీరువచ్చి చేరుతోన్నది. దిగువకు 20,040క్యూసెక్కులు వదులు తున్నారు. పశ్చిమ కనుమల్లో వర్షాలు తగ్గడంతో నీటి ప్రవాహంకూడా తగ్గుముఖం పట్టే దారిలో ఉంది.

గత ఏడాది కంటే 10రోజుల మందే ఆలమట్టి డ్యామ్ గేట్లు ఎత్తడం జరిగింది. గత ఏడాది జూలై 27న ఆలమట్టి గేట్లు ఎత్తారు. తుంగభద్రలో 24గంటలో సగటున 49522క్యూసెక్కుల వరద వచ్చిచేరుతున్నది. ఇక్కడ గరిష్టంగా 105టిఎంసిలు నిలుపుకొనే సామర్థ్యం కలిగిన రిజర్వాయ ర్‌లో 39.72టిఎంసిలనీరు వచ్చిచేరింది. గోదావరి నదిలో ప్రాణహితకు ఎగువన నీటి వరద అతి తక్కువగా ఉంది. ప్రాణహిత గోదావరిలో విలీనమైన తరువాత కాళేశ్వరం నుంచి నీటి ప్రవాహం పెరుగుతున్నది.ములుగుజిల్లా కన్నాయి గూడెం మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బారేజ్ వద్ద గోదావరి నీటి మట్టం క్రమంగా పెరుగుతోన్నది, బుధవారం ఎగువనుంచి 86,630 క్యూసెక్కులవరద వస్తుండటంతో నీటి మట్టం 74.50మీటర్లకు పెరిగింది. బారాజ్‌లోని 52గేట్లు ఎత్తి 86,047 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.ఎగువన ఉన్న దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులోని ఫేస్ 3లో రెండు మోటార్లతో రోజుకు 583కూస్యసెక్‌ల నీటని భీంఘనపురం రిజర్వాయర్‌కు పంపింగ్ చేస్తున్నట్లు డిఇ శరత్, ఎఇఇ సాయిరామ్ తెలిపారు.

## సిఎం, మంత్రుల పన్నులు ప్రభుత్వం చెల్లించడంపై సిఎస్, జిఏడి కార్యదర్శికి హైకోర్టు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై17:** ముఖ్యమంత్రి,మంత్రులకు ఇస్తున్న వేతనాలకు సంబంధించిన పన్నును ప్రభుత్వం చెల్లించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన(పబ్లిక్ ఇంట్రెస్టెడ్) పిటీషన్‌పై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే,జస్టిస్ జె.అనిల్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపి, ప్రతివాదులకు నోటీసులు ఇచ్చింది. సిఎస్,జిఏడి విభాగం సెక్రటరీని కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణ వాయిదా చేసింది. ఆదాయ పన్ను పరిధిలోకి వచ్చే ప్రజల మాదిరే సిఎం,మంత్రులు పన్ను చెల్లించాల్సి ఉందని, కానీ ప్రభుత్వం చెల్లించడం తగదని సుపరిపాలనా వేదిక కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి ప్రజా ప్రయోజన పిటీషన్ దాఖలు చేశారు. ఆదాయ పన్ను చట్టం ప్రకారం సేవలకు వేతనాలు పొందేవాళ్లు ఆదాయ పన్ను చెల్లించాల్సిందేనని, ప్రభుత్వం చెల్లించడం నిబంధనలకు విరుద్ధమని పిటీషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.



బుధవారం ఉత్తరఖండ్‌లోని చమోలి జిల్లా మార్వాలి వద్ద భద్రినాథ్ జాతీయరహదారిపై బోల్తాపడిన కారు ప్రమాద బాధితులను తరలిస్తున్న దృశ్యం

## సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.28 వేల కోట్లు

>> మహబూబ్‌నగర్ పర్యటనలో భాగంగా ఇచ్చిన హామి మేరకు 2025 డిసెంబర్ నాటికి ఆ జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాలు పూరినత చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు వివరించారు. పాలమూరు రంగారెడ్డి తో పాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పురోగతితో పాటు నిర్మించాల్సిన ప్రాజెక్టులపై సమీక్ష చేశామని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం బడ్జెట్‌లో 28వేల కోట్ల రూపాయలు కేటాయింపులు చేస్తే అందులో గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో తీసుకొచ్చిన అప్పులకే 18వేల కోట్ల రూపాయలు వడ్డీలు చెల్లించడానికి ఖర్చు అవుతాయని తెలిపారు. ఉద్యోగుల జీతభత్యాలకు 2వేల కోట్ల రూపాయలు అవుతాయని ఆయన వెల్లడించారు.2025డిసెంబర్ నాటికి పూర్తిచేయాల్సిన ప్రాజెక్టులకు సరిపడినంత నిధులు కేటాయింపులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో అదనంగా మరో 11వేల కోట్ల రూపాయలు ప్రతిపాదనలు ఆర్థికశాఖకు పంపాలని నిర్ణయించామని ఉత్తమ్ ప్రకటించారు. కృష్ణాబెసినల్‌లో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ జిల్లాలోని కోయిల్‌సాగర్,ఆర్‌బిఎల్ ఐ ఎస్, జెఎన్‌ఎల్ఐ ఎస్, డిండి,ఎల్‌ఐఎస్, ఎఎంఆర్‌ఎస్‌ఎల్‌బిసి, నెట్టెంపాడు, భీమ, కల్వకుర్తి, ఎల్‌ఐసిలతోపాటు గోదావరి బేసిన్‌లోని చిన్న కాళేశ్వరం, నీల్వాయి ప్రాజెక్టు,పాలెంవాగు, మత్తడివాగు, ఎస్‌ఆర్‌ఎస్‌పి ఫేస్-2, చనాకా కోరాట,లోయర్ పెన్ గంగా, దేవాదుల, మోదీ కుంటవాగు,ఎస్‌వైపి-2జెసిఆర్‌డిఎల్‌ఐఎస్, సీతారామా,ఎల్‌ఐఎస్‌ల వ్యయాలను మదింపు చేశామని మంత్రి వెల్లడించారు.. మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టులతోపాటు చిన్నకాళేశ్వరం మోదీకుంట, లోయర్‌పెన్‌గంగా చనాకకొరాటశ్రీపాద ఎల్లంపల్లి జెసిఆర్‌డిఎల్‌ఎస్ తదితర ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు 8వేల కోట్ల పై చిలుకు నిధులు కావాల్సి ఉందని ఉత్తమ్ తెలిపారు. ఆరులక్షల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు అదనపు నిధులు సమీకరించుకోవాల్సిన అవసరం ఉందని ఇంజనీరు నిపుణులు రూపొందించన బడ్జెట్ ద్వారా వెల్లడైందని ఉత్తమ్‌కుమార్ అన్నారు. ప్రాధాన్యత క్రమంలో ఎబిసి వర్గీకరణ చేసిన ప్రాజెక్టులలో ఏ కేటగిరి ప్రాజెక్టులకు 240.66 కోట్లు వ్యయం చేసి 47882 ఎకరాల ఆయకట్టును కొత్తగా సృష్టిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.బి కెటగిరి ప్రాజెక్టులకు 7500 కోట్లపై చిలుకు అంచనా వ్యయంతో 5,84,770ఎకరాలకు సాగునీరు అందించబోతున్నామని మంత్రి వివరించారు. నిర్మల్ జిల్లా సదరమాట్ ప్రాజెక్టును జూలై చివరినాటికి ప్రారంభం చేయాలనే సంకల్పంతో యుద్ధ ప్రాతిపదికన నిర్మాణపనులు చేశామని తెలిపారు. ఖమ్మంజిల్లాలో రాజీవ్ కెనాల్‌ను ఆగస్టులో 15న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని మంత్రి ఉత్తమ్‌రెడ్డి తెలిపారు.

**ఈనెల 20న ఎన్‌డిఎస్‌ఏ అధికారులతో సమావేశం**

నైరుతి రుతుపవనాలు వర్షిస్తున్న ప్రాజెక్టులలో,చెరువులలో నీరు చేరుకోకపోవడం దృష్ట్యా ప్రాణహిత నది నీటిని ఎత్తిపోసేందుకు మేడగడ్డ, సుందిళ్ళ అన్నారం బ్యారేజిల నుంచి నీటిని ఎత్తిపోయడానికి ఏదైనా మార్గం ఉందా అనే అంశంపై ఆనకట్ట భద్రతపై చర్చించేందుకు ఈనెల 20న ఢిల్లీలో ఎన్‌డిఎస్‌ఏ అధికారులతో సమావేశం అవుతామని తెలిపారు. భారీ వర్షాలు కురిస్తే ఈ బ్యారేజిల భవితవ్యంపై రక్షణ చర్యలపై కూడా చర్చచేస్తామని తెలిపారు. ప్రమాదంజరిగే అవకాశాలు వాటి నివారణకు మదింపు చేస్తామని తెలిపారు నీటిపారుదల సలహాదారు ,ముఖ్యకార్యదర్శి, నిపుణులకమిటి సభ్యులు, ఇఎన్‌సి కూడా సమావేశంలో ఉంటారని తెలిపారు. నీటిపారుదలశాఖ ఉద్యోగుల బదిలీలు,పదోన్నతులు త్వరలోనే చేపడుతామని పదోన్నతి కోసం డిపిసి వేస్తామని తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయడానికి సమ్మక్క ప్రాజెక్టు కోసం భూసేకరణచేయడానికి చత్తీస్‌ఘడ్ ప్రభుత్వంతో సంప్రదింపులుచేస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని నీటి ప్రాజెక్టులకు కేంద్రం పెట్టే బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 18-07-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి రా.8.45
జ్యేష్ఠ రా.3.25
వర్జ్యం ఉ.8.51-10.28
దు.ఉ.10.11-11.03
2) మ.3.24-4.16
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** నూతన పరిచయాలు పెరుగును. సంతానానికి కార్యజయం జరుగుతుంది.

**వృషభం :** మిత్రులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు పొందుతారు.

**మిథునం:** ఇంటా బయటా అనుకూలంగా వుండును. కొత్తకార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** పనులలో జాప్యం జరిగిన చివరికి పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడుతుంది.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**కన్య :** పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**తుల :** కుటుంబ సభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. పనులు నిదానంగా సాగుతాయి.

**వృశ్చికం:** నూతన మిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. కాంట్రాక్టులు పొందుతారు.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలలో అవరోధాలు ఏర్పడిన అధిగమించి ముందుకు సాగుతారు.

**మకరం:** మిత్రుల నుండి శుభవార్తలు అందుకొంటారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** పనులు చకచక సాగుతాయి. ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడతారు.

**మీనం :** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు నిర్ణయాలు వద్దు. ఆరోగ్యం వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## డీఎస్సీ పరీక్షలు

>> సెకండ్ షిఫ్ట్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పరీక్ష నిర్వహిస్తారు. ఈ నెల 19 నుంచి 22 వరకు వివిధ మాధ్యమాల ఎస్జీటీ పరీక్షలు జరుగుతాయి. 20న ఎస్‌జిటీ, సెకండరీ గ్రేడ్ ఫిజికల్,స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షలు.ఈ నెల 22న స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్, 24న స్కూల్ అసిస్టెంట్ బయలాజికల్ సైన్స్, 25న స్కూల్ అసిస్టెంట్ తెలుగు, ఉర్దూ,మరాఠీ పరీక్షలు, ఈ నెల 26న తెలుగు భాషా పండిట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష, 30న స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహిస్తారు. రాష్ట్రంలో మొత్తం 11,062 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి ప్రభుత్వం ఈ ఏడాది 29న ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. డీఎస్‌సీ పరీక్షల కోసం 2,79,957మంది దరఖాస్తు చేసుకున్నారు. ఒకవైపు పరీక్షలను వాయిదా వేయాలని కొందరు అభ్యర్థులు డిమాండ్ చేస్తుంటే... రాష్ట్ర ప్రభుత్వం పరీక్షల నిర్వహణకే మొగ్గు చూపింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2017 జూలైలోత తొలి డిఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. ఈసారి డిఎస్సీ చరిత్రలో తొలిసారిగా రాష్ట్రంలో ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించనున్నారు. టెట్ మార్కులకు 20శాతం వెయిటేజీ, డిఎస్సీ పరీక్షను 80 మార్కులకు నిర్వహిస్తారు. ప్రతి ప్రశ్నకు అరమార్క్ చొప్పున 160 ప్రశ్నలు ఉంటాయి.

## బస్సులో అసభ్యప్రవర్తన

>> నిర్వహిస్తున్నాడు. కాగా టికెట్ ఇచ్చే నెపంతో సుబ్బారావు సదరు యువతి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. యువతి ప్రైవేటు పార్ట్స్‌ను తాకుతూ అసభ్య ప్రవర్తనకు పాల్పడ్డాడు. తనకు ఎదురైన చేదు అనుభవంపై యువతి ఈనెల 16వ తేదీన ట్విట్టర్‌లో పోస్టు పెట్టింది. ఈ పోస్టుపై స్పందించిన సైబరాబాద్ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో రాయదుర్గం పోలీసులు యువతి నుంచి పిర్యాదు తీసుకున్నారు. ఈమేరకు బిఎన్‌ఎస్ 75 సెక్షన్ కింద ఆర్‌టిసి కండక్టర్ మీద కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు సుబ్బారావును బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## టైప్‌రైటింగ్ కోర్సులు నిలిపివేత!

>> రాయవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 350 సంస్థలు టైప్‌రైటర్లకు ఆరు నెలల టైప్‌రైటింగ్ కోర్సును అందిస్థాయి. నెలవారీ రుసుము రూ.200 నుంచి సంస్థ స్థానాన్ని బట్టి రూ.1000 వరకు తీసుకుంటారు. కాగా, టైప్‌రైటర్లకు టైప్‌రైటింగ్ పరీక్షను తొలగించాలన్న సాంకేతిక విద్యాశాఖ ప్రతిపాదనకు రాష్ట్రంలోని టైప్ రైటింగ్ సంస్థల నుంచి ప్రతిఘటన ఎదురైంది. తెలంగాణ రికగ్నైజ్డ్ టైప్‌రైటింగ్,షార్ట్‌హ్యాండ్, కంప్యూటర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.సతీష్ మాట్లాడుతూ విద్యార్థుల టైపింగ్ వేగం,కచ్చితత్వం కంప్యూటర్‌లో కంటే టైప్‌రైటర్‌లతో మెరగవుతుందని తెలిపారు. స్టెనోగ్రాఫర్లు,టైపిస్టులను స్టాఫ్ సెలక్షన్ కమిషన్, కోర్టులు రిక్రూట్ చేస్తున్నాయని, టైప్‌రైటర్లను రద్దు చేస్తే తెలంగాణ అభ్యర్థులు ఈ ఉద్యోగాలు కోల్పోతారని పేర్కొన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 17/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 199261
2nd Prize Rs.7000/- 18684
3rd Prize Rs.3500/-
07844 15548 23410 27874 44246
69273 70635 85868 93291 96955
4th Prize Rs.200/-
0432 0579 0843 1080 1923
2071 2129 4673 8447 9213
5th Prize Rs.100/-
0777 2078 2577 3300 4731
4771 5847 6446 7044 9696
6th Prize Rs.50/-
0069 1747 3928 5546 6589 8716
0226 1774 4099 5575 6610 8745
0233 1890 4307 5745 6623 9051
0358 1945 4444 5912 6988 9085
0508 2318 4576 5954 7147 9111
0726 2360 4600 5990 7216 9309
0828 2540 4876 6052 7465 9358
0882 2799 4922 6140 7503 9362
1007 2844 4982 6188 7575 9418
1034 2975 5075 6273 7634 9774
1207 3081 5089 6358 7663 9792
1383 3186 5198 6384 7880 9808
1504 3351 5199 6402 7902 9875
1587 3589 5377 6442 8054 9929
1641 3637 5398 6475 8162 9959
1720 3839 5476 6479 8265
1735 3844 5485 6496 8512

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 622734
2nd Prize Rs.7000/- 21682
3rd Prize Rs.3500/-
09328 14525 14733 29601 33821
44313 48575 59263 60674 61673
4th Prize Rs.200/-
0277 0725 1172 1237 1740
2971 4160 4534 5132 7121
5th Prize Rs.100/-
0618 0763 2486 2807 2818
3202 5236 7315 7729 8149
6th Prize Rs.50/-
0097 2657 3588 5583 7260 8704
0120 2766 3625 5589 7276 8720
0177 2781 3630 5663 7292 8871
0181 2812 3681 5694 7515 9296
0428 2834 3691 5766 7752 9336
0872 2972 3754 5831 7785 9353
0936 3012 3758 5873 7830 9373
1372 3051 3954 6132 7895 9508
1510 3086 4068 6253 8047 9582
1565 3095 4280 6264 8106 9681
1605 3187 4542 6493 8239 9694
1668 3229 4669 6520 8240 9799
1736 3311 4843 6580 8262 9874
1768 3370 5084 6653 8358 9889
2207 3374 5165 6679 8549 9995
2385 3487 5405 6855 8574
2427 3558 5524 6893 8616

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 927748
2nd Prize Rs.7000/- 93508
3rd Prize Rs.3500/-
06437 12018 20863 21290 32299
34525 35037 42105 53644 59527
4th Prize Rs.200/-
0726 1336 2449 2512 3253
5014 8017 8494 8598 8873
5th Prize Rs.100/-
2385 3064 3206 3441 3964
5583 7350 8578 8602 9214
6th Prize Rs.50/-
0063 1632 2971 4808 6432 8182
0069 1713 3044 4917 6498 8399
0072 1859 3077 4959 6586 8478
0315 2006 3219 5068 6636 8563
0391 2053 3221 5081 6653 8570
0784 2060 3405 5183 6658 8624
0881 2181 3463 5206 6834 8693
0972 2326 3466 5412 6929 8867
0995 2391 3514 5451 7114 9244
1026 2458 3589 5567 7202 9364
1035 2549 3765 5816 7310 9677
1137 2590 3769 5984 7327 9747
1219 2592 3848 6028 7568 9821
1255 2618 4126 6033 7624 9884
1360 2705 4590 6102 7729 9893
1402 2812 4608 6216 7730
1430 2931 4794 6386 8148

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 561431
2nd Prize Rs.7000/- 50602
3rd Prize Rs.3500/-
07991 22921 24677 41082 51657
66218 82174 83501 88153 95526
4th Prize Rs.200/-
0368 0420 0553 0729 0873
2453 2627 5591 7348 9805
5th Prize Rs.100/-
0549 1001 1265 1866 2688
3423 3439 3708 5405 8501
6th Prize Rs.50/-
0085 1805 3773 4891 6745 8459
0260 1873 3835 4963 6758 8469
0296 2152 3893 4989 6826 8589
0412 2156 3924 5045 6973 8650
0627 2186 3955 5093 7140 8907
0698 2417 3974 5605 7254 9030
0705 2420 3981 5698 7291 9316
0715 2555 3984 5866 7380 9331
0858 2753 4265 5874 7433 9436
0882 2755 4469 6082 7709 9453
1228 2836 4675 6121 7914 9523
1322 3004 4722 6233 7947 9543
1382 3050 4743 6320 8000 9576
1454 3247 4748 6328 8077 9880
1676 3490 4777 6431 8113 9930
1708 3529 4792 6547 8117
1773 3544 4835 6663 8213

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 726322
2nd Prize Rs.7000/- 56594
3rd Prize Rs.3500/-
05465 09457 11608 24114 24347
26906 48080 50392 87192 90680
4th Prize Rs.200/-
0898 1348 1364 1394 1444
2647 4121 7025 8928 9897
5th Prize Rs.100/-
0661 1043 1725 5085 5786
6736 8394 8448 8846 8869
6th Prize Rs.50/-
0248 1765 3004 4475 6510 8231
0256 1772 3008 4521 6563 8387
0329 1928 3067 4536 6658 8524
0362 1966 3137 4663 6660 8538
0569 1973 3234 4772 6705 8574
0586 2018 3325 4853 6783 8682
0774 2062 3389 4976 6901 8786
0782 2371 3516 4979 6943 8791
0952 2396 3522 5084 6992 9212
1076 2405 3709 5312 7319 9228
1121 2544 3777 5378 7366 9651
1223 2547 3961 5408 7420 9766
1253 2594 3969 5446 7585 9882
1467 2786 4064 5845 7644 9971
1510 2817 4372 5892 7739 9996
1550 2861 4405 5910 7891
1745 2961 4416 5979 7975

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 845444
2nd Prize Rs.7000/- 75715
3rd Prize Rs.3500/-
04707 25155 41896 42436 49583
55546 67215 78312 91824 99285
4th Prize Rs.200/-
0236 0874 1136 2716 4728
4754 5043 5909 9427 9622
5th Prize Rs.100/-
0815 2118 2562 3326 4300
4399 5181 6962 7654 8658
6th Prize Rs.50/-
0103 1693 3296 4983 5925 8345
0146 1717 3370 4984 6217 8346
0278 1783 3445 5026 6362 8455
0383 1813 3682 5142 6563 8700
0384 2011 3791 5164 6571 8768
0530 2017 3953 5290 6636 8914
0594 2319 4183 5310 6747 8953
0595 2387 4269 5322 6779 9011
0749 2423 4375 5471 6950 9017
0762 2432 4384 5514 7038 9053
0882 2613 4419 5611 7094 9061
1012 2636 4480 5633 7241 9432
1150 2779 4530 5634 7315 9465
1171 2870 4563 5648 7451 9491
1264 2901 4602 5657 7465 9847
1273 2994 4669 5663 7879
1636 3131 4981 5828 8007

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 952801
2nd Prize Rs.7000/- 74315
3rd Prize Rs.3500/-
17833 39417 39987 41518 52139
63226 63537 74934 85543 96106
4th Prize Rs.200/-
0955 1129 2231 3581 4998
7090 7153 7227 9133 9268
5th Prize Rs.100/-
0051 0328 0719 0773 1160
2822 3246 5459 8015 8758
6th Prize Rs.50/-
0102 1420 2770 5004 7106 8734
0247 1476 2776 5038 7254 8751
0316 1511 2832 5099 7374 8793
0462 1550 2893 5151 7400 8835
0475 1567 2915 5343 7427 8806
0550 1589 3022 5399 7447 8809
0697 1632 3590 5424 7525 8841
0791 1707 3773 5506 7602 9056
0859 1912 3774 5624 7703 9094
0965 1961 3900 5941 7763 9427
0974 2003 3906 5967 7835 9584
1031 2026 3938 6380 8297 9597
1111 2188 3973 6559 8339 9748
1180 2335 4006 6642 8412 9804
1187 2361 4229 6650 8425 9823
1225 2489 4496 6691 8648 9888
1311 2636 4602 6710 8680
1404 2683 4905 6943 8700

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 449176
2nd Prize Rs.7000/- 51958
3rd Prize Rs.3500/-
16900 27715 38527 49948 51469
62297 73687 84687 95335 95845
4th Prize Rs.200/-
0274 1759 4566 5135 5211
6385 7143 7169 7361 9985
5th Prize Rs.100/-
1152 1641 2184 2298 4278
6717 7511 8312 9213 9971
6th Prize Rs.50/-
0048 1428 3376 5268 6995 8828
0161 1507 3537 5271 7104 8878
0246 1823 3539 5424 7266 8905
0332 1864 3550 5467 7268 8946
0410 2054 3565 5555 7370 9000
0413 2100 3708 5682 7490 9085
0487 2185 3753 5756 7914 9319
0500 2200 3941 5892 8025 9330
0581 2353 4019 5905 8041 9445
0601 2370 4066 6121 8090 9447
0696 2426 4185 6123 8163 9536
0771 2690 4216 6210 8297 9724
0959 2759 4279 6339 8513 9784
0972 3150 4283 6368 8562 9788
1151 3195 4626 6397 8605 9858
1153 3207 4659 6923 8760
1166 3303 4991 6931 8783

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 658150
2nd Prize Rs.7000/- 26749
3rd Prize Rs.3500/-
03317 19532 26364 32008 35574
37196 38679 39051 52794 91258
4th Prize Rs.200/-
0755 0762 1787 1996 3318
4813 5086 8275 9206 9917
5th Prize Rs.100/-
0514 1275 1515 2779 3162
4537 5375 7749 8574 9826
6th Prize Rs.50/-
0063 1397 3347 5221 7121 8640
0223 1440 3360 5627 7356 8701
0313 1576 3380 5281 7357 8894
0362 1820 3429 5719 7444 8936
0426 1858 3697 5827 7480 9138
0596 1953 3728 5865 7715 9299
0621 2027 3841 5896 7738 9349
0774 2077 4079 6006 7804 9430
0833 2150 4297 6092 8005 9527
0837 2438 4314 6273 8080 9531
0996 2482 4463 6546 8081 9642
1015 2677 4597 6574 8180 9780
1130 2749 4651 6610 8264 9858
1167 2774 4811 6677 8314 9878
1178 2807 4821 6782 8384 9983
1215 2854 4857 6838 8468
1220 2914 5067 6892 8522

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 875701
2nd Prize Rs.7000/- 06715
3rd Prize Rs.3500/-
03314 04233 10531 26548 30073
56103 78933 83726 93841 97413
4th Prize Rs.200/-
0254 2317 5108 5193 6800
7134 7256 7984 8351 9524
5th Prize Rs.100/-
0536 3691 3758 4032 4448
4923 5007 5170 8364 9602
6th Prize Rs.50/-
0024 1974 3425 5839 6901 8373
0070 1986 3432 5894 6920 8440
0209 2010 3438 5931 6967 8972
0472 2069 3564 6310 7211 8982
0498 2128 3746 6316 7597 9073
0553 2256 3788 6361 7661 9082
0762 2261 4013 6421 7696 9140
0881 2265 4040 6425 7782 9216
0920 2443 4196 6461 7820 9469
0960 2695 4338 6463 7862 9569
1172 2714 4391 6525 7912 9678
1414 2722 4658 6613 7940 9739
1546 2731 5187 6631 7996 9757
1793 2770 5538 6701 8029 9807
1896 2973 5647 6754 8229 9918
1940 3046 5678 6816 8327
1945 3058 5736 6893 8370

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:17/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 575969
2nd Prize Rs.1000000/- 754174
3rd Prize Rs.7000/- 95944
4th Prize Rs.3500/-
09337 20069 31952 38813 43399
52316 52641 66952 72294 73698
5th Prize Rs.200/-
2011 2418 2499 2778 4013
6682 6957 7332 8438 8569
6th Prize Rs.100/-
1237 2096 3040 5357 5611
5888 6289 9681 9780 9961
7th Prize Rs.50/-
020 157 236 343 486
538 619 710 857 958
8st Prize Rs.100000/- 575969
9st Prize Rs. 50000/- 75969
10st Prize Rs. 30000/- 5969
11st Prize Rs. 1000/- 969
12st Prize Rs. 100/- 69
13st Prize Rs. 10/- 9

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 717379
2nd Prize Rs.1000000/- 314435
3rd Prize Rs.7000/- 53097
4th Prize Rs.3500/-
16670 21395 31389 35173 40131
40993 48476 49384 66191 75277
5th Prize Rs.200/-
0378 0404 2552 5285 5442
6279 6649 6992 7142 9214
6th Prize Rs.100/-
0084 0164 3865 4742 5658
5848 6598 7384 7996 9381
7th Prize Rs.50/-
061 119 234 338 480
593 632 714 825 908
8st Prize Rs.100000/- 717379
9st Prize Rs. 50000/- 17379
10st Prize Rs. 30000/- 7379
11st Prize Rs. 1000/- 379
12st Prize Rs. 100/- 79
13st Prize Rs. 10/- 9



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-7-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 169 పేజీలు: 10+4 వెల: 6.50


యేడాదికి రెండు సార్లు సిబిఎస్ఇ పరీక్షలు!

పూరీలో నేడు తెరచుకోనున్న రహస్య గది

5లో

# నేడు రుణమాఫీ షురూ

## రూ.7వేల కోట్లు రైతుల ఖాతాల్లోకి

ఆగస్టులోపే మూడు దశల్లో పంపిణీ పూర్తి

దేశం అనుసరించేలా తెలంగాణ మోడల్

రాహుల్ ఇచ్చిన మాటను నిలబెట్టాం

గ్రామాల్లో నేడు బైక్‌ర్యాలీలు, సంబురాలు

కాంగ్రెస్ నేతలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం



బుధవారం రుణమాఫీపై కాంగ్రెస్‌నేతల సమావేశంలో సిఎం రేవంత్, డి.సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై17:** ఆగస్టులోపే మూడు దశల్లో రుణమాఫీ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గురువారం సాయంత్రం 4 గంటలకు రూ.7 వేల కోట్ల రుణమాఫీ రైతుల ఖాతాల్లోకి వెళుతుందన్నారు. ప్రతి రైతుకు రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని సిఎం స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో కాంగ్రెస్ నేతల సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లు,ఇతర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. గడిచిన ఏడు నెలల పాలనపై సమీక్షించారు. గురువారం లక్ష రూపాయల వరకు రైతు రుణాలకు నిధులు విడుదల చేస్తాం. ఈ నెలాఖరులోపు రూ.1.5లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ జరుగుతుందన్నారు. ఆగస్టులో రూ.2లక్షల వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తున్నామన్నారు. రైతు రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, చిత్తశుద్ధితో ఒకే

>>2



# జాగ్రత్త.. లాగౌట్ చేయండి.. నేనూ చేస్తున్నా..

సైబర్ భద్రతకు ఇది ముఖ్యమని సూచించిన ప్రధాని మోడీ

డీప్ ఫేక్, ఎఐల విషయంలో మరిన్ని జాగ్రత్తలు అవసరమన్న పిఎం

**న్యూఢిల్లీ, జులై 17:** దేశవ్యాప్తంగా రోజురోజుకి సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. ఈ తరహా నేరాలపై ఎంత అవగాహన కల్పించాలని ప్రయత్నించినా.. మారుమూల గ్రామాల్లో చాలా మంది ఇప్పటికీ మోసపోతున్నారు. ఓటీపీ చెప్పడం, లింకులు క్లిక్ చేస్తూ లక్షలు పోగొట్టుకున్న ఎంతో మంది బాధితులు ఉన్నారు. ఈ నేపథ్యంలో దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ కీలక సూచనలు చేశారు. ఎలక్ట్రానిక్ పరికరాలపై పని పూర్తయిన వెంటనే సిస్టమ్స్ లాగౌట్ చేయాలని చెప్పారు. రోజూ పని పూర్తయిన వెంటనే మీ సిస్టమ్స్ లాగౌట్ చేస్తారా, నేను చేస్తాను. సైబర్ భద్రత విషయంలో ఇది చాలా ముఖ్యం. రోజు చివర్లో అన్ని సిస్టమ్స్ లాగౌట్ అయ్యాయా, లేదా అని చూసుకొని పనిని ప్రతి ఆఫీసులో ఒక వ్యక్తికి బాధ్యత అప్పగించాలి. ఇంటికి వెళ్లేటప్పుడు నా ఎలక్ట్రానిక్ పరికరాలను నేను లాగౌట్ చేస్తాను. వాటిని తెరిచి ఉంచితే సైబర్ దాడుల ప్రమాదం పెరిగిపోతుంది' అని మోడీ హెచ్చరించారు. సీనియర్ బ్యూరోక్రాట్లతో జరిగిన సమావేశంలో ప్రధాని ఈ హెచ్చరికలు చేశారు. ఈ మార్చిలో ప్రధాని మోడీతో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ 'చాయ్ పే చర్చ'లో పాల్గొన్న సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా తాను బిల్‌గేట్స్‌తో సైబర్ భద్రత గురించి చర్చించినట్లు చెప్పారు. మరో వైపు డీప్ ఫేక్‌ల దుర్వినియోగంపై ప్రదాని మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. దాని ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి

>>2

# నేటి నుంచి డీఎస్సీ పరీక్షలు



సిబిఆర్‌టి విధానంలో నిర్వహణ

14 జిల్లాల్లో 56 కేంద్రాల ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై 17:** రాష్ట్రంలో నిరుద్యోగులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డిఎస్సీ-2024 పరీక్షలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షలకి సంబంధించిన హాల్ టికెట్లు పాఠశాల విద్య శాఖ అధికారులు ఇప్పటికే విడుదల చేశారు. బుధవారం సాయంత్రం వరకు సుమారు 2లక్షల 48వేల 851 మంది అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ప్రతిరోజు రెండు సెషన్‌లలో నిర్వహిస్తున్నారు. ప్రతి సెషన్‌లో 13వేల మంది పరీక్షలను నిర్వహించనున్నారు. ఒక రోజు రెండు సెషన్‌లలో మొత్తం 26వేల మందికి పరీక్షలను నిర్వహించనున్నారు. డీఎస్సీ-2024 పరీక్షలను ఈ నెల 18(గురువారం) నుంచి ఆగస్టు 5 వరకు పరీక్షలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. డీఎస్సీ పరీక్షలను సీబీఆర్‌టీ విధానంలో నిర్వహిస్తుండగా, ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో ఈపరీక్షలను నిర్వహించనున్నారు. గురువారం మొదటి షిఫ్ట్‌లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ పరీక్ష,

>>2

# సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.28 వేల కోట్లు

## గత ప్రభుత్వ అప్పుల వడ్డీలకు 18 వేలకోట్లు

2వేల కోట్లు సిబ్బంది జీతాలకు

2025 నాటికి పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి

నెలాఖరులో సదర్‌మాట్ ప్రారంభం

ఆగస్టు 15న రాజీవ్ కెనాల్ ప్రారంభం: మంత్రి ఉత్తమ్

ప్రాజెక్టుల నిర్మాణాల రూట్ మ్యాప్ రెడీ



బుధవారం జలసౌధలో నీటిపారుదల శాఖాధికారులతో సమీక్ష చేస్తున్న మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, జూలై 17,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్మాణాలు వేగవంతం చేయడానికి నీటిపారుదలశాఖ 28 వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించి పటిష్టమైన రూట్‌మ్యాప్ రూపొందించుకుంటున్నామని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జలసౌధలో సమీక్ష సమావేశం నిర్వహించగా అందులో నీటిపారుదలశాఖ ప్రధాన కార్యదర్శి రాహుల్‌బొజ్జ, కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్ నీటిపారుదలశాఖ సలహాదారు ఆదిత్యదాస్ ఇయన్‌సి అనిల్ కుమర్ సంబందిత అధికారులు పాల్గొని ప్రతిపాదిత ప్రాజెక్టులను ఎ,బి,సి కేటగిరిలుగా విభజించి ప్రాధాన్యత క్రమంలో నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయం తీసుకొన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల

>>2



# టైప్‌రైటింగ్ కోర్సులు నిలిపివేత!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై17:** టైప్‌రైటర్లకు సంబంధించిన అధికారిక పరీక్షలను నిలిపివేయాలని రాష్ట్ర సాంకేతిక విద్యా,శిక్షణ మండలి (ఎస్‌బిటీఈటీ) రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపింది. సాంప్రదాయ టైప్‌రైటర్,కంప్యూటర్ ఆధారిత మోడ్‌లలో సంవత్సరానికి రెండు సార్లు పరీక్ష జరుగుతుంది. మొదటి షెడ్యూల్ జూలైలో,రెండవది డిసెంబర్‌లో జరుగుతుంది. ఏటా దాదాపు 4000 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారు. టైప్‌రైటర్‌ను ఉపయోగించాలని ఎంచుకునే అభ్యర్థులు తప్పనిసరిగా తమ యంత్రాన్ని పరీక్షా కేంద్రాలకు తీసుకురావాలి,కంప్యూటర్ ఆధారిత పరీక్షను ఎంచుకునే వారు కేంద్రంలోకి వెళ్లి పరీక్ష

>>2



బుధవారం గెట్లు తెవరడంతో ఆల్మట్టి డ్యాం నుండి దిగువకు ప్రవహిస్తున్న నీరు

# తెరచుకున్న ఆల్మట్టి గేట్లు

సమ్మక్క బ్యారేజిలో పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

**హైదరాబాద్, జూలై 17,ప్రభాతవార్త:** లాల్ బహదూర్ శాస్త్రీ ఆలమట్టి డ్యామ్ గేట్లు బుధవారం సాయంత్రం ఎత్తి 65వేల క్యూసెక్కుల నీటిని దిగువకు కృష్ణానదిలో వదులుతున్నారు. ఆలమట్టి జలాశయంలోకి గత పది గంటలల్లో సగటున 81,333క్యూసెక్‌ల నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం ఆలమట్టిలో1,04,050 క్యూసెక్కుల వరద నీరు

>>2

# యువతి పట్ల బస్సులో అసభ్య ప్రవర్తన

ఆర్‌టిసి కండక్టర్ అరెస్టు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 17 ప్రభాతవార్త:** యువతి పట్ల ఆర్‌టిసి బస్సులో అసభ్యంగా ప్రవర్తించిన కండక్టర్‌ను రాయదుర్గం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రాయదుర్గం ఇన్స్‌పెక్టర్ సిహెచ్.వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. మణికొండ పరిధిలోని పుప్పాలగూడలో నివాసం ఉండే ఓయువతి(24) హిమాయత్‌నగర్‌లోని కోచింగ్ సెంటర్‌లో చదువుతోంది. ఈ నెల 15వ తేదీన ఉదయం హిమాయత్‌నగర్ వెళ్లేందుకు పుప్పాలగూడలో ఆర్‌టిసి బస్సు ఎక్కింది. ఫారుఖ్‌నగర్ డిపోకు చెందిన సదరు ఆర్‌టిసి బస్సులో బి.సుబ్బారావు(36) కండక్టర్‌గా విధులు

>>2



బుధవారం గాయపడిన పోలీసులను ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

# భారీ ఎన్‌కౌంటర్

గడ్చిరోలిలో 12 మంది మావోయిస్టులు మృతి

ఆటోమెటిక్ ఆయుధాలు స్వాధీనం

ఎస్ఐ మరో ఇద్దరు జవాన్లకు గాయాలు

ఘరవండి పోలీసు స్టేషన్ పరిధిలో ఘటన

**చర్ల, ప్రభాతవార్త:** మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని గడ్చిరోలి జిల్లా ఝరవండి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. 12-15 మంది నక్సల్స్ క్యాంపింగ్‌లో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న బలగాలు ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దు సమీపంలో డైఎస్పీ ఆప్స్ నేతృత్వంలో 7 సీ60 పార్టీలలు శోధన ఆపరేషన్ చేపట్టారు. మధ్యాహ్నం ప్రారంభమైన కాల్పులు,

>>2

# 5 రోజులు వర్ష సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై17:** తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. గడిచిన 24 గంటల్లో నిజామాబాద్,ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్,పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి,ములుగు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా నవీపేటలో 154 మిల్లీమిటర్ల వర్షపాతం నమోదైంది. జానకంపేట, ఎడపల్లిలో 120 మిల్లిమీటర్లు, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో రెహెగాంలో 137 మిల్లీమీటర్లకు పైగా వర్షం కురిసింది. ఈ క్రమంలో రాగల ఐదు రోజులు తెలంగాణలో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈనెల 19నాటికి పశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతంలో

>>2

# ఒసిపి 2 క్వారీలో ప్రమాదం

ఇద్దరు మృతి, మరో ఇద్దరికి గాయాలు

**గోదావరిఖని / రామగిరి, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థ రామగుండం డివిజన్‌లోని ఓసిపి 2లో బుధవారం సాయంత్రం భారీ ప్రమాదం జరిగింది. ఓసిపి 2 క్వారీ ఏరియాలో పైప్‌లైన్ మరమ్మత్తు పనులకు వెళ్లిన ఫిట్టర్ కార్మికులు ఉప్పు వెంకటేశ్వర్లు (58), ఫిట్టర్ హెల్పర్ విద్యాసాగర్ (40) ఈ ప్రమాదంలో మృతి చెందాడు. మరో ఇద్దరు జనరల్ మజ్దూర్ కార్మికులు మాదం సమ్మయ్య, ఎర్ర శ్రీనివాస రాజుకు గాయాల పాలై ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. బుధవారం సాయంత్రం రెండవ షిఫ్ట్‌లో పైప్‌ల మరమ్మత్తుల కోసం వీరు నలుగురు విధుల నిమిత్తం వెళ్లగా, క్వారీ మట్టి కుప్ప కూలి అందులో కూరుకుపోయారు. ఈ ప్రమాదంలో ఫిట్టర్, ఫిట్టర్ హెల్పర్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు గాయాల పాలై తప్పించుకున్నారు. కాగా, గాయపడ్డ వారిని గోదావరిఖని సింగరేణి ఆసుపత్రికి తరలించినట్లు మెనేజర్ వెంకటరామారావు తెలిపారు. కాగా ఈ ఇద్దరు కార్మికులు కూడా సెంటినరీకాలనీ వాసులే. సింగరేణి ఏరియా ఆసుపత్రికి కార్మికుల మృతదేహాల తరలించగా, మృతుల కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. ఈ సంఘటన విషయం తెలిసిన వెంటనే ఐఎన్‌టియుసి ఆర్జీ 1 ఉపాధ్యక్షులు సదానందం అక్కడికి చేరుకొని మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు. అదేవిధంగా గాయపడ్డ వారిని పరామర్శించారు.

# ఇటు వానలు.. అటు వ్యాధులు



వాతావరణ మార్పులతో ముసురుతున్న విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా

ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో తీవ్రమవుతున్న పరిస్థితి

గత రెండు వారాల్లో ఆస్పత్రులకు బాగా పెరిగిన పేషెంట్లు

జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై17:** రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు భారీగా కురుస్తున్నాయి. మరో రెండు రోజులపాటు పరిస్థితి ఇలా కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ సైతం హెచ్చరిస్తోంది. వర్షం,వాతావరణంలో మార్పుతో సీజనల్ వ్యాధులు చుట్టుముడుతున్నాయి. ఏటా వర్షాకాలం ప్రారంభమవుతుంటే ఆసుపత్రులకు వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధితులు క్యూ కడుతుంటారు. ఇక ఈసారి జలుబు,దగ్గు,వైరల్ ఫీవర్లతో పాటు డెంగీ, మలేరియాలు పంజా విసరుతున్నాయి. వర్షంతో పాటే వ్యాధులు కూడా ముసురుతున్నాయి. ముఖ్యమంగా ఖమ్మం,ఆదిలాబాద్ జిల్లాల్లోని అటవీ ప్రాంతాల ప్రజలపై సీజనల్ వ్యాధులు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. డెంగీతో పాటు ఈసారి గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా మలేరియా వ్యాపిస్తుండటం ఆందోళన కలిగిస్తున్న అంశం,ఇక జిహెచ్‌ఎంసీ పరిధిలో వ్యాధుల వ్యాప్తి అంతకంతకూ తీవ్రమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 1084 మంది డెంగీ బారినపడినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.ఇక వీరిలో ఒక్క జిహెచ్‌ఎంసీ పరిధిలోనే 382 మంది ఉండగా ఇతర జిల్లాలకు చెందిన వారు 506 మంది ఉన్నారు. మరో 196 మంది ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు వచ్చి జీవనం సాగిస్తున్నారు. దీంతో వారు ఏ జిల్లాలో డెంగీ బారినపడినా

>>2

వార్త

విశ్వవిద్యాలయాల్లో చదివినవారు, పట్టాలు పుచ్చుకున్నవారు మాత్రమే విద్యావంతులు కారు. గడ్డుకాలంలో తొణకనివారు, ఏకాంతంలో సైతం ఆనందంగా ఉండేవారు, సామాజిక వ్యవహారాల్లో తెలివిగా ఉండేవారు కూడా విద్యావంతులే.

-లావోసు

# సంక్షేమం పేరుతో సంక్షోభం వద్దు!


దొంగతనంబునందు, రతనంబునందు భాగ్యవంతుడికి ఏదైనా బాధ లేదు అన్నారు వెనుకటికి ఎవరో. ఏ సందర్భంలో ఎంతకాలంక్రితం చెప్పారో కానీ ఇందులో చాలా అర్థంఉంది. అంతకు పూర్వం కూడా శ్రీనాథ కవి సిరిగలవానికి ఎందరు భార్యలున్నా పర్వాలేదు కానీ బిచ్చమెత్తుకునేవాడు నీకెందుకు ఇద్దరు భార్యలని ఏకంగా పరమశివుడినే ప్రశ్నించాడు. అప్పుడే కాదు నేడు కూడా లక్ష్మీ కటాక్షం లేకపోతే జీవనం సాగించడం ఎంత దుర్భరంగా ఉంటుందో వేరే చెప్పాల్సిన పనిలేదు. వ్యక్తికానీ, కుటుంబం కానీ ప్రభుత్వం కానీ ఆదాయం లేకుండా నడవడం, నడవడం సాధ్యం కాదనేది జగమెరిగిన సత్యం. అందులోనూ ప్రజా సంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ నిరుపేద బలహీన, బడుగు వర్గాల అభ్యున్నతికి వేలాది కోట్ల రూపాయలు పలు పథకాల ద్వారా వెచ్చిస్తున్న ఈ రోజుల్లో నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. అందుకోసం ప్రజల మీద భారం వేయక తప్పదు. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. నిధుల సమీకరణ లేక పన్నులు తప్ప మరోమార్గం లేదని అందరికి తెలిసిందే. అధికారంలో ఎవరున్నా ఏదోఒక రూపంలో ప్రజల వద్ద నుంచి డబ్బులు వసూలు చేయాల్సిందే. అది సరిపోనప్పుడు అప్పుల బాట ఉండనే ఉన్నది. మరికొన్ని సందర్భాల్లో కేంద్రం ఇచ్చే గ్రాంట్లపై కూడా ఆధారపడవచ్చు. ఇందులో ప్రధానంగా పన్నుల రాబడే ముఖ్యమని చెప్పొచ్చు. అయితే పన్నులు వేసేందుకు ఒక పద్ధతి ఉండాలి. విధానం ఉండాలి. ఎన్ని పన్నులు వేసినా, మరే రూపంలో నిధులు సేకరించే ప్రయత్నం చేసినా ప్రజలకు అందువల్ల కష్టనష్టాలు ఉండకూడదు. మోయలేని భారం కాకూడదు. అందుకే చెప్తారు పిల్లి తన పిల్లలను తీసుకువెళ్లినట్లుగా ప్రజల పట్ల పాలకుల వ్యవహారం ఉండాలంటారు. కిందపడకుండా నోటితో పట్టుకొని ఒక చోట నుంచి మరొక చోటకు పరుగెడుతూ తన పిల్లలను తీసుకువెళుతుంది పిల్లి. ఆ పిల్లలు ఏ పరిస్థితిల్లోనూ పిల్లి నోట్లో నుంచి కిందపడవు. అలాని పిల్లల శరీరంపై గాట్లు కూడా కన్పించవు. ప్రభుత్వం ప్రజలపై వేసే భారం అలా ఉండాలి. కానీ ప్రస్తుత పరిస్థితి అలాలేదు. పన్నులు వేసేకొద్దీ ధరలు పెరుగుతాయి. జీఎస్టీ అన్నా, మరే రూపంలో ఏ వస్తువులపై పన్నులు వేసినా ఎన్ని వంకలు తిరిగినా కావడి ఇంటికి చేరుతుందన్నట్లే ఈ భారమంతా చివరకు ప్రజలపైనే పడుతుంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశ వ్యాప్తంగా పన్నులు ఏ మేరకు వేశారో, ఫలితంగా ధరలు ఏ స్థాయిలో పెరిగాయో చెప్పాల్సిన పనిలేదు. అదుపు లేకుండా పెరిగిన ఈ ధరలతో ముఖ్యంగా నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. రాబడులు ఎంత పెంచినా, ఖర్చులకు సరిపోవడం లేదు. ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా ఇష్టానుసారంగా వ్యయం చేస్తుండడంతో అప్పుల బాట పట్టక తప్పడం లేదు. ఓట్ల కోసం సీట్ల కోసం అధికారం కోసం జనాకర్షణ పథకాలు కోకొల్లలుగా ప్రకటిస్తున్నారు. అవన్నీ పూర్తి చేయాలంటే ఎన్ని లక్షల కోట్లు అవసరమవుతాయో ఆలోచించడం లేదు. ఎక్కడెక్కడ పన్నులు పెంచి ఆదాయాన్ని పెంచుకోవాలనే ఆరాటమే తప్ప ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచించడం లేదు. ఈ ఆదాయాన్ని పెంచుకునేందుకు అన్ని మార్గాలను పాలకులు నిత్యం అన్వేషిస్తున్నారు. ముఖ్యంగా ఎక్సైజ్ ఆదాయమే తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఖజానాకు ప్రధాన ఆర్థిక వనరుగా మారిపోయింది. యేడాదియేడాదికి ఈ ఆదాయాన్ని పెంచుకుంటూ పోతున్నారు. ప్రభుత్వం రూపొందించే మద్యం విధానాలతో ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ అంతిమంగా సమాజంపై పడుతున్న దుష్ప్రభావం అంతాఇంతా కాదు. తాగుడు మూలంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు, గృహ హింస, లైంగిక వేధింపులు హత్యలు లాంటి నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో రోడ్డు ప్రమాదాలనే తీసుకున్నా యేడాదికి పదిహేనువేల మందికిపైగా అసువులు బాస్తున్నారు. మరో యాభైవేల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. అందులో కొందరు వికలాంగులుగా మారుతున్నారు. మహిళలపై అత్యాచారాలు, వేధింపులు తదితర నేరాలు అదుపు లేకుండా పెరిగిపోతున్నాయి. చట్టాలు ఎన్ని తెచ్చినా, మరెంత మంది అధికారులను నియమించినా ఇవి ఆగడం లేదు. ఈ ప్రమాదాల్లో కానీ, అటు నేరాల్లో కానీ నిందితులైనవారిలో అధికశాతం మద్యం మత్తులో ఉండి చేసినవారేననేది అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. మరొక పక్క ఎన్నో లక్షల కుటుంబాలు ఈ మద్యానికి బానిసై రోగపీడితులై మంచానికే పరిమితమై కృంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పాలకులు పెంచి పోషించడం ఆదాయం కోసం ప్రజలతో తాగించడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. మద్యనిషేధం ఎన్నికల నినాదంగానే మిగిలిపోతున్నది. మరొకపక్క నాటుసారా తెలుగు రాష్ట్రాల్లో విజృంభిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ఈ నాటుసారాయే ప్రజారోగ్యానికి తీవ్ర హాని కల్పిస్తున్న విషయం డాక్టర్లు కూడా ధృవీకరిస్తున్నారు. ఇక ఖర్చులు తగ్గించుకునేందుకు ఏమాత్రం పొదుపు పాటించడం లేదు. ప్రభుత్వ పరంగాకూడా ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయి. మరొక పక్క ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది కోట్లు అప్పులు తెచ్చారు. వడ్డీకే వేలాది కోట్ల రూపాయలు చెల్లిస్తున్నారు. అప్పులు తీర్చే ఆలోచనలో ఉన్నట్లు కన్పించదు. ఏదిఏమైనా ఒకపక్క ప్రజాసంక్షేమం అంటూ మరొక పక్క ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సంక్షోభంలోకి నెట్టడం ఏమాత్రం సమంజసం కాదు.

బుర్రలో ఎన్నో విషయాల్ని నింపి గందరగోళం చేసేది విద్యకాదు. వ్యక్తిలో శీలాన్ని పెంపొందించి, జీవితాన్ని తీర్చిదిద్దుకునే అవగాహన కలిగించేదే నిజమైన విద్య.



సిసిరో

మనిషి పరిపూర్ణత అతని ఆస్తులలో ఉండదు. అతని స్వభావంలో ఉంటుంది.



ప్లినీ

# అవరోధాలు దాటుకొని 'అమరావతి' వైపు..

**లక్ష్య దృష్టిని మరల్చే ఎత్తుగడలో చిక్కుకోకుండా ఉండటమే నాయకుడి లక్షణం. అధినేతకు సహకరించడం పార్టీ నాయకుల కార్యకర్తల బాధ్యత. నిజంగానే 1995 చంద్రబాబు 2024లో వేగంగా అన్నిరంగాలలోనూ పరిగెత్తుతున్నారు. ఆయన వేగానికి అవరోధాలు కల్పించకుండా అడ్డుపడకుండా ఉంటేచాలు అమరావతి, పోలవరం ప్రాజెక్టులే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశంలో అభివృద్ధి సాధిస్తున్న మొదటి రాష్ట్రాల వరుసలో ముమ్ముందు నిలపగలరు. సహకరించడం అందరివంతు. ఫలితం బంగారు పళ్లెంలో ఏపి ప్రజలకు అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు వంతు.**



రావులపాటి సీతారాంరావు

పోలవరం ప్రాజెక్టు నిర్మాణమే గాకుండా అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా తీర్చిదిద్దే ప్రధాన బాధ్యత కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు భుజస్కంధాల మీద ఉంది. 2014 సంవత్సరంలో ముఖ్యమంత్రి కాగానే క్రిష్ణానది పక్కనే అందమైన రాజధానిని నిర్మించేందుకు దాదాపు 30వేల ఎకరాలను స్వచ్ఛందంగా రైతులు ఇవ్వడం వల్ల సమీకరించగలగటం ఒక ఎత్తయితే, సింగపూర్ ప్రభుత్వంతోపాటు కొన్ని సంస్థల సహకారంతో పర్యావరణంతోపాటు, ఆర్థిక, సంపద, సౌకర్యవంతమైన జీవన విధానాన్ని సమకూర్చాలనే దృఢసంకల్పంతో అప్పుడు పదవిలోకి రాగానే అన్ని ప్రయత్నాలు చేశారు. రాష్ట్ర శాసనసభ ఆమోదం కూడా అమరావతే రాజధాని నగరంగా పొందటమే కాకుండా దాదాపు 220 స్క్వేర్ కి.మీ.లలో ఆర్థిక నగరం, నాలెడ్జి నగరం, ఆరోగ్య నగరం, స్పోర్ట్స్ నగరం, సాంస్కృతిక నగరం, ఎలక్ట్రానిక్స్ నగరం, టూరిజం నగరం లాంటివి నిర్మించటానికి బృహత్తర ప్రణాళికలతో అన్నీసిద్ధం చేసుకొని, సెక్రటేరియట్, అసెంబ్లీ, హైకోర్టు, ఆల్ఇండియా సర్వీసు ఆఫీసర్లు నివాసాలు, గవర్నమెంటు ఉద్యోగుల భవనాలు, సి.ఆర్.డి.యే లాంటి వ్యవస్థలను కూడా నెలకొల్పగలిగారు. సరైన ప్రణాళికలతో విజన్ డాక్యుమెంట్‌ను కూడా సిద్ధపర్చారు. రైతుల దగ్గర తీసుకున్న భూములకు బదులుగా, వారికి కొంత ఏన్యుయిటీ పేమెంట్, నివాసాల కమర్షియల్ ప్లాట్లు, మరికొన్ని సదుపాయాలు కూడా ఇస్తామని అప్పటి చంద్రబాబు ప్రభుత్వం హామీ ఇచ్చింది. అన్ని విధాల రైతులకు భూమిని ఇచ్చిన వారికి లాభం చేకూర్చడానికి రాజధాని నిర్మాణానికి నడుం కట్టి కొంత మేరకు పనులు చేస్తున్నదశలో, 2019లో అప్పటి ప్రభుత్వం ఓడిపోవడం వల్ల దిగిపోవల్సి వచ్చింది. కొత్త ప్రభుత్వం అమరావతిని రాజధాని కాకుండా మూడు రాజధానుల పథకం అమలు చేయడానికి తలపెట్టడంతో అంతకు మునుపు జరిగిన నిర్మాణాలు ఆగిపోయాయి. కేంద్రవ్యవస్థలు, కార్పొరేట్ సంస్థలు అన్నీ వెనక్కిపోయాయి. రైతులు బజారున పడి అనేక రకాల ఉద్యమాలు చేపట్టారు. ప్రతిపక్షాలు అమరావతిని రాజధానిగా సపోర్టు చేసినా వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం మూడు రాజధానులకే కట్టుబడి ఉండటమే కాకుండా కోర్టులలో ఈ సందర్భంగా వ్యాజ్యాలను కూడా ఎదుర్కోవలసి వచ్చింది. దానితో రాజధాని వ్యవహారం ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. 2024 కొత్త ప్రభుత్వం కూటమి ఆధ్వర్యంలో చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావడంతో రాజధాని అమరావతి అనే తేల్చిచెప్పి నిర్మాణాన్ని త్వరితగతిన సాగించడానికి పూనుకున్నారు. అయితే అప్పటి ప్రభుత్వం జరుగుతున్న నిర్మాణాలు ఆపేయడంతో నిర్మాణ దశలో ఉన్న పనులు ఖర్చు మరింతగా పెరిగింది. చాలావరకు డ్యామేజీ అయిన నిర్మాణాల ఖర్చు సహజంగానే ఇబ్బడిముబ్బడి అయింది. ప్రస్తుతం చంద్రబాబు ఎంత వేగంగా రాజధాని నిర్మాణం పూర్తి చేయాలనుకున్నా వనరులను తిరిగి సమకూర్చుకోవడంతోపాటు పెట్టుబడిదారుల నమ్మకాన్ని తిరిగి పొందటం అత్యవసరంగా మారింది. అయిదు సంవత్సరాలలో అతి ముఖ్యమైన నిర్మాణాలు ఛాలెంజీగా మారిపోయాయి. వివిధ మార్గాలలో పనులను చేయసాగుతేనే ఫలితాలు వస్తాయి. జరగాల్సిన పనులు ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలనే స్పష్టమైన ప్రణాళిక మొదటి అవసరంగా మారింది.



అధికార యంత్రాంగానికి స్పష్టమైన విధుల ఆదేశంతో పాటు ఆర్థిక వనరులు కూడా సమకూర్చాలి. కేంద్రం గ్రాంట్స్ అప్పులు, ఇన్వెస్టర్స్, సహకారం అన్నిట్లోనూ స్పష్టత వచ్చి అమలు చేయగలిగినప్పుడే ప్రభుత్వం రూపకల్పన చేసే రాజధాని నిజరూపంలో, అయిదుసంవత్సరాలలోపు సాక్షాత్కరించే అవకాశం ఉంది. ప్రస్తుతం అర్జెంట్‌గా అమరావతి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఒక రూపంఇవ్వాలి. గవర్నమెంటు కట్టడాలు, నివాస గృహాలు, బిజినెస్ నిర్మాణాలు అందుబాటులోకి తేవాలి. పట్టణం అభివృద్ధిని చూపించే విధంగా త్వరితగతిన ఒక రూపు తేగలిగితే పరిశ్రమలు, వాటంతట అవే వస్తాయి. ఇన్వెస్టర్లకు విశ్వాసం కుదిరితే అమరావతిని వారు తప్పక అభివృద్ధి చేయడానికి నడుం బిగిస్తారు. అయితే కేపిటల్ సిటీ నివాస యోగ్యంగా ఉండటానికి గృహ సౌకర్యం, విద్యా సౌకర్యం, పార్కులు ఆహ్లాదకరమైన వాతావరణం ఒకటేమిటీ అన్నీ ఉండక తప్పదు. ముఖ్యంగా ఉపాధి అవకాశాలు మెండుగా రాజధాని ఇవ్వగలుగుతేనే అమరావతి ప్రయోజనకారిగా ప్రజలందరినీ ఆకర్షిస్తుంది. బహుళ సంఖ్యలో ప్రజలందరూ ఆమోదించినప్పుడు ఆర్థికంగా రాజధాని స్వయం ప్రతిపత్తిని ఏర్పరుచుకోగలుగుతుంది. అనుభవజ్ఞుడైన చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఇవ్వన్నీ రెట్టించిన ఉత్సాహంతో సాధించగలరు. కానీ అధికారుల తోడ్పాటు, ఆర్థిక వసతులు, కేంద్ర ప్రోత్సాహం, న్యాయపరంగా లిటిగేషన్లు ఉత్పన్నం కాకుండా ఉండే అదృష్టం, వేగవంతమైన నిర్మాణాలకు న్యాయనిపుణుల సలహాలు ఉండటం ఒక ఎత్తు. ప్రజలు ఇతోధికంగా ముందుకొచ్చి ఈసారి అమరావతి నిర్మాణం చేజారిపోనివ్వకూడదనే దృఢ సంకల్పంతో చంద్రబాబు ప్రభుత్వానికి అరమరికలు లేకుండా అన్ని విధాలా సహకరించడం మరో ఎత్తుగా భావించాలి. ఈసారి పార్టీ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యకర్తలకు ఆమోదయోగ్యంగా ఉండే కొన్ని ఆచరణాత్మక ఆదేశాలు పార్టీకార్యకర్తల సమావేశంలలో నిజాయితీతోపాటు క్లారిటీతో ఇవ్వగలుగుతున్నారు. కూటమి స్నేహం దృఢతరంగా ఉండేందుకు అందరికృషి అవసరం అని నొక్కి చెప్పడంతోపాటు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కూ, ఆ పార్టీ కార్యకర్తలకు తనతో, పార్టీతో మంచి అవినాభావ సంబంధం ఏర్పరచడంలో కృతకృత్యులయ్యారు. బిజెపి విషయంలో కేంద్రంలోని ముఖ్యనాయకులను తరచూ కలుస్తూ స్నేహ బంధాన్ని దృఢపరుస్తున్నారు. ప్రభుత్వం ఒక గాడిలో పడాలంటే ఏమేమీ కావాల్నో అభ్యర్థించడంతోపాటు ఆ విషయాలను మీడియాపరంగా ప్రజల దృష్టికి తెస్తున్నారు. విభిన్నమైన విషయాల మీద శ్వేతపత్రాలు గణాంకాలతో ప్రజల ముందుకు తేవటం వల్ల, కేవలం మాటలనే విమర్శలుగా మల్చుకోవటం లేదు. అప్పటి అధికార పక్షం చేతల వల్లనే పెక్కు అవరోధాలు అభివృద్ధి పరంగా ఏర్పడ్డాయని సాక్ష్యాధారాలతో ప్రజలకు విషయాలను తేటతెల్లం చేస్తున్నారు. ప్రజల్లో కొన్ని రోజుల తర్వాత సహజంగా రాబోయే ద్వైదీభావాలు ఈ ప్రయత్నాలకు అడ్డుకట్టవేయడానికిఆస్కారం ఉంది. అమరావతి నిర్మాణం పూర్తి కావడానికి కూటమిలోని పార్టీలతోపాటు ప్రతిపక్షం సహజంగానే ఏర్పరిచే అనుమానాలను ఎప్పటికప్పుడు తొలగించుకుంటూ ముందుకు వెళ్లేనే రాజధాని అనుకున్న విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తుంది. కార్యకర్తలు, అధికారంలోకి వచ్చాం గదా అని ప్రత్యర్థుల మీద దాడులు ఎట్టి పరిస్థితులలోనూ తలపెట్టకూడదని హెచ్చరించడం ఒక గొప్ప నాయకుడి లక్షణంగా ఉదహరించక తప్పదు. చట్టప్రకారమే ఏది చేసినా అన్న విధానం స్పష్టపరచటం వల్ల పథ నిర్దేశం చేసినట్లయింది. ఏదో సామెత మాదిరి అసలుపోయి కొసరు మిగలకూడదు. లక్ష్య దృష్టిని మరల్చే ఎత్తుగడలో చిక్కుకోకుండా ఉండటమే నాయకుడి లక్షణం. అధినేతకు సహ కరించడం పార్టీనాయకుల కార్యకర్తల బాధ్యత. నిజంగానే 1995 చంద్రబాబు 2024లో వేగంగా అన్నిరంగాలలోనూ పరిగెత్తుతున్నారు. ఆయన వేగానికి అవరోధాలు కల్పించకుండా అడ్డపడకుండా ఉంటేచాలు అమరావతి, పోలవరం ప్రాజెక్టులే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశంలో అభివృద్ధి సాధిస్తున్న మొదటి రాష్ట్రాల వరుసలో ముమ్ముందు నిలపగలరు. సహకరించడం అందరివంతు. ఫలితం బంగారు పళ్లెంలోఏపి ప్రజలకు అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు వంతు. •

# విద్యాహక్కు పరిరక్షణ అందరి బాధ్యత

**సంగన భట్ల రామ కిష్టయ్య**


విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు. సరైన ఉపాధ్యాయుడి వద్దవిద్యను అభ్యసించడం కూడాహక్కే. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యాయులను అధికంగా తయారు చేయలేకపోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్నిబోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యాయుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అందిస్తాడు. గురువులలో బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసుకుంటారు. ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశంలోనే ఉన్నట్లు వెల్లడైంది. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ప్రసిద్ధ గురువులు ఉన్నారు. న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైన వారు ఆదర్శంగా నిలిచారు. విశ్వామిత్రుడు, సాందీపుడు, పరశురాముడు, ఆది శంకరాచార్యులు, ద్రోణాచార్యులు, పరమహంస మొదలైన వారంతా పేరొందిన గురువులు. విద్యఅనే ఆస్తిని సమానంగా పంచగలశక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ, అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతో మంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారతదేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మనదేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటాం. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా పదవీకాలం ముగియగానే చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞానసముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. 'గు' శబ్దంధకారే స్యాత్, 'రు' శబ్దంతి నిరోధతః' అంధకార నిరోధితం గురురీత్య బిదీయతే. అనే ఆర్యుల మాటలను పరికించి చూస్తే 'అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞానమనే కాంతులను వెలిగించే వారినే నిజమైన గురువులుగా భావించవచ్చు. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దగలగాలి. సమాజాలు మారొచ్చు. సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈవిషయాన్ని యువ ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలి. విద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించవలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖస్థానాన్ని ఏర్పరుచుకున్నారు. తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుదే అని స్పష్టం చేశారు. ఉపాధ్యాయవృత్తిలో అడుగు పెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగిఉండాలి. తాము భావి పౌరులను తీర్చిదిద్దుతున్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటమయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధోసంపత్తిని పెంపొందించుకోవాలి. తమ జీవిత కాలంలో కనీసం నాలుగు తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. వృత్తి నైపుణ్యాల పెంపు, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహించాలి. బాలబాలికల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషిచేయాలి. ఉపాధ్యాయుడు తన బోధనా పద్ధతుల్ని పునఃసమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవసమాజానికి అందించాలి. ఒకప్పుడు గుమస్తాలను తయారు చేసే విధంగా విద్యాలక్ష్యం ఉండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారిపోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి. వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్‌కాలం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందుకు కంకణబద్ధులై వృత్తిని నిబద్ధతతో నిర్వర్తించాలి. •

# ఆదాయ అసమానతలు తగ్గేదెన్నడు?



డాక్టర్ ఎనుగొండ నాగరాజనాయుడు

నూటనలభైనాలుగు కోట్ల జనాభాలో 11శాతం ప్రజలు అంటే 16 కోట్ల మంది ప్రజలు పేదరికంలో ఉన్నారని ఒక అంచనా. అయితే మన స్థూల జాతీయోత్పత్తి ప్రకారం తలసరి ఆదాయం 2400డాలర్లు. అంటే సుమారు రెండు లక్షల రూపాయలు. ఆ మేరకు అందరూ దేశంలో ఆదాయాలు పొందడం లేదు. అందుకే 80 కోట్ల మందికి ఉచితంగా ఐదు కిలోల బియ్యం ఇస్తున్నారు. పేదలు అయితేనే కదా. పేదరికం గురించి మాట్లాడే వారే లేరు. పేదరికపు లెక్కలు అసలే లేవు. దేశంలో ఉన్నత ఆదాయ వర్గాల వారికి ఒకే ఒక శాతం దగ్గర 40 శాతంపైగా దేశ సంపద ఉందని మరొక అంచనా. ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారమైతే ఉన్న ఆదాయ వర్గాల 10 శాతం జనాభా దగ్గర 77 శాతం జాతీయ సంపద ఉన్నది. ఆదాయాలు అందరికీ సమానంగా అందడం లేదు. పెరుగుతున్న ఆదాయాలను పేదలు పొందలేకపోతున్నారు. ఇలా పేదలు ఆదాయాసమానతలతో పేదరికంతో నిరుద్యోగంతో ఉన్నది ఎవరు? వెనుకబడిన కులాలే కదా. వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకోవాలంటే కులగణన అవసరమే కదా. లేకపోతే ఆదాయ అసమానతలు పేదరికాన్ని ఎలాతొలగించగలవు. అనేక గణాంక వివరాల ప్రకారం కులసంఘాల ప్రకారం దేశంలో 80శాతం జనాభా ప్రభుత్వ రాయితీలతో అభివృద్ధిలోకి రావాలని తాపత్రయపడుతున్నారు. లోపభూయిష్టమైన వృద్ధి ఫలితం ఇది. ప్రభుత్వ ఉద్యోగాలు గణనీయంగా తగ్గి పోయాయి. పేదరికం పెరిగిపోయింది. కులాల గణాంకాలు లేకపోతే పేదరికం నిరుద్యోగాన్ని అంచనా వేయలేం. చక్ర వ్యూహంలో చిక్కుకున్న అభిమాన్యులాగా ప్రభుత్వం గతి ఇటు రాజ్యాంగం అటు ప్రజాస్వామ్యం వైఫల్యంతో దేశంలో 80 శాతం మంది తమను ఆదుకోవాలని అంటున్నారు. ప్రజల్లో ఈ దుస్థితి మార్చాలి. కులం వర్గం ఒకటిగా ఉన్నా మన సమాజాన్ని సమసమజంగా ఎలా మార్చేది? నిలువునా చీలిన సమాజాన్ని సమాంతర పరిచేదెవరు? కులాల సామాజిక ఆర్థికస్థితులు తెలియకుంటే ప్రభుత్వాలు చేపట్టే పథకాలు ఉపాధి అవకాశాలు ఎలా పేదలకు చేరు తాయి. కులగణన ఓబిసి రిజర్వేషన్ పెంపు 2024లోక్‌సభ ఎన్నికల్లో జాతీయ అంశాలుగా మారాయి. కులం అనేది సామాజిక వర్గం. అది వెనుకబడినదైతే ఆర్టికల్ 16(4) ప్రకా రం వెనుకబడిన కులంగా ప్రభుత్వం గుర్తించాలి. ఆర్టికల్ 15(4), 15(5) ప్రకారం సామాజికంగా విద్యాపరంగా వెనుక బడిన వారిని షెడ్యూల్ కులాల, తెగలకన్నా వేరేగా గుర్తించి వారికి ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందించి అభివృద్ధి పరచాలి. వెనుకబడిన కులాలను గుర్తించడం లెక్కించడం



రాజ్యాంగ పరిధిలోనిదే అని అనుకొని అభివృద్ధి పథంలో నడిపించాలి. అందుకే కులాల సెన్సెస్ లేదా జనాభా లెక్కలు వారి విద్యాఉద్యోగ ఆదాయ రాజకీయ తదితర అంశాలు పరిశీలనను ఎప్పటికప్పుడు చేయాలి. యాభై శాతం రిజర్వేషన్లకు పరిమితి కావాలా ఎక్కువశాతం జనాభా పేదరికంలో ఉంటే యాభై శాతం రిజర్వేషన్లు పెంచాలి కదా? అందరూ నేడు రాజాజ్యాంగం గురించి మాట్లాడుతున్నారు. భారత రాజ్యాంగంలోని 39వ సూత్రం ప్రకారం పాలకులు పౌరులకు తగిన జీవనాధారం కల్పించాలి. కొందరు మాత్రమే కోటీశ్వరులుగా ఎందుకు మిగిలినారు. నిరుపేదలకు నిరుద్యోగులుగా చాలీచాలని ఆదాయాలతో బతకడమే కష్టంగా ఎందుకు ఉన్నదో తెలుస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం రాజ్యాంగ ఉల్లంఘన కదా? ఆకలి ఎక్కువగా ఉన్న దేశాలలో హంగర్ ఇండెక్స్‌లో 125 దేశాలలో 111వ స్థానం మనది. ప్రభుత్వాలు అన్నివర్గాల వారికి ప్రతినిధులుగా ఉన్నారా? లేదా ధనికులకేనా? అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని భారత రాజ్యాంగంలోని 17వ సూత్రం చెబుతుంది. 23,24 సూత్రాలలో దోపిడీ ఉండకూడదని చెబుతుంటే దేశంలో ఇంత ఆదాయ అసమానతలు ఎందుకు ఉన్నాయి. ఉన్నత ఆదాయ వర్గాలవారి ఒక శాతం జనాభా దగ్గర 40 శాతం పైగా జాతీయ సంపద ఉంటే అల్పాదాయ వర్గాల యాభై శాతం జనాభా దగ్గర 15శాతం జాతీయ ఆదాయం కూడాలేదు. సగం జనాభా పేదరికంలో ఉన్నారు. 47వ సూత్రం ప్రకారం దేశంలో పౌరులందరికీ పౌష్టికాహారం లభించే విధంగా చూసే బాధ్యత ప్రభుత్వానిదే. మనదేశంలో 70 శాతం మంది పౌష్టికాహార లోపంతో ఉన్నారు. పౌష్టిక ఆహార లోపంతో 40 శాతం పిల్లలు బాధపడుతున్నారు. భవిష్యత్తులో వీరు దేనికి ఉపయోగపడతారో తెలియనిస్థితి. దీనికి అంతా కారణం ఆదాయ అసమానతలు. సంపద కొంత మంది చేతుల్లో కేంద్రీకరణ జరగడం, ఆదాయ అసమానతల రీత్యా 146 దేశాలలో మనదేశం 123వది. ప్రజల కనీస అవసరాలని తీర్చే విధంగా పాలన చేసేదే రాజ్యం. కులమతాలకు తావులేని వాదంప్రజలు నిర్ణీత ప్రాంతం ప్రజానాయకులు ప్రభుత్వ యంత్రాంగం పరిపాలన ఇంతేకదా స్టేట్ అంటే. స్టేట్ అంటే నిర్దిష్ట సమాజ రాజకీయ వ్యవస్థ పరిపాలన విధానాలు చట్టాలద్వారా అందరికీ క్షేమం అందించేదే రాజ్యం పరిపాలన ఎలా చేయాలనేదే ముఖ్యం అంటు రాచరిక వ్యవస్థకు ఇటు కమ్యూనిస్టు వ్యవస్థకు మధ్యమార్గమే ఇప్పటిప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ. ఇదే నేడు మనుగడలో ఉంది. లాభాన్ని ఉద్దేశించి ప్రభుత్వాలు ఎప్పుడూ పెట్టుబడులుపెట్టవు. ఉద్యోగాలు కల్పించేందుకు ఆదాయాలు పెరిగేందుకు ఆర్థిక వృద్ధి సాధించేందుకు సంక్షేమ రాజ్యాన్ని సాధించేందుకు మాత్రమేనని పాలకులు గమనించాలి. ఇలా శతాబ్దాలుగా ప్రభుత్వాలు తమ దిశ దశ మార్చుకుంటూ ప్రజలను కాపాడుకుంటూ సంక్షేమ రాజ్యాంగా మారాయని మరువరాదు. పాలకులు ఎప్పుడూ ప్రజల కోసం పనిచేయాలి. బడుగు, బలహీన వర్గాలుగా ఎవరున్నారో అనేది తెలుసుకోవాలంటే కులగణన తక్షణ అవసరం. అప్పుడు పేదలేవరో తెలుస్తుంది. తద్వారా ఉత్పత్తి పద్ధతులు ఎంపిక చేయాలి. ఆ విధంగా పెట్టుబడులు పెట్టాలి. తద్వారా ఆదాయ కల్పనలు జరగాలి. అదే సంక్షేమ రాజ్యం. •

# ప్రజావాక్కు



### బదలీలపై పునరాలోచన చేయాలి

సాధారణ బదలీల్లోభాగంగా తెలంగాణ ప్రభుత్వం వివిధ పెద్ద, మధ్యతరగతి దేవాలయాల్లో సేవలు అందిస్తున్న పూజారులను, అర్చకులను ఎక్కువ కాలం పనిచేసిన దేవాలయం నుండి ఇతర దేవాలయాల్లోకి బదలీ చేయాలని నిర్ణయించడం అంత సమంజసం కాదు. ప్రతి దేవాలయ రోజువారీ పూజలకు ప్రత్యేకత ఉంటుంది. బాగా తెలిసి, అనుభవం ఉన్న పూజారులే పూజలు మంచిగా నిర్వహించగలరు. బదలీపై వచ్చిన వారికి దేవాలయానికి సంబంధించి అంత గొప్ప పరిజ్ఞానం ఉండకపోవచ్చు. సరైన పరిజ్ఞానం లేక పూజలు చేస్తే మూల విరాట్టుకు న్యాయం జరగదు. భక్తులు కూడా తృప్తి చెందరు. అందుచేత మిగతా సిబ్బందిని బదలీ చేసి పూజారులను, అర్చకులను బదలీల నుండి మినహాయింపు ఇవ్వాలి. తాజా వార్త ప్రకారం తెలంగాణ హైకోర్టు వారి బదలీలపై స్టే విధించింది. ప్రభుత్వం మరొక్కసారి ఆలోచించాలి.

-డాక్టర్‌జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండజిల్లా

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మాలేరియా, డేంగీ, టైఫాడ్‌వంటివ్యాధులు ప్రజలను భయపెడుతున్నాయి. వర్షపు నీరు రోడ్లపై సైడ్ కాలువలలో నిలువ ఉండడంతో ఆ మురుగు నీటిపై దోమలు గుడ్లుపెట్టి ఎక్కువపునరుత్పత్తి అయ్యేఅవకాశం ఉంది. సంబంధిత మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ డ్రైనేజీని క్లీన్ చేస్తూ బ్లీచింగ్ పౌడర్‌చల్లుతూ దోమల మందు కొట్టాలి. అదే విధంగా మన పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ చూసుకోవాలి. ముఖ్యంగా పాతవస్తువులు, మొక్కల కుండీలలో వర్షపు నీరు నిల్వ లేకుండా ఇంటి యజమానులు చూడాలి. ప్రతి ఒక్కరూ కాచ్చివడపోసిన నీటినే తాగాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

### ముందడుగు వేయాలి

ప్రపంచ ఆహార కార్యక్రమం అంచనా ప్రకారం78.3 కోట్ల మంది తీవ్రస్థాయి క్షుద్బాధను అనుభవిస్తున్నారు. మరో వైపు పెద్దమొత్తంలో ఆహారం వృధాఅవుతుంది. చెత్తకుండీలకు చేరిపోతుంది. మిగిలిపోతున్న ఆహారాన్ని అన్నార్తులకు చేరవేయడం ద్వారా ఆహార వృధాను అరికట్టడంతోపాటు ఆకలి బాధలను గణనీయంగా తగ్గించవచ్చు.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### రాయితీలు కల్పించాలి

మార్చి2020లో కొవిడ్-19కు ముందు, భారతీయ రైల్వే సీనియర్ సిటిజన్‌లు, ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిస్టులకు రైలు ఛార్జీలపై యాభై శాతం రాయితీని అందించింది. కోవిడ్ మహమ్మారి సమయంలో అన్ని రకాల రాయితీలను రైల్వేశాఖ తొలగించేసింది. కరోనా నుంచి కోలుకొని సాధారణ పరిస్థితులు నెలకొన్న ఈ రాయితీని మాత్రం కేంద్రప్రభుత్వం ఇంకా కొనసాగించలేదు. ఈరాయితీ అనేది దురంతో, శతాబ్ది, జనశతాబ్ది, రాజధాని మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు వర్తించేది. టికెట్ ఛార్జీలో పురుషులకు 60యేళ్ల దాటితే 40 శాతం డిస్కౌంట్, మహిళలకు 58 ఏళ్ల దాటితే 50 శాతం డిస్కౌంట్ లభించేది. కరోనా మహమ్మారిసమయంలో ఈడిస్కౌంట్ తొలగించినప్పటి నుంచి తిరిగి రాయితీ ఇవ్వాలనే వినతులు పెరుగుతూ వస్తున్నాయి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### రోడ్ల ఆక్రమణలను అరికట్టాలి

మున్సిపల్ పట్టణాలలో ప్రధాన రోడ్లకు ఇరుపక్కల పండ్ల వ్యాపారులు, ఇతర చిరుత వ్యాపారులు వ్యాపారాలు నిర్వహిస్తూ తీవ్రమైన ట్రాఫిక్ సమస్యకు కారమణమవుతూ ఉన్నారు. ఇది లావుంటే గృహాల యజమానులు కొందరు రోడ్ల వెంటనే తాగు నీటి నల్లా గుంటలు, సంపులు నిర్మిస్తున్నారు. మరికొందరు రోడ్ల వెంట కార్లు నిలుపుతుండడంతో రోడ్ల విస్తీర్ణం తగ్గి తీవ్రమైన ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడుతున్నాయి. రోడ్ల విస్తీర్ణం తక్కువగా ఉన్న చోట్ల రోడ్డుపక్కల కార్ల షెడ్లు నిర్మించకుండా చూడాలి. ఇంటి ముందర రోడ్లపై నల్లా నీటి సంపులు నిర్మించకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. కనుక రోడ్ల ఆక్రమణలను జరగకుండా చూడాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### తారతమ్యాలు తొలగించాలి

ల్యాండ్‌సీలింగ్ యాక్ట్ లాగా సాలరీ సీలింగ్ యాక్ట్ ప్రభుత్వాలు చేయాలి. ఉద్యోగులకు జీతం, పనికికూలి, ఫ్యాక్టరీలో పనిచేసిన వారికి వేతనం ఉంటుంది. రాజకీయ నాయకులకి వేతనాలు, జీతాలు పెన్షన్లుఎందుకు? ప్రజాధనం దుర్వినియోగం అవుతూ ఉన్నది. డబ్బులు ఎక్కువై చాలా మంది రియల్ ఎస్టేట్ కంటే కాంక్రీట్ ఫారెస్ట్ పెంచేస్తూఉన్నారు. పేదవాళ్లకి ఇల్లులు గవర్నమెంట్ కడుతుంది. అసలీ పేదవాళ్లని, పెద్దవాళ్లని పెంచి పోషిస్తున్నది మధ్యతరగతివాళ్లే.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ప్రైవేటు రంగంలో 100% రిజర్వేషన్లు!

## వెంటనే పోస్టు కూడా డిలిట్ చేసిన కర్ణాటక సీఎం



**బెంగళూరు, జులై 17:** కర్ణాటకలో అన్ని గ్రూప్ సి, గ్రూప్ డి పోస్టుల్లో ప్రైవేటు కంపెనీలతో సహా రాష్ట్రంలో నూరుశాతం రిజర్వేషనన్లు అమలు చేస్తామని ప్రకటించి సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుపెట్టిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వెను వెంటనే ఆ పోస్టును డిలిట్‌చేసారు. అయినా కూడా ఆపోస్టు భారీగా వైరల్ అయిపోయింది. ప్రైవేటు సంస్థల్లో రిజర్వేషన్లు 70శాతానికి పరిమితిచేస్తామని, మేనేజ్‌మెంట్ కాని స్థాయి పదవుల్లో 50శాతం, మేనేజ్‌మెంట్ స్థాయి ఉద్యోగులకు 50శాతం వంటివి అమలుచేస్తామని కార్మిక మంత్రి సంతోష్ లాడ్ వివరణ ఇచ్చారు. మేనేజ్‌మెంట్ స్థాయిలో రిజర్వేషన్లు 50శాతానికి అమలుచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇక ఇతర కోటాలో 70శాతం వరకూ రిజర్వేషన్లు అవసరం అవుతాయని చెపుతున్నారు.

ఈరిజర్వేషన్ పూల్‌లో అర్హులైన అభ్యర్థులు లభించనిపక్షంలో రాష్ట్రం బయటినుంచి తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కన్నడిగుల్లో నిపుణులైన వారు లభించనిపక్షంలో ఔట్‌సోర్సింగ్‌లో నియమించుకోవచ్చన్నారు. స్థానికులకే ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలన్నదే తమ అభిమతమని అన్నారు. నిపుణలైన ఉద్యోగులకోసం ప్రత్యేకచట్టం తీసుకునిరానున్నట్లు తెలిపారు. కర్ణాటకలో నిపుణులైన ఉద్యోగులు ఉన్నారని, మంచి ప్రతిభ కలిగిన ఉద్యోగులున్నారని, అనేక ఇంజనీరింగ్‌కళాశాలలు కూడా ఉన్నాయని, వైద్యకళాశాలలు, అంతర్జాతీయ స్కూళ్లు ఎన్నో ఉన్నాయన్నారు. అందువల్లనే మేం స్థానికులకు 70శాతం రిజర్వేషన్ అమలుచేయాలనికోరుతున్నట్లు తెలిపారు. ప్రతిభ అందుబాటులో లేనిపక్షంలో వారు బయటినుంచి ఎలాగూ తీసుకుంటారని కార్మిక మంత్రి చెప్పారు. ముందురోజు సిద్దరామయ్య 100శాతం రిజర్వేషన్ ప్రకటిస్తామని ఎక్స్‌లో ప్రకటించారు.

కేబినెట్ సమావేశంలోనే కన్నడిగులకు నూరు శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని చట్టం తీసుకువచ్చేందుకు ఆమోదం లభించిందని, కేటగిరీ, సీ, డి గ్రేడ్ పోస్టుల్లో అన్ని ప్రైవేటు పరిశ్రమల్లో ఈ రిజర్వేషన్ అమలుచేయాల్సి ఉంటుందని తెలిపారు. కన్నడిగులు తమ సొంత రాష్ట్రంలో సంతోషకరమైన జీవనం సాగించాలన్నదే తమ అభిమతమని అన్నారు. కన్నడ భూమిలో ఉపాధికోసం వెంపర్లాడాల్సి పరిస్థితి రాకూడదన్నారు. అయితే బిజినెస్ లీడర్లు మాత్రం ఈ విధానంపై తీవ్ర వ్యతిరేకత చూపించారు. ఐటి రంగంపరంగా బెంగళూరు క్యాపిటల్‌గా నడుస్తోంది. అత్యంత నిపుణులైనవారికి మినహాయింపు ఉండాలని పారిశ్రామికవేత్త కిరణ్ మజుందార్‌షా అన్నారు. కిరణ్‌మజుందార్‌షా కంపెనీ రిజిస్టరు కార్యాలయంలో బెంగళూరు ఎలక్ట్రానిక్స్ నగరంలో ఉంది. 800 ఎకరాల విస్తీర్ణంలోని టెక్నాలజీ హబ్‌లో ఉంది. ఇక్కడే విప్రో, ఇన్ఫోసిస్; టెక్‌మ్‌ఈంద్ర మరికొన్ని సంస్థలున్నాయి. బయోకాన్ పరిశ్రమలో 16,500 మందికిపైగా పనిచేస్తున్నారు. కర్ణాటక అసోచామ్ కోఛైర్మన్ ఈ నిర్ణయం హ్రస్వదృష్టితో కూడుకున్నదని గేలిచేసారు.



## నా కొడుకు తప్పు చేసి ఉంటే ఉరి తీయండి

### కర్ణాటక మాజీ మంత్రి రేవణ్ణ

**బెంగళూరు, జులై 17:** 'నా కొడుకు తప్పు చేసి ఉంటే ఉరి తీయండి' అంటూ శాసనసభలో మాజీ మంత్రి, జెడిఎస్ నేత రేవణ్ణ విరుచుకుపడ్డారు. ప్రతిపక్షనేత అశోక్ వాల్మీకి కార్పోరేషన్‌కు సంబంధించిన అవినీతి కేసును విచారిస్తున్న సిట్ అధికారుల తీరుకు, ప్రజ్వల్ రేవన్న కేసులో సిట్ ప్రవర్తించిన విధానాన్ని పోల్చారు. ఇదే సందర్భంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రిజ్వాన్ అర్షద్, నారాయణస్వామి, నరేంద్రస్వామి తదితరులు అదేం చిన్న కేసా? అంటూ మండిపడ్డారు. ఒకానొక దశలో మహిళ మర్యాద వెనక్కొస్తుందా అంటూ ప్రశ్నించారు. కోట్ల రూపాయలు అవినీతి ఉంటే కట్టించవచ్చు అన్నారు. ఇదే సందర్భంలో రేవన్న జోక్యం చేసుకుని తన పేరు ప్రస్తావించారని, తాను మాట్లాడాలంటూ అభ్యంతరం తెలిపారు. తన కుమారుడు తప్పు చేసి ఉంటే ఉరి తీయనీ, డిజి ఆఫీసులో ఓ మహిళ చేత ఫిర్యాదు రాయించారని ఆరోపించారు. పోలీసు అధికారుల పట్ల అనుచితంగా మాట్లాడారంటూ అధికార పక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మరోసారి సభ గందరగోళమైంది.

## పోలీస్ స్టేషన్‌లోనే తల్లికి నిప్పంటించిన తనయుడు



**లక్నో, జులై 17:** ఆస్తి తగాదాల నేపథ్యంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఒక వ్యక్తి అక్కడ తన తల్లికి నిప్పంటించాడు. షాకైన పోలీసులు మంటలు ఆర్పి ఆమెను కాపాడేందుకు ప్రయత్నించారు. అయితే తీవ్రంగా కాలిన గాయాలైన ఆ మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఉత్తరప్రదేశ్‌లోని ఆలిగఢ్‌లో ఈ సంఘటన జరిగింది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో భూమి వివాదం నేపథ్యంలో ఒక కుటుంబం ఖైర్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. ఒక మహిళ, ఆమె కొడుకు ఒక పక్కకువెళ్లారు. ఆమహిళ తన ఒంటిపై పెట్రోలు పోసుకుంది. లైటర్‌తో నిప్పంటించుకుంటానని బెదిరించింది. కాగా పోలీసులు ఆమహిళప్రయత్నాన్ని అడ్డుకునాను. ఆమె చేతిలోని లైటర్‌ను లాక్కోగా కిందపడింది.

అయితే మొబైల్ ఫోన్‌లో విడియో రికార్డుచేస్తున్న మహిళ కుమారుడు వెంటనే కిందపడిన లైటర్‌తీసుకున్నాడు. ఆ లైటర్‌తో తన తల్లికి నిప్పంటించాడు. మంటల్లో ఆమె కాలుతుండటాన్ని మొబైల్‌ఫోన్‌లో రికార్డు చేసాడు. మరోవైపు ఇది చూసి పోలీసులు షాక్ అయ్యారు. మంటల్లో కాలుతున్న ఆమహిళను కాపాడేందుకు ప్రయత్నించారు. గోనెసంచులు కప్పి, మట్టిచల్లి మంటలు ఆర్పివేసారు.

40శాతం కాలినగాయాలయిన ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్సపొందుతూ ఆ మహిళ మరణించింది. మృతురాలిని హేమలతగా పోలీసులు గుర్తించారు. తల్లికి నిప్పంటించిన 22 ఏళ్ల కుమారుడు గౌరవ్‌ను అరెస్టుచేసారు. ఈ సంఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్‌ప్రాంగణంలోని సిసిటివిల్లో రికార్డయిన విడియో క్లిప్ సోషల్‌మీడియాలోవైరల్ అయింది.

# ఉద్యోగాలకోసం తొక్కిసలాట



**ముంబయి, జులై 17:** ఉద్యోగాలకోసం నిర్వహించిన రిక్రూట్‌మెంట్ డ్రైవ్ తొక్కిసలాటగా మారింది. 2216 ఉద్యోగాలకోసం 25వేల మంది అభ్యర్థులు హాజరుకావడంతో ముంబయిలో ఎయిర్ ఇండియా ఆవరణ మొత్తం తొక్కిసలాటగా మారింది. వీరందరిని నియంత్రించేందుకు ఎయిర్ ఇండియా ఎయిర్‌పోర్టు సర్వీసెస్ లిమిటెడ్ సిబ్బంది ఎంతో సతమతం అయ్యారు. భారత్‌లోని మేజర్ ఎయిర్‌పోర్టుల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలు ఈ కంపెనీ అందిస్తున్నది.

అభ్యర్థులు ఒకరినొకరు తోసుకుంటూ ఫారం కౌంటర్లవద్దకు చేరుకోవడం కనిపించింది. అభ్యర్థులు నీరు ఆహారం లేకుండా గంటలకొద్దీ వేచి ఉండేపరిస్థితి ఏర్పడింది. విమానాల్లోకి లగేజి, కార్గో లోడింగ్ అన్‌లోడింగ్ సేవలు అందిస్తుంది. బ్యాగేజి బెల్ట్‌లు, ర్యాంప్ ట్రాక్టర్లను కూడా ఈ సిబ్బంది నిర్వహిస్తారు. ప్రతి విమానానికి కనీసం ఐదుగురు లోడర్లు అవసరం అవుతారు. లగేజి, కార్గో, ఆహారసరఫరాకోసం వీరిని నియమిస్తారు. ఎయిర్‌పోర్టు లోడర్లకు 20 వేలనుంచి 25 వేలు ఉంటుంది. ఓవర్‌టైమ్ అలవెన్సులు అన్నీ కలుపుకుంటే 30 వేలవరకూ ఉంటుంది. విద్యార్హతలు కేవలం బేసిక్ అర్హతలుంటే చాలు. అయితే అభ్యర్థుల మంచి శారీరక దారుఢ్యంతో ఉండాలి. అయితే ఈ పోస్టులకు డిగ్రీ హోల్డర్లు, పిజి హోల్డర్లు కూడా హాజరయ్యారు. గతవారంలోనే గుజరాత్ బారుచ్ జిల్లాలోని అంక్లేశ్వర్‌లో ఉద్యోగార్థులకోసం నిర్వహించిన ఇంటర్వ్యూలకు వందలాది మంది తోసుకుని రావడం విడియోలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఒకప్రైవేటు సంస్థలో పది ఉద్యోగలకు 1800 మంది అభ్యర్థులు దరఖాస్తుచేసుకున్నారు. అయితే ముంబయి తొక్కిసలాటపై ఎయిర్ ఇండియా ఇప్పటివరకూ స్పందించలేదు. ఇదే అదనుగా దేశంలో నిరుద్యోగ సమస్య ఎంతగా పెరిగిందో అర్థం అవుతోందంటూ విపక్ష ఎంపిలు, విపక్ష మంత్రులు మండిపడుతున్నారు. బిజెపి హయాంలో నిరుద్యోగం ఎంత ప్రబలిపోయిందో తెలుస్తోందని దేశవ్యాప్తంగా ఇదే తీరును మోడీ ప్రభుత్వం అమలుచేయాలని చూస్తున్నదంటూ విమర్శలతో ధ్వజమెత్తారు.

# యుపి సిఎం, డిప్యూటీ సిఎం మధ్య విభేదాలు!



**లక్నో, జులై 17:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం ఉత్తరప్రదేశ్‌లోని బిజెపి యూనిట్‌లో లుకలుకలు బయటపడుతున్నాయి. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, డిప్యూటీ సిఎం కేశవ్ ప్రసాద్ మౌర్యకు మధ్య బేదాభిప్రాయాలు ఉన్నాయంటూ కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డాతో కేశవ్‌ప్రసాద్ ఢిల్లీలో ఒంటరిగా భేటీ అయ్యారు. వీరి భేటీ ఈ ఊహాగానాలకు మరింత ఊతమిస్తోంది. అంచనాలకు భిన్నంగా ఇటీవల లోక్‌సభ ఫలితాలు వెలువడ్డాయి. దీంతోపాటు రాష్ట్రంలో త్వరలో ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో నడ్డాతో కేశవ్ ఒంటరిగా ఢిల్లీలో సమావేశం కావడం చర్చకు దారి తీసింది. గంటపాటు జరిగిన ఈ భేటీలో 10 అసెంబ్లీ స్థానాల్లో జరగనున్న ఉప ఎన్నికలపై నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో సిఎం పదవిలో మార్పు గురించి ఎలాంటి చర్చ జరగలేదని సమాచారం. అయితే ఉప ఎన్నికల అనంతరం యోగి ఆదిత్యనాథ్ మంత్రివర్గంలో మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి కొన్ని స్థానాల్లో పరాజయం పాలైంది. దీనికి యోగి పనితీరు కూడా ఒక కారణమని పార్టీ నేతలు విమర్శించారు. బిజెపి అతి విశ్వాసమే ఓట్లు కోల్పోయేలా చేసిందని యోగి ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. యుపి బిజెపి చీఫ్ భూపేంద్రచౌదరి కూడా నడ్డాతో విడిగా సమావేశమైనట్లు సమాచారం. పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలను తొలగించేందుకు కృషి చేయాలని నడ్డా సూచించినట్లు వర్గాల పేర్కొన్నాయి. యుపి బిజెపి యూనిట్‌లోని అంతర్గత విభేదాలు బయటకురావడంతో ప్రతిపక్ష సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ విమర్శలు గుప్పించారు. కాషాయ పార్టీ అంతర్గత విభేదాల ఊబిలో చిక్కుకుపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల గురించి ఆలోచించడం మానేసింది అని విమర్శించారు.

# పూజా ఖేడ్కర్ ఇంటిపైకి బుల్డోజర్

## అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు

**ముంబయి, జులై 17:** అధికార దుర్వినియోగం, యూపిఎస్సీకి తప్పుడు అఫిడవిట్ సమర్పించారన్న ఆరోపణలతో మహారాష్ట్రకు చెందిన ట్రెయినీ ఐఎఎస్ పూజా ఖేడ్కర్ వివాదంలో చిక్కుకున్నారు. తాజాగా పుణెలోని ఆమె కుటుంబం నివాసం బయట ఉన్న అక్రమ నిర్మాణాలపై పుణె మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు చేపట్టింది. ఆ ఇంటికి ఆనుకుని ఉన్న నిర్మాణాలను బుల్డోజర్‌తో కూల్చివేసింది. ఇందుకు సంబంధించిన పిఎంసి ఇప్పటికే నోటీసులు ఇచ్చినా ఆ కుటుంబంనుంచి ఎలాంటి స్పందనా రాలేదని అధికారులు వెల్లడించారు. పుణెలో బ్యూరోక్రాట్‌గా పదవిని దుర్వినియోగం చేయడం, ఇతర డిమాండ్లతో కొద్దిరోజుల క్రితం ఖేడ్కర్ పేరు వార్తల్లోకి ఎక్కింది. ఆమె తన ప్రైవేట్ ఆడి కారుకు సైరన్, మహారాష్ట్ర ప్రభుత్వ స్టిక్కర్, విఐపి నంబర్ ప్లేట్లను అనుమతి లేకుండా వాడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీంతో ఆమెను మహారాష్ట్ర ప్రభుత్వం వాసిమ్‌కు బదలి చేసింది.

వాస్తవానికి ప్రొబెషన్‌లో ఉండే జూనియర్ అధికారులకు ఈ సౌకర్యాలు లభించవు. ఇక ఆ వివాదం తర్వాత నుంచి ఆమెకు సంబంధించి రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తన దివ్యాంగ ధృవీకరణకు చూపిన పత్రాల్లో కూడా అవకతవకలు ఉన్నట్లు సమాచారం. ఆమె చూపిన ఓ పత్రాల్లో ఇంటి చిరునామా కాకుండా ఓ ఫ్యాక్టరీ అడ్రెస్ ఉన్నట్లు తాజాగా బయటకు వచ్చింది.

సదరు ఇంజనీరింగ్ కంపెనీ స్థానిక పురపాలక సంఘానికి రూ.2.7 లక్షల పన్నులు బకాయి ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే పుణె కలెక్టర్ సుహాస్ దివాసె తనను వేధిస్తున్నారని ఖేడ్కర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాసిమ్‌లోని పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఆమె తండ్రి దిలీప్ ఖేడ్కర్‌పై కూడా ఆరోపణలు వస్తున్నాయి.

ఆయన మహారాష్ట్ర ప్రభుత్వం పనిచేసిన సమయంలో ఆదాయానికి మించిన ఆస్తుల్ని కూడబెట్టారని వాటి సారాంశం. ప్రస్తుతం ఈ వ్యవహారంలో అవినీతి నిరోధక సంస్థ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించింది.

# యేడాదికి రెండుసార్లు సిబిఎస్ఇ పరీక్షలు!

**న్యూఢిల్లీ, జులై 17:** సిబిఎస్ఇ పది, 12వ తరగతి బోర్డుపరీక్షలను ఏడాదికి రెండుసార్లు నిర్వహించేలా కేంద్ర విద్యాశాఖ కొంతకాలంగా ముమ్మర కసరత్తుచేస్తోంది. 2025-26విద్యాసంవత్సరం నుంచే ఈ సరికొత్త విధానాన్ని అమలుచేసేలా వ్యూహరచన చేయాలని ఇప్పటికే సిబిఎస్ఇని కోరింది. ఈ క్రమంలోనే 12వ తరగతి పరీక్షలపై త్వరలోనే ఒక నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం మార్చిలోఒకసారి, జూన్‌లో రెండోసారి నిర్వహించే అంశాన్ని కేంద్రం పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. ఏడాదిలో రెండుసార్లు బోర్డుపరీక్షలనునిర్వహించే అంశంపై పాఠశాలల ప్రిన్సిపాళ్లతో సిబిఎస్ఇ విస్తృత చర్చలు జరిపింది. ఇందులో సెమిస్టర్ విధానంపై చర్చించగా దానిపైఏకాభిప్రాయం కుదరలేదు. ఎప్పటిలాగే ఫిబ్రవరి మార్చిలో 12వ తరగతి విద్యార్థులకు బోర్డుపరీక్ష నిర్వహించి ఆ తర్వాత జూన్‌లో మరోసారి అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ సిఫారసులను కేంద్ర విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 12వ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి మార్చిలో బోర్డు పరీక్షలు నిర్వహిస్తూ మేనెలలో ఫలితాలు విడుదలచేస్తున్నారు. ఆ తర్వాత విద్యార్థులు ఏదైన ఒక సబ్జెక్టులో మాత్రమే మార్కులను పెంచుకునేందుకు సప్లిమెంటరీ పరీక్షలు రాయవచ్చు.

పాస్‌కాని కంపార్ట్‌మెంట్ విద్యార్థులకు సప్లిమెంటరీ రాసే విధానం ఉంది. ఇపుడు కొత్త విధానం అమలుకువస్తే మార్చిలో పరీక్షలురాసిన విద్యార్థులు జూన్‌లోమరోసారి అన్ని పరీక్షలు రాసేందుకు వీలుంటుంది. అయితే అదిపూర్తిగా విద్యార్థుల ఇచ్ఛికమే కానీ తప్పనిసరేంకాదట. ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశపరీక్ష జెఇఇ మాదిరిగానే విద్యార్థులు తమ ఉత్తమ స్కోరును ఎంచుకునే అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది. రెండోసారి అన్నిపరీక్షలు కాకుండాతమకు మార్కులు తక్కువ వచ్చిన ఒకటో, రెండోపరీక్షలు కూడా రాసుకునే వెసులు బాటు ఇస్తారని అంచనా. సిబిఎస్ఇ బోర్డు పరీక్ష లను సంస్కరించడం ఇదితొలిసారేమీ కాదు. 2009లో పదో తరగతికి సిసిఇవిధానంప్రవేశపెట్టారు. 2017లో దీన్నిఎత్తివేసి మళ్లీ పాతవిధానమే అమలుచేసారు. కొవిడ్‌సమయంలోనూ 10,12 తరగతుల వార్షిక పరీక్షలను రెండుసార్లు నిర్వహించి తిరిగి పాతపద్ధతినే కొనసాగిస్తున్నారు.



భారీ వర్షాలతో గోరక్‌పూర్‌లోని పలు ప్రాంతాలు వరదనీటిలో మునిగిన దృశ్యం

# పూరీలో నేడు తెరుచుకోనున్న రహస్య గది

## తాత్కాలిక స్ట్రాంగ్ రూంకు సంపద తరలింపు

**భువనేశ్వర్, జులై 17:** ఒడిశాలోని పూరీ శ్రీక్షేత్ర రత్న భాండాగారం రహస్య గది తలుపులు గురువారం తెరుచుకోనున్నాయి. ఇందుకు ఉదయం 9.15 నుంచి 12.15 గంటల వరకు శుభముహూర్తంగా నిర్ణయించారు. దీంతో దేశమంతా ఇప్పుడు ఆసక్తిగా చూస్తోంది. శ్రీక్షేత్ర కార్యాలయంలో భాండాగారం అధ్యయన సంఘం అధ్యక్షుడు జస్టిస్ బిశ్వనాథ్ రథ్ నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. సమావేశం అనంతరం జస్టిస్ రథ్, ఆలయ పాలనాధికారి అరవింద పాడి విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 14న భాండాగారంలోని తొలి రెండు గదుల్లో ఉన్న పురుషోత్తముని సంపద బయటకు తీసి తాత్కాలిక స్ట్రాంగ్‌రూంకు తరలించాం. ఇదంతా వీడియోగ్రఫీ చేయించాం. ఈ నెల 18న రహస్య గదిని తెరిచి, అందులోని సంపదను మరో తాత్కాలిక స్ట్రాంగ్‌రూంలో భద్రపరుస్తాం. అనంతరం ఈ భాండాగారాన్ని పురావస్తు శాఖకు మరమ్మతుల నిమిత్తం అప్పగిస్తాం. పనులు పూర్తయ్యాక సంపదనంతా మళ్లీ రహస్య గదికి తెచ్చి, ఆభరణాల లెక్కింపు చేపడతామని వెల్లడించారు. రహస్య గది తెరుస్తున్న కారణంగా శ్రీక్షేత్రంలోకి గురువారం ఉదయం నుంచి భక్తుల ప్రవేశాన్ని నిలిపివేసినట్లు ఆలయ పాలక మండలి ప్రకటించింది.

# హర్యానాలో అగ్నివీర్‌లకు 10% రిజర్వేషన్

## సిఎం నాయబ్‌సింగ్ సైనీ



**చండీఘఢ్, జులై 17:** హర్యానాలోని పోలీస్, మైనింగ్ గార్డు ఉద్యోగాల్లో అగ్నివీర్‌లకోసం పది శాతం ఉద్యోగాలు రిజర్వుచేస్తున్నట్లు ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ ప్రకటించారు. అగ్నిపథ్ స్కీంపై కేంద్రం, విపక్షాలమధ్య నడుస్తున్న వివాదం నేపథ్యంలో బిజెపి పాలిత రాష్ట్రాలు అగ్నివీర్‌కు రిజర్వేషన్లప్రకటిస్తున్నాయి. వచ్చే అక్టోబరులోనే రాష్ట్రం ఎన్నికలకు వెళుతున్నందున ప్రభుత్వం ఇప్పటినుంచే ఓటర్లను ఆకర్షించే కార్యక్రమాలు ప్రారంభించింది. 2022లో ప్రారంభించిన అగ్నిపథ్ స్కీంతో స్వల్పకాలింగా సాయుధ బలగాల్లోకి అభ్యర్థులుప్రవేశించే వీలుంటుంది. 17.5 నుంచి 21 ఏళ్ల వయసువారు నాలుగేళ్ల కాలానికి మిలిటరీలో పనిచేసే వీలు కలుగుతుంది. అయితే సైనికాధికారుల విచక్షణమేరకు వీరిలో 25శాతం మందిని 15ఏళ్లపాటు కూడా కొనసాగించుకోవచ్చు. మిగిలినవారికి ఆర్థిక ప్యాకేజిని ప్రకటించి పంపిస్తారు. ఈ పథకం కింద రిక్రూట్ అయినవారిని అగ్నివీర్‌లని పిలుస్తారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఈ పథకంపై అనవసర రాద్ధాంతం చేస్తోందని నిపుణులైన యువతకోసం ప్రధానిమోడీ అన్ని వర్గాలతో చర్చలు జరిపి ఈ పథకం ప్రారంభించారని అన్నారు.

గ్రూప్‌సి, గ్రూప్‌డి పోస్టుల్లో మరో మూడేళ్ల వీరికి వయోపరిమితి సడలింపులు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. అయితే మొదటి బ్యాచ్ అగ్నివీర్‌లకు ఐదేళ్లపాటు వయోపరిమితి సడలింపు ఉంటుందనికూడా సైనీచెప్పారు. ఒక అగ్నివీర్‌కు ప్రైవేటు కంపెనీ 30 వేల వరకూ జీతం చెల్లిస్తుంటే ప్రభుత్వం ఆ కంపెనికి 60వేల వరకూ వార్షిక సబ్సిడీ అందిస్తుందని సీఎం తెలిపారు. వివిధ కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు, విభాగాలుకూడా మాజీ అగ్నివీర్‌లను ఎంపికచేసుకునేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు.

# అమెరికాలో భారత రాయబారిగా వినయ్‌క్వాట్రా




**న్యూఢిల్లీ, జులై 17:** రిటైర్డ్ దౌత్యవేత్త వినయ్ క్వాట్రాను కేంద్ర ప్రభుత్వం అమెరికా తదుపరి రాయబారిగా నియమించింది. అతిత్వరలోనే అమెరికా అధ్యక్ష ఎన్నికలకు వెళుతున్న తరుణంలో కొత్తరాయబారి నియామకం రెండుదేశాలమధ్య దౌత్యబంధాన్ని మరింత పెంచుతుందని భారత్ విశ్వసిస్తోంది. ఈనెలలోనే వినయ్‌క్వాట్రా భారత విదేశాంగశాఖ కార్యదర్శిగా పదవీ విరమణచేసారు. ఆయన్ను ఇపుడు కొత్త అమెరికా రాయబారిగా నియమించడంవల్ల అమెరికాలో నవంబరు ఎన్నికల తర్వాత నాయకత్వ మార్పు వస్తే రెండుదేశాలమధ్య సంబంధాలను పటిష్టంచేయడంలో క్వాట్రా కీలకంగా వ్యవహరించగలరని కేంద్రం అంచనా వేస్తోంది.

గడచిన రెండు దశాబ్దాలుగా భారత్, అమెరికాలు ఎంతో సన్నిహిత సంబంధాలతో కొనసాగుతున్నాయి. గత ట్రంప్, ప్రస్తుత బైడెన్ హయాంలో కూడా మంచి సంబంధాలే నడిచాయి. అంతేకాకుండా అమెరికాలో 2019లో నిర్వహించిన ర్యాలీలో ఆనాటి అధ్యక్షుడు ట్రంప్‌తోపాటు మోడీ కూడా పాల్గొన్నారు. గతంలో చైనా రాయబారిగా కూడా పనిచేసారు. విదేశాంగశాఖ కార్యదర్శిగా పదవీ విరమణచేసిన తర్వాత ఫ్రాన్స్ రాయబారిగా కూడా పనిచేసారు. ప్రస్తుత అమెరికా రాయబారి తరన్‌జిత్ సింగ్ సంధు తన పదవీకాలం జనవరిలోనే పూర్తిచేసుకోవడంతో ప్రస్తుతం ఖాళీగా ఉంది. అందుకే కేంద్రంతక్షణమే ఈ ఖాళీని భర్తీచేసింది.

# ధోవతి, తలపాగాతో వచ్చిన రైతును అడ్డగించిన మెట్రోమాల్ సెక్యూరిటీ

## సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దిగివచ్చిన మేనేజ్‌మెంట్



**బెంగళూరు, జులై 17:** మెట్రోపాలిటన్ నగరంలో పంచెచొక్కా కండువాతో వచ్చిన ఒక వృద్ధరైతును మాల్ నిర్వాహకులు సిబ్బంది లోపలికి ప్రవేశించకుండా నిలిపివేసారు. కేవలం పంచెకట్టుకుని వచ్చినందుకే ఈ రైతును నిలిపివేసారని నెటిజన్లు తీవ్ర విమర్శలతో ధ్వజమెత్తారు. జిటి మాల్‌కు వచ్చిన ఆ రైతు తన కుమారుడితో కలిసి సినిమా చూడాలని వచ్చాడు. అయితే సెక్యూరిటీ గార్డులు ఆతడి ధోతీ చొక్కాలను చూసి లోనికి అనుమతించలేదు. పంచెలుకట్టుకున్నవారిని అనుమతించవద్దని మేనేజ్‌మెంట్ నిబంధనలు ఉన్నాయని, లోనికి వెళ్లాలంటే ప్యాంట్లు వేసుకుని రావాల్సిందేననిసెక్యూరిటీ గార్డులు స్పష్టంచేయడం మరింత విడ్డూరంగా ఉంది. అయితే ఈ విడియోలు వైరల్ కావడంతో సెక్యూరిటీ సిబ్బంది రైతు ఆతని కుమారుడికి క్షమాపణలు చెప్పారు. సోషల్ మీడియాలోకూడా అనేకమంది మేనేజ్‌మెంట్‌పై ధ్వజమెత్తారు.

ఒక వయోవృద్ధుడిపట్ల ఇదేనా మేనేజ్‌మెంట్ అనుసరించే వైఖరి అంటూ నిప్పులు చెరిగారు. రైతు సంఘాలుకూడా జిటిమాల్ ఎదుట బుధవారం ఉదయం భారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. మాల్ నిర్వాహకులపై పోలీపులు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో వేలాదిగా రైతులు ఉద్యమిస్తారని రైతునేత కురుబురు శాంతకుమార్ స్పష్టం చేసారు. అలాగే బెంగళూరులోని రాజాజినగర్ స్టేషన్‌లో తలపాగా చుట్టుకుని వచ్చిన ఒక రైతును మెట్రో రైలు సిబ్బంది అడ్డగించారు. అప్పుడు కూడా విడియోలు వైరల్ కావడంతో తర్వాత ఆ రైతును ప్లాట్‌ఫామ్‌పైకి అనుమతించారు.



రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న నేరెళ్ల శారద

# బాధ్యతలు స్వీకరించిన నేరెళ్ల శారద

## శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు దుద్దిళ్ల, సీతక్క,ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట), జులై 17,ప్రభాతవార్త:** రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్‌గా నేరెళ్ల శారద బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు హైదరాబాద్ బుద్ద భవన్ లోని మహిలా కమీషన్ ప్రధాన కార్యాలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు ముఖ్య అతిధులుగా హాజరై నేరెళ్ల శారదను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఆమెకు శుభాకాంక్షలు తెలియ జేసిన వారిలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేం దర్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసికెళ్లాలకోరారు. కార్యక్రమంలోమంత్రులు, అభి మానులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బుధవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని పరామర్శిస్తున్న కేటీఆర్

# సుధీర్‌రెడ్డికి అస్వస్థత: పరామర్శించిన కెటిఆర్

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్', జూలై 17 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అస్వస్థకు గురయ్యారు. చికెన్ గున్యాతో బాధపడుతున్న సుధీర్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నాడనే సమాచారం తెలిసి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం ఆస్పత్రికి వెళ్లి సుధీర్ రెడ్డిని పరామర్శించారు. సుధీర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి కేటీఆర్ వైద్యులను అడిగి తెలుసు కున్నారు. చికిత్స పొందుతున్న సుధీర్‌రెడ్డిని ధైర్యంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. అదేవిధంగా సుధీర్‌రెడ్డి సతీమణి కమలతో ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసు కున్నారు. కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజక వర్గ ఇంచార్జ భూక్యా జాన్సన్‌నాయక్ ఆసుపత్రికి వచ్చారు.

## వీధి కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడు

# గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

## ముస్సిపల్ కార్యాలయం ముందు కుటుంబ సభ్యుల ఆందోళన

## బాలుడి కుటుంబాన్ని ఆదుకోవాలంటూ అఖిలపక్ష నాయకుల ధర్నా





మృతి చెందిన బాలుడు విహాన్ (ఫైల్), జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు

**జవహర్‌నగర్, జూలై17, ప్రభాతవార్త:** జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడని విహాన్ (18) నెలల బాలుడు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటనపై బాలుడి కుటుంబ సభ్యులు, అఖిలపక్ష నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి ప్రాంతానికి చెందిన భరత్, లక్ష్మిలకు విహాన్ (18నెలలు) తో పాటు ఇద్దరు కుమార్తె లతో కలసి బ్రతుకు దెరువుకు నిమిత్తం జవహ ర్‌నగర్‌కు వచ్చి జీవనం సాగిస్తున్నారు. మంగళవారం రాత్రి తండ్రి పని నిమిత్తం బటకు వెళ్ళగా, తల్లి మందుల షాపుకు వెళ్ళింది. అదే సమయంలో బాలుడు ఇంటి గేట్ దాటి బయటకు రాగా వీధి కుక్కలు బాలుడిపైకి దాడికి దిగి సమీపంలోని చెట్ల పొదలకు ఈడ్చుకుంటూ వెళ్ళాయి. స్థానికులు ఎవ్వరు గుర్తించకపోవడంతో జుట్టు ఊడిపోయి, ఉలుకు పలుకు లేకుండా పడిపోయాడు. అనంతరం బాలుడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తీసుకువెళ్ళగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు.

**ముస్సిపల్ కార్యాలయం వద్ద అఖిలపక్షం నాయకుల ఆందోళన:** అఖిలపక్ష నాయకులు బుధ వారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి బాలుడి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని కొద్ది రోజుల క్రితమే కమీషనర్ తాజ్ మోహన్ రెడ్డికి వినతి పత్రం అందించినప్పటికి ఎటువంటి స్పందన లేకపోవడంతో స్థానికులు మండిపడ్డారు. కాలనీలో విద్యుత్ కొరత తీవ్రంగా ఉందని దానిని వెంటనే పరిష్కరించాలని వారుడిమాండ్ చేసారు.

**సిఎం రేవంత్ రెడ్డి విచారం**

వీధికుక్కల దాడిలో బాలుడు మృతి చెందిన విషాధ ఘటన తనని కలచివేస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తంచేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకో వాలని, జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని అర్బన్ హెల్త్ సెంటర్లు, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో కుక్కల దాడ్డులకు తక్షణమే అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.

# సిఎం రేవంత్‌రెడ్డిని మెచ్చుకున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్, జూలై 17 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మెచ్చుకున్నారు. రైతులకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను స్వచ్ఛమైన తెలుగులో జారీ చేయడంపై వెంకయ్యనాయకుడు హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్ వేదికగా అభినందించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పోస్టుపై స్పందించిన రేవంత్‌రెడ్డి వెంకయ్యనాయుడికి హృదయపూర్వకగా ధన్య వాదాలు తెలిపారు. ప్రభుత్వం ఉత్తర్వులు తొలిసారి తెలుగులో జారీ చేయడం చాలా సంతోషకరం. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉత్వర్వులు సహా పరిపాలనకు సంబంధించిన అంశాలు తెలుగులో జారీ చేయాలని నేను ఎప్పటి నుంచో సూచిస్తూనే ఉన్నానన్నారు. తెలంగాణ ప్రభుత్వం తొలిసారిగా తెలుగులో, అందులోనూ రైతులకు సంబంధించిన రుణమాఫీ మార్గదర్శకాలపై తెలుగులో ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయం అన్నారు. ప్రజల కోసమే పరిపాలన అయినప్పుడు వారికి సులువుగా అర్థమయ్యే భాషలోనే ప్రభుత్వం ఉత్తర్వులు, పరిపాలనకు సంబంధించి ఇతర సమాచారం ఉండాలని నేను ఎప్పటి నుంచో చెబుతున్నానన్నారు. ప్రజల సౌలభ్యానికి ప్రాధాన్యతమిస్తూ తెలుగులో ఉత్తర్వులు జారీ చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావుకు ఈ ఉత్తర్వుల రూపకల్పనలో పాలుపంచుకున్న ఇతర అధికారులు, సిబ్బందికి అభినందనలు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇక నుంచి అన్ని ఉత్తర్వులను, సమాచారాన్ని పూర్తిగా తెలుగులోనే అందించాలని ఆకాంక్షిస్తున్నానని ఎక్స్‌లో పేర్కొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే సిఎం రేవంత్‌రెడ్డి ధ్యేయం

## 100 శాతం అక్షరాస్యత సాధిద్దాం

## మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు



నూతన పాఠశాలను ఎమ్మెల్యేలతో కలిసి ప్రారంభించిన మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు

**కడ్తాల్, జులై 17 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని, పోటీ పరీక్షలను వాయిదా వేస్తే నిరుద్యోగులకే నష్టమని ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో రూ 3.5 కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని రాష్ట్ర మంత్రుల శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, ఎంపి మల్లురవి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కస్తూర్బా గంధీ విద్యాలయాలను ప్రారంభించింది కాంగ్రెస్ హయాంలోనే అని గుర్తు చేసుకున్నారు. పది సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో గ్రూప్-1ను ప్రశాంతంగా నిర్వహించిన ప్రభుత్వం కాంగ్రెస్‌దేనని, నిరుద్యోగులు ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రణాళిక బద్ధంగా చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజక వర్గాన్ని విద్య, వైద్యరంగంలో అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు. కడ్తాల్ మండల పరిధిలో ఉన్న జమ్ములబావి తండాలో మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులతో కలసి చెంచు రైతులకు 26 మందికి బోరు మోటార్ పంపిణీ చేశారు. రుణమాఫీ ప్రక్రియను ఆగస్టు 15 వరకు పూర్తి చేస్తామని మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 వేలకోట్ల రైతుబంధు రుణాన్ని పూర్తి చేస్తామని అన్నారు. అంతకు ముందు వన మహోత్సవంలో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి మొక్కలను నాటారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో కడ్తాల్ పట్టణ కేంద్రంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పొల్యూషన్ కమిటి సభ్యులు బాలాజీసింగ్, సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, జిల్లా కలెక్టర్ శశాంక్, అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్, ఆర్డీఓ సూరజ్‌కుమార్, విద్యాధికారి సుశిందర్‌రావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రామేశ్వరిదేవి, ఎంఈఓ సర్దార్ నాయక్, తహసిల్దార్ ముంతాజ్‌బేగం పాఠశాల ప్రిన్సిపల్ అనిత, ఏటీడిఓ వెంకటయ్య, పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నరసింహ, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బడా కంపెనీల్లో పెట్టుబడుల పేరిట అమాయకులకు టోకరా

# సిసిఎస్‌కు చిక్కిన బడా కేటుగాడు

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** బడా కంపెనీల్లో పెట్టుబడులు పెడితే మంచి లాభాలు వచ్చేలా చేస్తామని చెబుతూ అమాయకులను టోకరా వేస్తూ కోట్లాది రూపాయలను దండుకుంటున్న ఓ చీటింగ్ ముఠాలో బడా కేటుగాడిని సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి చెక్‌బుక్కులతో పాటు సె ల్‌ఫోన్లు, డెబిట్ కార్డులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి కవిత మీడియాకు వెల్లడించారు. రాజస్తాన్‌లోని జైపూర్‌కు చెందిన యష్ దుడి (22), మోహిత్ గేట్, ఆదిత్య దయాల్‌లు ఒక ముఠాగా ఏర్పడి దేశ వ్యాప్తంగా అమాయకులను ఒక పథకం ప్రకారం ఎంచుకుని వారిని బడా కంపెనీల్లో వ్యాపా రాల కోసం పెట్టుబడులు పెట్టాలని నమ్మిస్తారు. తాము సూచించిన కంపెనీల్లో పెట్టుబడులు పెడితే మంచి లాభాలు వచ్చేలా చూస్తామని నమ్మిసారు. ఇందుకోసం ఈ ముగ్గురు నేరగాళ్లు ఒక వాట్సాప్ గ్రూప్‌ను ప్రారంభించి తమ మాయమాటలకు నమ్మిన వారిని అందులో వుండేలా చూస్తారు. అనంతరం వారి నుంచి మొదట ఐదు లక్షల రూపాయల వరకు పెట్టుబడులు తీసుకుని కొంతమేర లాభాలు అందిస్తారు. ఆ తరువాత 10 లక్షల వరకు తీసుకుని ఇంకొంత లాభాలు అందిస్తారు.

దీని తరువాత 50 లక్షల రూపాయల నుంచి కోటి రూపాయల వరకు తీసుకుని బిచాణా ఎత్తేస్తారు. ఇలా వీరిని నమ్మి హైదరాబాద్‌కు చెందిన వికాస్ అగర్వాల్ (43) మోసపో యాడు. ఇతగాడు కోటీ 23 లక్షల 14 వేల 500 రూపాయలను ఈ మోసగాళ్ల ముఠా సూచించినట్లు వారు చెప్పిన కంపెనీల బ్యాంకు ఖాతాలలో పెట్టుబడులుగా పెట్టి నిండా మునిగాడు. వాస్తవానికి ఈ మోసగాళ్లకు ఎలాంటి కంపెనీలు తెలియవు. ఈ ముగ్గురితో వారికి తెలిసిన కొందరి బ్యాంకు ఖాతాలను అమాయకులకు వీరు ఇస్తుంటారు.

ఈ ఖాతాలన్నీ కంపెనీల పేరిట కరెంట్ ఖాతాలుగా వుంటాయి. కాగా హైదరాబాద్ వ్యాపారి వికాస్‌అ అగర్వాల్ తాను మోసపోయిన వైనంపై సైబర్ క్రైం పోలీసు లకు ఫిర్యాదు చేయగా దీనిపై విచారించిన పోలీ సులు లోతుగా విచారించగా రాజస్తాన్‌కు చెందిన మోసగాళ్ల భాగోతం రట్టయ్యింది. ఈ కేసులో యష్ దుడి అరెస్టవగా అతని వద్ద నుంచి మూడు బ్యాంకుల చెక్ బుక్కులు, నాలుగు డెబిట్ కార్డు లు, మూడు సెల్‌ఫోన్లు జప్తు చేశారు. మిగతా నిందితులు పారిపోగా వారి కోసం గాలిస్తున్నారు.

# కొనసాగుతున్న రాధాకిషన్ రావు కస్టడీ విచారణ

## క్రియా హెల్త్ కేర్ షేర్ల బదలాయింపు కేసు

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా వున్న హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావును క్రియా హెల్త్ కేర్ కం పెనీ షేర్ల బదలాయింపు కేసులో జూబ్లీహిల్స్ పోలీసులు విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చిన తరువాత రాధాకిషన్ రావు అరెస్టవడం తెలిసిందే. దీని తరువాత క్రియా హెల్త్ కేర్ కంపెనీ ఎండి చెన్నుపాటి వేణుమాధవ్ పోలీసులను ఆశ్రయంచి రాధాకిషన్ రావు టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వున్న సమయంలో తన కం పెనీకి చెందిన కోటి రూపాయల షేర్లను తన కంపెనీ మాజీ డైరక్టర్లు చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలాజీలపై బలవంతంగా బదలాయించారని ఫిర్యాదు చేయడం విదితమే. రాధాకిషన్ రావు టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వున్న సమయంలో తనను టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి పిలిపించి షేర్ల బదలాయింపును బలవంతంగా చే యించారని వేణుమాధవ్ తన ఫిర్యాదులో తెలిపారు. ఈ సమయలో నాటి టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ గట్టు మల్లు, ఎస్ఐ మల్లిఖార్జున్ కూడా వున్నారని బాధితుడు తెలిపాడు. దీనిపై జూబ్లీహిల్స్ పోలీసులు రాధాకిషన్ రావు సహా గట్టు మల్లు, మల్లిఖార్జున్‌తో పాటు కంపెనీ మాజీ డైరక్టర్లు చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలా జీలపై కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసు నమోదు కాకముందే కంపెనీ మాజీ డైరక్టర్లు చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలాజీలు విదేశాలకు పారిపోగా వారి కోసం లుకవుట్ నోటీసులు జారీ చేశారు. అయితే ఈ కేసు నమోదైన సమయంలో రాధాకిషన్ రావు ఫోన్ ట్యాపింగ్ కేసులో చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్నారు. అయినప్పటికీ ఆయనను ఈ కేసులో జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కాగా ఈ కేసులో మరిన్ని వివరాలను సేకరించేందుకుగా నూ రాధాకిషన్ రావును ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని జూబ్లీహిల్స్ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా కోర్టు మాత్రం రెండున్నర రోజులు మాత్రమే అనుమతిచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు మంగళవారం మధ్యాహ్నం రాధాకిషన్ రావును జూబ్లీహిల్స్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. బుధవారం నాడు కూడా ఈ విచారణ సాగింది. గురువారం సాయంత్రం వరకు రాధాకిషన్ రావును క్రియా హెల్త్ కంపెనీ షేర్ల బదలాయింపు కేసుపై విచారించనున్నారు. అనంతరం ఆయనను తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించనున్నారు.

# పూజారులను బదలీ చేయొద్దు

## బ్రాహ్మణ పరిషత్‌కు నిధులను కేటాయించండి

## మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, జూలై 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దేవాలయాల్లో పూజారులను బదిలీ చేయవద్దని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బదిలీ చర్యలను ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఇంత వరకు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు ప్రభుత్వం నిధులు కేటాయించలేదన్నారు. స్వయంభూదే వాల యాలతో పాటు ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన దేవాలయాల్లో పూజారులను బదిలీ చేయడం తగదన్నారు. దేవాలయాల్లో పూజారులను మార్చే విషయంలో ప్రభుత్వానికి కోర్టు మొట్టి కాయ వేసిందన్నారు. దేవాలయాల్లో తలదూ ర్చుకు మిత్రమా అంటూ సిఎం రేవంత్‌రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. వేదపండితులు, బ్రాహ్మణులతో జీవితాలతో చెలగాటం ఆడవద్దని హితవు పలికారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నిధుల విషయంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే బిజెపి కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామన్నారు.

## ఎస్‌బిఐ ఆధ్వర్యంలో సైక్లోథాన్

# ప్రారంభించిన ఎస్‌బి సర్కిల్ సిజిఎం రాజేశ్

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** సుస్థిరత చొరవ చర్యలను ప్రోత్సహించేందుకుగాను ఎస్‌బిఐ ఆధ్వర్యంలో సైక్లోథాన్ నిర్వహించింది. ఇటీవల ఎస్‌బిఐలో చేరిన యువ అధికారుల్లో సుస్థిరత, సంస్కృతిని పెంపెందించేందుకు హైదరాబాద్ సర్కిరల్ పెడల్ ఫర్ ది ప్లానెట్ థీమ్‌తో ఈ సైక్లోథాన్ కార్యాచరణను చేపట్టింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో బుధవారం ఈ సైక్లోథాన్ కార్యక్రమాన్ని ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, విద్య, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి రంగాల్లో సుస్థిరత దిశగా భారత్ చేస్తున్న ప్రయాణంలో ఎస్‌బిఐ ఉద్యోగులు ఎల్లప్పుడూ తోడుగా ఉండేందుకు గర్వపడుతున్నామన్నారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని పెంపొందించడంలో కృషి చేస్తున్నామని చెప్పారు. 2055 నాటికి నికర శూన్య ఉద్గారాల మార్గంతో వాతావరణ దిశగా భారత్‌ను నడిపించాలనేదే బ్యాంకు ఆకాంక్షగా తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల దిశగా గ్రీన్ ఇనీషియేటివ్‌లో భాగంగా దేశీయ స్థూల అడ్వాన్సలలో 7.5 శాతం గ్రీన్ అడ్వాన్స్‌లుగా ఉండేలా చేయడమే తమ బ్యాంక్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తమ బ్యాంక్ హౌసింగ్ లోన్ ప్రాజెక్టులో భాగంగా రూఫ్‌టాప్ సోలార్ ఫొటోవోల్టాయిక్ సిస్టమ్‌లకు ఫైనాన్సింగ్ చేయడంపై దృష్టిసారిస్తోందని తెలిపారు. ఇందుకు 25 శాతం వడ్డీ రేటు రాయితీని ఇస్తోందని చెప్పారు. అలాగే బ్యాంక్ గ్రీన్ కార్ లోన్, సోలర్, బయో ఫ్యూయల్ ప్రాజెక్టులు, కంప్రెస్ట్ బయోగ్యాస్ వంటి వాటిని ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ మేనేజర్లు ప్రకాష్ చంద్ర బారోర్, రవికుమార్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం సైక్లోథాన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్ కుమార్



# ఆగస్టు 6న రవీంద్ర భారతిలో గద్దర్ ప్రథమ వర్థంతి సభ

**హైదరాబాద్,జూలై 17,ప్రభాతవార్త:** ఆగస్టు 6న రవీంద్రభారతిలో గద్దర్ మొదటి వర్థంతి సభను నిర్వహించనున్నట్లు ఆయన కుమారుడు గద్దర్ ఫౌండేషన్ చైర్మన్ సూర్యకిరణ్ తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 6న రవీంద్రభ్భారతిలో జరిగే ఈకార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు, వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రజాకవులు, సంఘాల నాయకులతో పాటు యావత్ భారత దేశంలో గద్దర్‌తో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరినీ అహ్వానిస్తున్నామన్నారు. కావున గద్దర్ వర్థంతికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్యనాయక్, గాదె ఇన్నయ్య, ఏపూరి సోమన్న, పాశం యాదగిరి, పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐడీఎఫ్‌సితో ఎల్ఐసీ టైఅప్

**హైదరాబాద్, జూలై17, ప్రభాతవార్త:** ప్రైవేటు రంగంలోని ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ (ఐడిఎఫ్‌సి) ఫస్ట్ బ్యాంక్‌తో ఎల్ఐసీ టైఅప్ చేసుకుంది. 2047 నాటికి అందరికీ జీవిత బీమా కవరేజిని అందించేందుకుగాను ఐడిఎఫ్‌సితో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. తద్వారా కోటి రూపాయల కంటే ఎక్కువ మంది పాలసీదారుల సేవలను సులభతరం కానుంది. ఈ బ్యాంకు ద్వారా ఎల్ఐసీ పాలసీలను కొనుగోలు చేయడం, డిజిటల్ ఆన్ బోర్డింగ్ ప్రయాణం ఇప్పటికే ప్రారంభమైంది. వినియోగదారులు ఎల్ఐసీ పాలసీలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే వీలుంటుంది. బ్యాంక్ వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా 95 శాతం కంటే ఎక్కువ లావాదేవీలు నిర్వహించే వీలుంటుంది. అలాగే సాంకేతిక పరిజ్ఞానం కలిగిన బ్యాంక్ ద్వారా పాలసీదారులకు ఎండ్ టు ఎండ్ కలిగిన సేవలను అందించనుంది. ఎల్ఐసీ యొక్క 3,600 కంటే ఎక్కువ శాఖలు, శాటిలైట్ కార్యాలయల విస్తారమైన నెట్ వర్క్‌తో పాటు, తాజాగా ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్‌కు ఉన్న 1,000కి పైగా బ్రాంచ్‌ల ద్వారా దేశ వ్యాప్తంగా జీవిత బీమా వ్యాప్తిని సుభతరం చేయబడు తుందని ఎల్ఐసీ విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

# మళ్లీ పెరిగిన టమాట ధర

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** టమా టా ధరలు మార్కెట్‌లో మళ్లీ పెరుగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో టమాటా ధర మళ్లీ పరుగులు పెడుతోంది. తగ్గినట్లే తగ్గి తిరిగి పుంజుకున్న టమాట రేటు హైదరాబాద్ రైతు బజార్లలలోనే కిలో 50 రూపాయలు దాటింది. ఇక బయట మార్కెట్‌లో 60 రూపాయలకు పైగా అమ్ముతున్నారు వారం క్రితం కిలో 9 రూపాయల నుండి 10 రూపాయలకు విక్రయించిన ధరలు ఇప్పుడు దాదాపు ఐదు రెట్లు దాటిపోయింది. ఇక ఢిల్లీ, ముంబై తదితర నగరాల్లో అయితే కిలో టమాట 90రూపాయల మేర రేటుపలుకుతోంది. పంట సమయంలో వర్షాలు లేక, పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు ఇలా పంట దిగుబడి చేతికందడం లేదని రైతులు చెబుతున్నారు. దీని ఫలితమే టమాటా ధరలు పెరగడానికి కారణమైందని అధికారులు అంటున్నారు.




# గాంధీభవన్‌లో ఘనంగా ఏకలవ్య జయంతి

**హైదరాబాద్, జూలై 17,ప్రభాతవార్త:** మహాభారత పురుషుడు ఏకలవ్య జయంతి ఉత్సవ పండుగ తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రకార్యాలయం గాంధీభవన్‌లో ఘనంగా బుధవారం జరిపారు. జాతీయ ఏకలవ్య సంఘం అధ్యక్షుడు రాయపురం సాంబయ్య, ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి గిరిజన సహకార కార్పొరేషన్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్ ముఖ్య అతిథిగా హాజరై నారు. ఏకలవ్య చిత్రపటంకు పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టి ఆయనగొప్ప పోరాట యుద్ధ నైపుణ్యంను ప్రశంసించారు. కాంగ్రెస్ నాయకులు కేసారపు చిన్న ఎల్లయ్య, మానుపాటి వినోద్, మేడశ్రీను, శ్రావన్ ఎన్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉషాకిరణ్, రాయపురం సమ్మయ్య, సంపత్‌కట్టా, పాపయ్య, కేతిరి ఉపేందర్, పులిచేరివెంకటేశు, అంగిడి జంపయ్య, ప్రొఫేసర్ అర్జునరావు, దేవరాయసురేష్ మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు హాజరైనారు.

# నైనీ నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ

## డిప్యూటీ సీఎం విక్రమార్క



**హైదరాబాద్,జూలై17,ప్రభాతవార్త:** ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్‌తో నిర్వాసిత బాధితులకు మెరుగైన పునరావాసం, పరిహారం (ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ) అందించాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. అంతే కాకుండా సంబంధిత గ్రామాల్లో సీఎస్ఆర్ పనులు, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. హైదరాబాద్‌లో బుధవారం సమీక్షా సమావేశంల మాట్లాడుతూ మరో నాలుగు నెలలోలన నైనీ గనుల నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలని చెప్పారు. ఇందుకు అనుగుణంగా బొగ్గు బ్లాక్‌కు సంబంధించి మిగిలిన పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. స్థానికుల సంక్షేమంతో పాటు, ప్రభుత్వ, సింగరేణి ప్రతిష్టను పెంచేలా మైనింగ్ చేపట్టాలన్నారు. అటవీ భూముల బదలాయింపు ప్రక్రియ త్వరితగతని పూర్తి అయ్యేలా ఒడిశా ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సూచించారు. ఇందు కోసం ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేయాలన్నారు. అలాగే నిర్వాసిత గ్రామాల్లో కార్పొరేట్ సామజిక బాధ్యతా కార్యక్రమాలు చేపట్టేలా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని తెలిపారు. రోడ్ల విస్తరణ తదితర పనులు చేపట్టి వాటిని సకాలంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. అలాగే హై టెన్షన్ విద్యుత్ లైన్‌ను వెంటనే నిర్మించే విధంగా విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. రోజువారీ నిర్దేశించిన పనుల ప్రగతిపై సమీక్షలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఇంధన కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండి బలరాం తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వేళ సూర్యాపేట జిల్లాలో విషాదం

# ఈతకు వెళ్లి ముగ్గురు మృతి

### బొప్పారంలో అలముకున్న విషాద ఛాయలు



**ప్రభాతవార్త, సూర్యాపేట:** క్రషర్ మిల్లు కోసం తవ్విన క్వారీ గుంత. అందులో నీళ్లు ఉన్నాయి. ఈతకు వెళ్లి ముగ్గురు మృత్యువాత పడిన సంఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ ఎస్ మండలం బొప్పారం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. మొహరం, తొలి ఏకాదశి పండుగల రోజున జరిగిన సంఘటన చూసిన, విన్నవారికి కంటతడి పెట్టించింది. మృతుల కుటుం బాల్లో తీరని బాధ. చుట్టపు చూపుకు వెళ్లి మృత్యువాత పడతారని ఊహించలేదని మృతుల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. జరిగిన సంఘటన తెలియగానే గ్రామస్తులంతా సంఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించారు. వారి బాధ వర్ణనాతీతం. పండుగ వేళ మృత్యువాత పడడంతో దు:ఖాన్ని ఆపుకోలేకపోయారు. మృతులు హైదరాబాదు నుంచి బంధువుల ఇంటికి వచ్చారు. బంధువుల ఇంట్లో శుభకార్యం ఉండడంతో హైదరాబాద్ నుంచి వచ్చినవారు బొప్పారంలో క్రషర్ గుంతలో ఈతకు వెళ్లారు. ముందుగా ఉశాంక(12) మరో బాలుడు నీళ్లలోకి దిగారు. ఈత రాకపోవడంతో వారు మునిగిపోతున్న క్రమంలో కాపాడేందుకు తండ్రి రాజు(45), తిప్పారెడ్డి శ్రీపాల్ రెడ్డి(44) ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో రాజు, శ్రీపాల్ రెడ్డి, ఉశాంకలకు ఈత రాకపోవడంతో నీరున్న గుంతలో పడి మృత్యువాత పడ్డట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా ఖమ్మం జిల్లా జూపాడు గ్రామానికి చెందిన తిప్పఆరెడ్డి శ్రీపాల్ రెడ్డి, అతని స్నేహితులైన చావలి రాజు కుటుంబంతో కలిసి మంగళవారం నెమ్మికల్ పుట్టినరోజు ఫంక్షన్‌కు వచ్చారు. అనంతరం శ్రీపాల్ రెడ్డి తన అత్త గ్రామమైన బొప్పారం వెళ్లి అక్కడ ఉన్నారు. బుధవారం ఉదయం శ్రీపాల్ రెడ్డి, అతని కుమారుడు చేతన్ రెడ్డి, బంధువు వర్షితతో పాటు రాజు అతని ఇద్దరు కూతర్లు ఉశాంక, రిషిక అంతా కలిసి చెరువు వద్దకు వెళుతున్నట్లు చెప్పి ఉపయోగంలో లేని క్వారీ గుంత వద్దకు వెళ్లి ఈత కొడదామని అందులోకి దిగారు. ఉశాంక ఈత కొట్టేందుకు వెళ్లి మునిగి పోతుండగా కాపాడేందుకు వెళ్లిన శ్రీపాల్ రెడ్డి, రాజు కూడా నీళ్లలో మునిగి చనిపోయారు. జరిగిన సంఘటనను గ్రామస్తులకు తెలియపరచడంతో ఒకసారిగా గ్రామస్తులు, మృతుల బంధువులు అక్కడికి చేరుకున్నారు. మృతుడు శ్రీపాల్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మృతుడు చావలి రాజు వృత్తి రీత్యా సాఫ్ట్వేర్ ఇంజనీర్, కుటుంబంతో హైదరాబాదులో ఉంటున్నారు. పండుగ వేళ జరిగిన సంఘటన తలుచుకొని ప్రతి ఒక్కరు తీవ్ర బాధను వ్యక్తం చేశారు.

## సైబర్ నేరగాళ్లపై క్రైం పోలీసుల పంజా

# నాలుగు నేరాలలో రూ.28 లక్షల నగదు జప్తు

హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త: సైబర్ నేరగాళ్లు అమాయకులరు ఏమారుస్తూ వారి ఖాతాల నుంచి లక్షలాది రూపాయలను నిమిషాల వ్యవధిలో కాజేస్తుండడం తెలిసిందే. ఇదే సమయంలో బాధితులు వెంటనే సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసిన పక్షంలో వారి నగదును వీలైతే పూర్తిగా, అలా కాకుంటే ఎంత వీలైతే అంత నేరగాళ్ల ఖాతాల నుంచి జప్తు చేస్తున్నారు పోలీసులు. జంట నగనాలలో గడచిన మూడు రోజుల వ్యవధిలో నాలుగు ఘటనల్లో సైబర్ నేరగాళ్లు 37 లక్షల 32 రూపా యలకు పైగా అమాయకుల ఖాతాల నుంచి కొట్టేస్తే సైబర్ క్రైం పోలీసులు ఫిర్యాదు అందిన వెంటనే రంగంలో దిగి 28 లక్షల ఏడు వేల 85 రూపాయలను జప్తు చే శారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి కవిత బుధవారం మీడియాకు వెల్లడించారు. ఇందులో మొదటి ఘటన ఈ నెల 16వ తేదీన జరిగింది. ఈ ఘటనలో బాధితుడు రెండు లక్షల రూపాయలు పోగొట్టుకోగా వెంటనే సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇక్కడ డ్యూటీలో వున్న అధికారులు వెంటనే రంగం లో దిగి ఎన్‌సిఆర్‌పి పోర్టల్ ద్వారా బాధితుడి నగదు ఎక్కడికి వెళ్లిందనేది తెలుసు కుని వెంటనే లక్షా 75 వేల రూపాయల నగదు నేరగాడి ఖాతా నుంచి వెళ్లకుండా జప్తు చేశారు. రెండవ ఘటన ఈ నెల 16వ తేదీన జరిగింది. ఈ ఘటనలో బాధితుడు ఐదు లక్షల రూపాయలు పోగొట్టుకోగా వెంటనే సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యా దు చేశాడు. ఇక్కడ డ్యూటీలో వున్న అధికారులు వెంటనే రంగంలో దిగి ఎన్‌సిఆర్‌పి పోర్టల్ ద్వారా బాధితుడి నగదు ఎక్కడికి వెళ్లిందనేది తెలుసు కుని వెంటనే నాలు గు లక్షల 73 వేల రూపాయల నగదు నేరగాడి ఖాతా నుంచి వెళ్లకుండా జప్తు చేశారు. మూడవ ఘటన ఈ నెల 16వ తేదీన జరిగింది. ఈ ఘటనలో బాధితుడు 20 లక్షల 8900 రూపాయలు పోగొట్టుకోగా వెంటనే సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇక్కడ డ్యూటీలో వున్న అధికారులు వెంటనే రంగంలో దిగి ఎన్‌సిఆర్‌పి పోర్టల్ ద్వారా బాధితుడి నగదు ఎక్కడికి వెళ్లిందనేది తెలుసుకుని మొత్తం నగదు నేరగాడి ఖాతా నుంచి వెళ్లకుండా జప్తు చేశారు. కాగా నాలుగవ ఘటన ఈ నెల 15వ తేదీన జరిగింది. ఈ ఘటనలో బాధితుడు తొమ్మిది లక్షల 40 వేల రూపాయలు పోగొట్టుకోగా వెంటనే సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇక్కడ డ్యూటీలో వున్న అధికారులు వెంటనే రంగంలో దిగి ఎన్‌సిఆర్‌పి పోర్టల్ ద్వారా బాధితుడి నగదు ఎక్కడికి వెళ్లిందనేది తెలుసు కుని వెంటనే లక్షా 50 వేల రూపాయల నగదు నేరగాడి ఖాతా నుంచి వెళ్లకుండా జప్తు చేశారు. మొత్తం నాలుగు ఘటనలో సైబర్ నేరగాళ్లు 37 లక్షల 32 వేల 900 రూపాయల నగదును కాజేస్తే సైబర్ క్రైం పోలీ సులు ఫిర్యాదు అందిన వెంట నే రంగంలో దిగి నేరగాళ్ల ఖాతాలలో వున్న 28 లక్షల ఏడువేల 85 రూపాయలను జప్తు చేశారు.

# తెలంగాణకే నృత్యమణిహారం కాకతీయం

### రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు

### యుద్ధవిన్యాసాలతో గగుర్పొడిచిన డా.పద్మజారెడ్డి నృత్యరూపకం




గ్రంథాన్ని అవిష్కరిస్తున్న మంత్రి కృష్ణారావు, శ్రీనివాస్, జి.శ్రీనివాస్‌రెడ్డి తదితర అతిథులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 17 ప్రభాతవార్త :** కాకతీయుల చరిత్రనాటి జానపద సంప్రదాయ కళలను కళ్లకుకట్టుతూ రుద్రమదేవి పరాక్రమం, యుద్ధసన్నద్ధ ప్రేరణ పేరిణితోపాటు భ్రమరి, కందుకం, లాస్యాంగం, గొండుక, చరణ, కోలాటం, శివప్రియం తదితర ప్రాచీన నృత్యాల సమ్మేళనంతో రమణీయ రసజ్ఞ మనోహర కాకతీయం తెలంగాణకే నృత్యమణిహారమని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, యువజన సర్వీసుల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అభివర్ణించారు. ఇందులో తెలంగాణ కళావైభవం కనిపిస్తుందని, కాకతీయం దేశంలోని అన్నిరాష్ట్రాలతోపాటు విదేశాల్లో ప్రదర్శించేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి భరోసానిచ్చారు. కాకతీయం నృత్యాన్ని తెలంగాణ నృత్యంగా గుర్తింపు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అనంతరం ప్రధానపాత్రధారి, నృత్యరూపక సూత్రధారి డా. పద్మజారెడ్డిని మంత్రి జూపల్లి, ఓఎస్డీ వేముల శ్రీనివాస్, డా. మహ్మద్‌రఫీ, జి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులతో కలిసి ఘనంగా సత్కరించి, సహ నృత్యకారిణులను ఎంతగానో అభినందిం చారు. అనంతరం డా. పద్మజారెడ్డి సిలబస్‌గా రూపొందించిన కాకతీయం గ్రంథాన్ని జూపల్లి కృష్ణారావు అవిష్కరించారు. పద్మశ్రీ డా. పద్మజారెడ్డి ప్రధానపాత్ర రుద్రమదేవిగా ఒకవైపు ధైర్య సాహస యుద్ధవిన్యాసాలతో గగుర్గొల్పగా మరో వైపు నవరసభరిత కూచిపూడి నృత్య కవళికలతో కాకతీయుల చరిత్రను కళ్లకుకట్టుతూ మంత్రముగ్ధులను చేసింది.

డా. పప్పు వేణుగోపా ల రావు రచన, పద్మశ్రీ డా. ఎల్లా వెంకటేశ్వర్లు సంగీతం, ఐ.బి.రేణుకా ప్రసాద్ నట్టువాంగం, బి.గణేష్‌రావు మృదంగం, జ్ఞానప్రసూన నరేష్ గాత్రం, అనిల్‌కుమార్ వయోలిన్, ఉమా వెంక టేశ్వర్లు వేణువులతో అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు.



# సిఎం రేవంత్,డిప్యూటీ సిఎం భట్టిని కలిసిన కాలిఫోర్నియా ఎకనమిక్స్ ప్రొఫెసర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై17:** కాలిఫోర్నియా విశ్వవిద్యాలయ టాటా ఛాన్స్ లర్స్ ఆఫ్‌ఎకనామిక్స్ ప్రొఫెసర్ మురళీధరన్ హైదరాబాద్‌కు వచ్చారు. ఈసందర్భంగా జూబ్లీ హిల్స్ నివాసంలో సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిశారు.

# ఇది ప్రజా అసెంబ్లీ.. గేట్లు వేయకండి..

### ఎపి స్పీకర్ అయ్యన్నపాత్రుడు

### అసెంబ్లీ గేట్-2 పునరుద్ధరణ

**అమరావతి, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి రైతులు తమకు జరిగిన అన్యాయానికి ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు, ఆందోళనలు చేస్తున్న సమయంలో అప్పటి సిఎం వైఎస్సార్సీ సిఎం జగన్‌రెడ్డి గేట్–2ను మూసివేయించి గోడను కట్టించారు. కాగా , ఇపుడు అసెంబ్లీ నూతన స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆ గేటును బుధవారం తిరిగి తెలిపించారు.ప్రజలు తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించటం ప్రభుత్వ కనీస బాధ్యత అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్య నిలయమైన శాసన సభ గేట్లు తెరిచే ఉంచాలన్నారు. రాష్ట్రంలో ఇపుడున్నది ప్రజాస్వామ్య ప్రభుత్వమని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వమని అన్నారు. ఇది ప్రజా అసెంబ్లీ అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.



గత ప్రభుత్వంలో గేట్-2 నుంచి ఎవరూ రాకుండా కట్టిన అడ్డుగోడను తొలగించి, గేటును తెరిపించిన చిత్రం



## డిప్యూటి సిఎంలకు తృటిలో తప్పిన ప్రమాదం

**ముంబయి,జులై 17:** మహారాష్ట్ర ఉప ముఖ్య మంత్రులు అజిత్‌పవార్, దేవేంద్రఫడ్నవిస్ ఇద్దరూ కూడా తృటిలో పెనుప్రమాదంనుంచి తప్పించుకోగలిగారు. ఓ కార్యక్రమం కోసం గడ్చిరోలి వెళుతుండగా ప్రతికూల వాతావరణంతో వారున్న హెలికాప్టర్ దారి తప్పింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో హెలి కాప్టర్ సురక్షితంగా ల్యాండ్ అయింది. పలు ప్రాజెక్టులు శంకుస్థాపనచేసేందుకు రాష్ట్ర డి ప్యూటి సిఎంలు అజిత్‌పవార్, దేవేంద్రఫడ్న విస్‌తో పాటు పరిశ్రమల శాఖమంత్రి ఉదయ్ సామంత్ హెలి కాప్టర్‌లో నాగ్‌పూర్‌నుంచి గడ్చిరోలి బయలుదేరారు. టేకాఫ్ అయిన కొద్దిసే పటికే ప్రతికూల వాతావరణంఏర్పడింది. దీనితో హెలికాప్టర్ దారి తప్పింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించి హెలికాప్టర్‌ను సురక్షితంగా ల్యాండ్ చేయడంతో పెనుప్రమాదం తప్పింది. ఆ సమయంలో ఆందోళన చెందినట్లు అజిత్‌పవార్ తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా తొలి ఏకాదశి పండుగ

### కిక్కిరిసిపోయిన దేవాలయాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై17:** తొలి ఏకాదశి పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా పలు దేవాలయాలు కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు గుళ్లబాట పట్టారు. మహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన రోజుగా తొలి ఏకాదశి అనాదిగా ప్రాచుర్యంలో ఉండటంతో వైష్ణ దేవాలయాలు తెల్లవారు జాము నుంచి భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. భక్తులు ఉపవాస దీక్షతో తాము తీసుకొచ్చిన నైవేద్యాలను స్వామివారికి అర్పించి మొక్కలు తీర్చుకున్నారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆషాడంలో వచ్చే ఏకాదశిని తెలంగాణ ప్రజలందరూ ఏడాదిలో వచ్చే పండుగలకు ఇదే మొదటి పండుగగా జరుపుకుంటారని ముఖ్యమంత్రి అన్నారు. తొలి ఏకాదశి రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు,సకల శుభాలు కలిగించాలని ప్రార్థించారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.రెండు లక్షల రైతుల రుణ మాఫీకి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రైతు కుటుంబాలన్నీ రుణ విముక్తి పొందాలని, ఏకాదశి పండుగను ప్రతి ఇంటా ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామివారికి ఘనంగా లక్ష పుష్పార్చన నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు అర్చకులు ఏకాదశి విశిష్టతను తెలియజేశారు.వేములవాడ రాజరాజేశ్వరి స్వామి ఆలయంలో తొలి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచి అర్చకులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. అఖండ భజన కార్యక్రమాన్ని చేపట్టారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. తొలి ఏకాదశిని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని శ్రీబాలాజీ ఆలయం,విఠలేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా తొలి ఏకాదశి దక్షిణాయన పర్వకాలం సందర్భంగా మంథని పట్టణంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు కుటుంబంతో కలిసి గోదావరిలో స్నానాలు ఆచరించారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా పిల్లాపాపలతో కలిసి భక్తులు గోదావరి నది తీరానికి చేరుకున్నారు. పట్టణంలోని శ్రీగౌతమేశ్వర,శ్రీభిక్షేశ్వర ఓంకారేశ్వర దేవాలయాల్లో భక్తులు తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.

## ఉస్మానియాలో విజవంతంగా కాలేయ మార్పిడి చికిత్స

### తల్లి కాలేయాన్ని కుమారునికి అమర్చిన వైద్యులు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై17:** రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యుత్తమ ఆరోగ్య సేవలు అందుతున్నాయి. ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో ఇప్పటికే 8మంది చిన్నారులతో పాటు 30 మంది కాలేయ మార్పిడి చికిత్సలు విజయవంతంగా పూర్తి చేశారు. తాజాగా మరో చిన్నారికి కాలేయ మార్పిడి చికిత్స విజయవంతమైంది. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం కొండవనమాల గ్రామానికి చెందిన మోదుగు గుణశేఖర్,అమల దంపతుల కుమారుడు మాస్టర్ చోహన్ ఆదిత్య(3 సంవత్సరాలు) పుట్టుకతోనే పిత్తాశయ ధమని, కాలేయ సమ స్యతో బాధపడుతున్నాడు. చోహన్ ఆదిత్యను పరిశీలించిన ఉస్మానియా వైద్యులు మధుసూదన్ నేతృత్వంలోని సర్జికల్ గ్రాస్ట్రో ఎంటరాలజి, కాలేయ మార్పిడి బృందం ఈనెల మూడో తేదిన ఆదిత్యకు ఉస్మానియా ఆసుపత్రిలో కాలేయ మార్పిడి చికిత్సను విజయ వంతంగా పూర్తి చేసింది. చోహన్ ఆదిత్య మాతృ మూర్తి అమల కాలేయాన్ని తన కుమారునికి దానం చేయడంతో కొంత బాగాన్ని తీసుకుని బాలునికి అమర్చారు. ప్రస్తుతం తల్లీకుమారుడు క్షేమంగా ఉన్నారు. వారిని మంగళవారం ఆసు పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా ఆసుపత్రి వైద్యులను సిఎం రేవంత్‌రెడ్డి అభినందించారు.

# ఎపిలో మూడు చోట్ల కొత్త ఎయిర్‌పోర్టులు

### రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరి



**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోను,రాష్ట్రంలో ఎన్డీఏ అధికారంలో ఉండటంతో ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, లోక్‌సభ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఈ మేరకు ఆమె ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. చిత్తూరు జిల్లా కుప్పం, శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా దగదర్తి, శ్రీకాకుళం జిల్లా మూలపేటలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయగలుగుతున్నామన్నారు. అభివృద్ధి, కనెక్టివిటీ పెంపుతో పాటు ఆర్థిక పురోగతికి కూడా ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో భోగాపురం వి మానాశ్రయ పనుల్లో వేగం పెరిగింది. ఎన్నికల ప్రణాళికలో కూటమి పొందుపరిచిన ప్రతి హామీని అమలు చేస్తోందన్నారు. ఎక్కడా అవినీతికి తావులేకుండా కేంద్రంలోను, రాష్ట్రం లోను ఎన్డీఏ ప్రభుత్వ పాలన ప్రజా సంక్షేమ దిశలో సాగుతుం దన్నారు.

ప్రధాని మాత్రమే దేశాన్ని ప్రపంచంలో అగ్రదేశంగా నిలపగల రన్నారు. భారత్ ఇప్పటికే అగ్రరాజ్యాలు సరసన భారత్ నిలిచిందన్నారు.

# నటుడు ఆర్. నారాయణమూర్తికి అస్వస్థత

### నిమ్స్‌లో చేర్పించిన కుటుంబ సభ్యులు

### ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపిన వైద్యులు



**హైదరాబాద్ (పంజాగుట్ట), జూలై 17 ప్రభాతవార్త:** ప్రముఖ నటుడు, దర్శక నిర్మాత ఆర్.నారాయణ మూర్తి గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఆయన ఆరోగ్యం స్వల్పంగా దెబ్బతినడంతో బుధవారం నిమ్స్‌కు తరలించినట్లు ఆయన సన్నిహితులు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు నిమ్స్ వర్గాలు ధృవీకరించాయి. ప్రస్తుతం ఆయనకు నిమ్స్ డైరెక్టర్ బీరప్ప నేతృత్వంలో వివిధ విభాగాల వైద్యులు చికిత్సను అందిస్తున్నారు. ఆయన ఆరోగ్యానికి ఎలాంటి ఢోకాలేదని త్వరగానే కోలుకునే అవకాశం ఉందని చికిత్స అందిస్తున్న వైద్యులు అంటున్నారు. నారాయణ మూర్తికి అస్వస్థత అని ప్రసార మాధ్యమాల్లో రావడంతో ఆయన ఆరోగ్యం గురించి ఆయన అభిమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యాహ్నం నుండి ఆయన అభిమానులు, సినీ నటులు నిమ్స్‌కు వచ్చినా ఎవరినీ లోనికి అనుమతించకపోవడంతో ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని తెలుసుకుని ఊపిరి పీల్చుకున్నారు.

# ఎస్సీ గురుకులాల్లో డిస్‌లొకేటెడ్ వివాదం

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఉద్యోగుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ వివాదాస్పదమవుతోంది. ప్రధానంగా బదిలీకి సంబంధంచి ఉద్యోగుల్లో డిస్ లొకేటెడ్ వివాదం నెలకొంది. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీ పరిధిలో పలు కేడర్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూనే, మరోపక్క బదిలీల ప్రక్రియను సొసైటీ అధికారులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బదిలీలు, పదోన్నతులక సంబంధించి అర్హత పొందిన ఉద్యోగుల జాబితాను ప్రకటించారు. జీఒ 317 అమలులో భాగంగా పలువురు ఉద్యోగులు వారు పని చేస్తునన పరిధిని డిస్ లొకేట్ చేస్తూ కొత్తగా జనోన్లు, మల్టీ జోన్లు కేటాయిస్తూ జాబితాను విడుదల చేయడంతో అసలు సమస్య ప్రారంభమైంది. డిస్ లొకేటెడ్ జాబితాలో ఉన్న ఉద్యోగులు తక్షణమే బదిలీల కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని, లేకుంటేఖాళీల లభ్యతను బట్టి పోస్టింగ్ ఇస్తామని స్పష్టం చేశారు. దీంతో డిస్ లొకేటెడ్ జాబితాలో ఉన్న ఉద్యోగులు సొసైటీ కార్యాలయానికి వచ్చి తమను ఈ లిస్ట్‌లో చేర్చ డంపై అభ్యంతరం వ్యక్తంచేయడంతో అక్కడ గందరగోళం నెలకొంది. ఇది సరికాదంటూ ఆందోళనకు దిగారు.

## ప్రయాణికుడి ప్రాణాలను కాపాడిన నారా భువనేశ్వరి



అస్వస్థతకు గురైన శశిధర్

**రేణిగుంట, జూలై 17 ప్రభాతవార్త:** హైదరాబాద్ నుంచి తిరుపతి వస్తున్న విమానంలో ఓ ప్రయాణికుడు తీవ్ర అస్వస్థతకు గురికాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి తక్షణం స్పందించి ఆయన ప్రాణాలను కాపాడి పలువురు మన్ననలను పొందిన సంఘటన బుధవారం జరిగింది. హైదరాబాద్ నుంచి తిరుపతి వస్తున్న విమానంలో శశిధర్ అనే ప్రయాణికుడు శ్వాస పీల్చుకోవడానికి ఇబ్బంది పడుతూ తీవ్రమైన అస్వస్థతకు గురయ్యారు. విమానంలో ప్రయాణిస్తున్న నారా భువనేశ్వరి పరిస్థితులను గమనించి సమాచారాన్ని సీఎం పేషికి తెలియజేశారు. సీఎంవో కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు విమానాశ్రయం అధికారులు వెంటనే విమానం వద్దకి వైద్యులతో అంబులెన్స్ తీసుకెళ్లారు.విమానం ల్యాండ్‌కాగానే అస్వ స్తతకు గురైన శశిధర్‌ను యుద్ధ ప్రాతిపదికన విమానం నుంచినేరుగా అంబులెన్స్‌లోకి దింపారు. అందులోని వైద్యులు ప్రాథమిక చికిత్సచేసి విమానాశ్రయంలో ఉన్న అమర ఆస్పత్రి అవుట్ పేషెంట్ సెంటర్‌లో చికిత్స అందించడంతో శశిధర్ కోలుకున్నాడు. భువనేశ్వరికి ధన్యవాదాలు తెలిపారు.

## గోదావరి వరదతో అన్నారం భూభౌతిక పరీక్షలు నిలిపివేత

**హైదరాబాద్, జూలై 17,ప్రభాతవార్త:** గోదావరి, ప్రాణహిత పరివాహక ప్రాంతాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షంకారణంగా గోదావరి నదిలో నీటి మట్టం పెరగడంతో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలోని అన్నారం సరస్వతి బ్యారేజిలో నిర్వహిస్తున్న భూభౌతిక పరిక్షలకు బుధవారం అంతరాయం కలిగింది. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో నిపుణులు పరీక్షలు నిలిపివేశారు. మేడిగడ్డవద్ద కూడా లక్ష్మీ బ్యారేజిలోకి వరద ఉధృతి క్రమంగా పెరుగుతోన్నది.గత రెండురోజులుగా కురుస్తున్న వర్షంతో ఎల్లంపల్లికి దిగువన ఉన్న గోదావరి ప్రాణహిత క్యాచ్‌మెంట్ ఏరియాలనుంచి వరదనీరు వచ్చిచేరుతోన్నది. మేడిగడ్డ వద్ద 50వేల క్యూసెక్కుల వరద వస్తున్నది బ్యారేజి 85గేట్లు ఎన్‌డిఎస్‌ఏ ఆదేశం మేరకు ఎత్తివుంచారు. గోదావరి ప్రాణహిత నీటి మట్టం 5.40 మీటర్లలోఉంది మానేరు నుంచి నాలుగువేల క్యూసెక్కుల వరద వస్తున్నది. బ్యారేజికి ఎగువ దిగువన 44జియోఫిజికల్,సెస్మిక్‌పరీక్షలు చేయాలని నిర్ణయించుకున్న నిపుణులు ఇప్పటికే 35 పూర్తి చేశారు.తొమ్మిదిపరీక్షలు జరుపుతున్న క్రమంలో వరద అంతరాయం కలిగించింది అని ఇంజనీర్లు తెలిపారు.

## మత్స్యశాఖలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### ఫిషరీస్ చైర్మన్ మెట్టుసాయికుమార్

**హైదరాబాద్, జూలై 17 ప్రభాతవార్త:** మత్స్య శాఖలో దళారీ వ్యవస్థకు చెక్ పెడతామని ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టుసాయికుమార్ అన్నారు. బుధవారం బంజారాహిల్స్‌లోని మత్స్య దర్శిని (ఫిష్ మార్కెటింగ్ కాంప్లెక్స్)లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ వినియోగదారులకు తక్కువ ధరలో ఉత్పత్తిని అందించాలన్నారు. దళారి వ్యవస్థతో ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు. అలాంటి వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహించలేదన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తూనే, ప్రజలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కొనుగోలు దారులకు అతి తక్కువ ధరలో నాణ్యమైన చేపలు, రొయ్యలు, పీతలు ఇవ్వాల్సిన బాధ్యత మత్స్యశాఖపై ఉందన్నారు. అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదల

**హైదరబాద్,జూలై 17,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువ నుంచి తాగునీటి అవసరాలకు కోసం ఆంధ్రప్రదేశ్‌కు నీటని బుధవారం విడుదల చేశారు. ఎన్ఎస్‌పి కుడికాలువ 5,7నెంబర్ గేట్లు రెండు తెరిచి రెండువేల క్యూసెక్‌ల నీటిని దిగువకు వదిలిపెట్టారు. రోజుకు 5500కూసెక్‌ల నీటిని తొమ్మిది రోజుల పాటు విడుదల చేస్తారు. 4.5టిఎంసిల నీటిని విడుదల చేయడానికి సోమవారం త్రిసభ్యకమిటీ సమ్మతి తెలిపింది.శ్రీశైలం నుంచి విద్యుత్ ఉత్పత్తిచేస్తూ నాగార్జునసాగర్‌కు నీటిని విడుదలచేస్తున్నారు. పల్నాడు గుంటూరు, ప్రకాశం, జిల్లాల తాగునీటి అవసరాలకోసం ఈనీటితో చెరువులు నింపనున్నట్లు సమాచారం. ఈ నీటిని వృధా చేయరాదని అధికారులు కోరుతున్నారు.

## కేజ్రీవాల్ బెయిల్‌పై తీర్పు రిజర్వుచేసిన ఢిల్లీ హైకోర్టు



**న్యూఢిల్లీ, జులై 17:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌ను విచారించిన ఢిల్లీ హైకోర్టు తన తీర్పును రిజర్వుచేసింది. బుధవారం ఈ కేసులో ఉభయ వాదనలు విన్న తర్వాత హైకోర్టు తన నిర్ణయాన్ని వెల్లడించాల్సి ఉంది. కేజ్రీవాల్ తరపున సీనియర్ న్యాయవాదులు అభిషేక్‌మను సింఘ్వి, విక్రమ్ చౌదరిలు వాదించగా సిబిఐ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ డిపిసింగ్ వాదనలు వినిపించారు. ఏదైమైనా తనను ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత ధర్మాసనం తీర్పును రిజర్వుచేసింది. రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై ఈనెల 29న హైకోర్టు విచారణ జరపాల్సి ఉంది. మద్యం కేసులో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్‌ను సిబిఐ జూన్ 26న అరెస్టుచేసింది. అదేనెల 20న ట్రయల్‌కోర్టు ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరుచేసింది. ఈడీ హైకోర్టును ఆశ్రయించడంతో బెయిల్‌ను పక్కనపెడుతూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. ఆ తర్వాత సిబిఐ ఆయన్ను జైలులోనే అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. జైల్లోనే ఉంచాలన్న ఉద్దేశంలోనే మద్యం విధానం కేసులో సీబీఐ తనను అరెస్టు చేసిందని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో తన అరెస్టును సవాల్ చేయడంతో పాటు బెయిల్ కోరుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను స్వింఘ్వీ దర్యాప్తు సంస్థపై కీలక ఆరోపణలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోను కేజ్రీవాల్‌ను జైల్లో ఉంచాలనే ఉద్దేశంతోనే సీబీఐ ఆయనను అరెస్టు చేసిందని అన్నారు.

# రియల్ స్టోరీ 'ది బర్త్‌డే బాయ్'

దర్శకుడు విస్కీ


రవికృష్ణ, సమీర్ మళ్లా, రాజీవ్‌కనకాల ముఖ్య పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ది బర్త్‌డే బాయ్'. ఈ చిత్రాన్ని బొమ్మ బొరుసా పతాకంపై ఐ.భరత్ నిర్మిస్తున్నారు. జులై 19న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు విస్కీ, నిర్మాత భరత్.ఐ పాత్రికేయులతో ముచ్చటించారు. ఈ సందర్భంగావిస్కీ మాట్లాడుతూ, 2020లో ఈ కథతో సినిమా చేద్దామని అనుకున్నాను. అయితే ఈ కథకు ఆధారమైన రియల్ ఇన్‌సిడెంట్ మాత్రం జరిగింది 2016లో. ఈ నాలుగేళ్ల గ్యాప్‌లో యుఎస్ లోనే ఉండి అక్కడ జాబ్ చేస్తూ మనీ సేవ్ చేసుకున్నాను. ఆ మనీతో ఇండియాకు వచ్చి ఈ సినిమా నా స్నేహితుడు భరత్‌తో కలిసి చేశాను. సినిమా కథ 80 శాతం వాస్తవ సన్నివేశాలు ఉంటాయి. అయితే సినిమాటిక్‌గా అనిపించడానికి, కమర్షియల్ వాల్యూస్ కోసం ఇరవైశాతం ఫిక్షన్‌ను జోడించాను. అయితే ఫిక్షన్ కూడా నా లైఫ్ వేరే సందర్భంలో జరిగిన సన్నివేశాలు యాడ్ చేశాను. సినిమా ట్రయిలర్ చూసి అందరూ సీరియస్ ఇష్యూని కామెడీగా డీల్ చేస్తున్నారా అని అడిగారు. అయితే రియల్‌లైఫ్‌లో జాలీగా, హ్యాపీగా ఉన్నా మాకు ఆ సంఘటన జరుగుతుందని అసలు తెలియదు అన్నారు. నిర్మాత భరత్ మాట్లాడుతూ కథే ఈ సినిమా చేయడానికి రీజన్, నేను దర్శకుడు ఇద్దరం యుఎస్‌లో ఉండేవాళ్లం. ఒకసారి తన లైఫ్‌లో జరిగిన ఈ సంఘటన నాకు చెప్పి సినిమా తీద్దాం అన్నాడు. అతను ఈ రియల్ కథ చెప్పగానే నేను ప్రొడ్యూస్ చేయాలని అనిపించింది. ఈ కథను నేను ఎమోషనల్‌గానే ఫీల్ అయి చేస్తున్నానుఅన్నారు. ఇందులో మేసేజ్ ఏమీలేదు. జరిగిన సంఘటన చూపించి దీనివల్ల లైఫ్‌లు ఎలాపోయాయి అనేది చూపిస్తున్నాం. బర్త్‌డే పేరు మీద జరుగుతున్న కొన్ని వింత పోకడలు చూపిస్తున్నాం.



# 'పేక మేడలు' ప్రీ రిలీజ్ ఈవెంట్

క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థ నుంచి రాకేష్ వర్రే నిర్మాతగా వినోద్ కిషన్ హీరోగా అనూష కృష్ణ హీరోయిన్‌గా నీలగిరి మామిళ్ల దర్శకత్వంలో వస్తున్న సినిమా పేకమేడలు. ఉమెన్ ఎంపవర్మెంట్‌ని బేస్ చేసుకున్న సినిమా ఇది. ఇటీవలే వైజాగ్, విజయవాడలో వేసిన స్పెషల్ షోస్‌లో పబ్లిక్ రెస్పాన్స్ చాలా బాగుంది. ప్రతి ఒక్కరూ సినిమా చూసే విధంగా రూ.100 టెకెట్లు రేట్లు ఉండడం సినిమాకి ప్లస్. ఈ సినిమాని తెలుగులో నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని రిలీజ్ చేస్తున్నారు. ఈ నెల 19న పేకమేడలు సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా నిర్మాత డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగినినేని మాట్లాడుతూ. ఈ సినిమా చూసి నచ్చి ఇంకా బాగా ప్రమోట్ చేయొచ్చు అనిపించింది. ఇలాంటి సినిమాని మంచి ప్రమోట్ చేసి ప్రేక్షకులు ముందుకు తీసుకెళ్తే విజయం అవుతుంది. ఈ సినిమాకోసం టికెట్ రేట్లను 100కు తగ్గించాం. చూసిన ప్రతిఒక్కరూ బాగుందని ప్రశంసిస్తున్నారు. ఈ నెల 19న విడుదలవుతున్న ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకులందరికీ నచ్చుతుంది అని నమ్మకం నాకుందది అన్నారు. డైరెక్టర్ నీలగిరి మామిళ్ల మాట్లాడుతూ, మా సినిమా సపోర్ట్ చేసి ఇంత మంచిగా ప్రమోట్ చేస్తున్న మీడియాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ సినిమాచూసి మమ్మల్ని సపోర్ట్ చేయడానికి వచ్చిన ధీరజ్‌కు కృతజ్ఞతలు. కచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకులందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నారు. హీరోయిన్ అనూష కృష్ణ మాట్లాడుతూ, సినిమాని సపోర్ట్‌చేసిన అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. హీరో వినోద్ కిషన్ మాట్లాడుతూ, వైజాగ్, విజయవాడ ప్రీమియర్స్‌కి వస్తున్న రెస్పాన్స్ చూసి చాలా ఆనందంగా ఉంది. నిర్మాత రాకేష్ మాట్లాడుతూ, ఈ సినిమా రిలీజ్ అనుకున్నప్పటి నుంచి మీడియా సపోర్ట్ చేస్తున్న విధానం బాగుంది అన్నారు.






# 'బచ్చల మల్లి' 'మా ఊరి జాతరలో' విడుదల

యూనిక్ మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బచ్చల మల్లి' మేకర్స్ ముందుగా అనౌన్స్ చేసినట్టుగా సెప్టెంబర్‌లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఫస్ట్‌లుక్, అల్లరి నరేష్ బర్త్‌డే స్పెషల్ గ్లింప్స్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచాయి. మేకర్స్ ఇప్పుడు మ్యూజిక్ జర్నీ కిక్ స్టార్ట్ చేశారు. ఈ సినిమా ఫస్ట్ సింగిల్ మా ఊరి జాతరలో రిలీజ్ అయ్యింది. సీతారామం ఫేమ్ కంపోజర్ విశాల్ చంద్రశేఖర్ ఫోక్, ఫంక్ బ్లెండ్ చేస్తూ పాటను స్కోర్ చేసారు. ఈ మెలోడీని సింధూరి విశాల్‌తో కలిసి హను – మాన్ కంపోజర్ గౌరా హరి మెస్మరైజింగ్ పాడారు. అల్లరి నరేష్, అమృత అయ్యర్‌ల అద్భుతమైన బాండింగ్‌ని లిరిసిస్ట్ శ్రీమణి చాలా ఆకర్షణీయంగా అందించారు. లీడ్ పెయిర్ ఒకరొనొకరు ఎంతగా ప్రేమిస్తున్నారో ఈ పదాలు వివరిస్తాయి. నరేష్ తన భార్యకు ఏదో ఒక స్పెషల్ ప్రెజెంట్ చేయాలని కోరుకుంటుండగా, ఆమె తన జీవితాంతం అతనితో గడపాలని కోరుకుంటుంది. విజువల్స్ కంపోజిషన్ బ్యూటీఫుల్‌గా ఉన్నాయి. అల్లరి నరేష్, అమృతఅయ్యర్ అద్భుతమైన కెమిస్ట్రీని షేర్ చేసుకున్నారు. ఇది ఖచ్చితంగా మీ ప్లేలిస్టులో న్యూఫేవరేట్. ఈ చిత్రానికి సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి బ్లాక్ బస్టర్‌లను అందించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించారు. రోహిని, రావురమేష్, అచ్యుత్‌కుమార్, బలగం జయరామ్, హరితేజ్, ప్రవీణ్, వైవా హర్ష ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. మానాడు, రంగం, మట్టి కుస్తి వంటి చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎం నాథన్ డీవోపీగా చేస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. కథ, డైలాగ్స్ సుబ్బు స్వయంగా అందించగా, విప్పర్తి మధు స్క్రీన్‌ప్లే, ఎడిషనల్ స్క్రీన్‌ప్లే విశ్వనేత్ర అందించారు. బచ్చలమల్లి ఈ ఏడాది సెప్టెంబర్ విడుదల కానుంది.



నటీనటులు: అల్లరినరేష్, అమృత అయ్యర్, రోహిణి, రావురమేష్, అచ్యుత్‌కుమార్, బలగం జయరామ్, హరితేజ, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, మాటలు, దర్శకత్వం – సుబ్బు మంగదేవి, నిర్మాతలు – రాజేష్ దండా, బాలాజీగుత్తా, బ్యానర్ : హాస్య మూవీస్, స్క్రీన్‌ప్లే : విప్పర్తి మధు, ఎడిషనల్ స్క్రీన్‌ప్లే : విశ్వనేత్ర, సంగీతం : విశాల్ చంద్రశేఖర్ డీవోపీ రిచర్డ్ ఎమ్.నాథన్, ఎడిటింగ్ : ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైన్ – బ్రహ్మకడలి, పీఆర్వో – వంశీ–శేఖర్, మార్కెటింగ్ – ఫస్ట్ షో.

# నవీన్ పొలిశెట్టి స్పెషల్ మెసేజ్..

బాక్సాఫీసు దగ్గర మూడు వరుస బ్లాక్‌బస్టర్స్‌తో మెప్పించిన యంగ్ సెన్సేషన్ నవీన్ పొలిశెట్టి. థియేట్రికల్‌గానే కాకుండా ఓటీటీలోనూ నవీన్ నటించిన సినిమాలు ప్రేక్షకాదరణ పొందాయి. దంతో ఆయనతో సినమా చేయడానికి నిర్మాతలు ఆసక్తి చూపించారు. నవీన్ పొలిశెట్టి ఇండస్ట్రీలోకి తనకు తాను ఎవరి అండదండలు లేకుండా ఎంట్రీ ఇచ్చిరు ఒక్కో మెట్టు ఎదుగుతూ కష్టం, ప్రతిభతో తన కంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. అయితే ఇటీవల దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురయ్యారు నవీన్. ఈ నేపథ్యంలో కొన్నాళ్లు షూటింగ్‌లో పాల్గొనలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఓ భావోద్వేగ భరితమైన ప్రకటన వెలువరిచారు నవీన్. గాయల నుంచి జరుగుతున్న ఫిజియోథెరపి చికిత్స గురించి తెలియజేస్తూ కష్టం మీద కోలుకుంటున్నానని పేర్కొన్నారు. అసలు నవీన్ పొలిశెట్టి ఎక్కడున్నారంటూ అడగడం మొదలు పెట్టారు. దీంతో అసలు కారణాన్ని ప్రకటించారు. ప్రమాదంలో చేయికి బలమైన గాయాలు తగిలాయని, కొన్ని నెలలుగా ఉపయోగించడం చాలా కష్టంగా మారిందని నవీన్ అభిమానులు, ప్రేక్షకుల ప్రేమా భిమానాలే తనను ముందుకు నడిపిస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం నవీన్ పని చేయాలనుకుంటున్న సినిమాలకు సంబంధించిన మేకర్స్ మంచి కంటెంట్, గ్రిప్పింగ్ కథ, కథనాల కోసం రెండేళ్ల సమయాన్ని కేటాయిస్తున్నారు. ఇది యాదృచ్ఛికంగానే జరిగింది. నవీన్ కూడా అంతే. ఎక్కువ సినిమాలు చేయడం కంటే మంచి క్వాలిటీ ఉన్నకంటెంట్ సినిమాలను ప్రేక్షకులకు అందచేయాలనేది ఆయన లక్ష్యం. దీన్ని ఆయన ముందు నుంచి ఫాలో అవుతున్నారు. అందువల్లనే మంచి సినిమాలను నవీన్ అందించగలిగారు.



# 'డబుల్ ఇస్మార్ట్' సెకండ్ సింగిల్ రిలీజ్

ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ సెన్సేషనల్ హిట్ ఇస్మార్ట్ శంకర్ సినిమా థియేటర్లలో విడుదల కాకముందే మ్యూజికల్ హిట్ అయ్యింది. అదేవిధంగా ఈ డెడ్లీ కాంబినేషన్‌లో సెకండ్ మూవీ ఆల్బమ్ కూడా విడుదలకు ముందే చార్ట్‌బస్టర్‌గా మారింది. ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్ అయిన డబుల్ ఇస్మార్ట్ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్న మణిశర్మ, మరో మాసన–ఆపీలింగ్ చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను స్కోర్ చేశారు. ఫస్ట్ సింగిల్ స్టెప్పా మార్‌కి థంపింగ్ రెస్పాన్స్ వచ్చింది. సినిమా సెకండ్ సింగిల్ మార్ ముంత చోడ్ చింత విడుదలైంది. కాసర్ల శ్యామ్ రాసిన లిరిక్స్ పెక్యులర్‌గా ఉన్నాయి. హైదరాబాద్ యాసలో అద్భుతంగా ఆకట్టుకున్నాయి. ఇది దేశీయ పార్టీ నంబర్‌కి వైబ్‌ని యాడ్ చేస్తోంది. మణి శర్మ కంపోజిషన్ వెరీ నేటివ్ ఫోక్‌తో ఆకట్టుకుంది. బీట్స్ చాలా హైగా ఉన్నాయి. ఇన్‌స్ట్రుమెంట్స్ హై ఎనర్జీని ఇస్తున్నాయి. రాహుల్ సిప్లిగంజ్, ధనుంజన్ సీపాన, కీర్తన శర్మ త్రయం ఈ పాటకు వోకల్స్ అందించారు. వారి వోకల్స్ పాటలోని ఎనర్జీకి పెర్ఫెక్ట్‌గా మ్యాచ్ అయ్యాయి. రామ్ ఎనర్జీ నెక్ట్స్ లెవల్‌లో ఉంది. అతని డ్యాన్స్ కన్నుల పండువగా ఉంది. హుక్ స్టెప్ ఇన్స్టంట్‌గా పాపులర్ అయ్యింది. రామ్‌తో పాటు కాలు కదిపిన కావ్య థాపర్ ఈ పాటలో పెర్ఫెక్ట్ గ్లామర్‌ని యాడ్ చేశారు. లైవ్లీ సెట్స్‌లో షూట్ చేశారు. దేశీయ పార్టీస్ టైంలో ఈ పాట ప్రతి ఒక్కరికీ ప్రైమ్ చాయిస్ అవుతుంది. పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్ నిర్మించిన ఈ సినిమాలో సంజయ్ దత్ పవర్‌ఫుల్ పాత్రలో నటించగా, రామ్ సరసన కావ్య థాపర్ హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రానికి సామ్ కె.నాయుడు, జియాని గియానెలీ సినిమాటోగ్రఫీ అందించారు. ఈ పాన్ ఇండియా మూవీ ఆగస్టు 15న గ్రాండ్‌గా విడుదల కానుంది. నటీనటులు: రామ్ పోతినేని, సంజయ్ దత్, కావ్య, థాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరిన జగన్నాథ్, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్, బ్యానర్: పూర్తి కనెక్ట్స్, సిఇఒ: విష్, సంగీతం: మణిశర్మ, సినిమాటోగ్రఫి: సామ్ కె నాయుడు, జియాని జియాన్నెలి, స్టండ్ డైరెక్టర్: కేచ, రియల్ సతీష్, పీఆర్వో: వంశీ–శేఖర్, మార్కెటింగ్: హ్యాష్‌ట్యాగ్ మీడియా.



# సైమా 2024 నామినేషన్స్ అనౌన్స్‌మెంట్

సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్(ఎస్ఐఎమ్ఎ) తన 12వ ఎడిషన్‌తో సౌత్ ఇండియన్ సినిమాలోని బెస్ట్ సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధమౌతోంది. ఎస్ఐఎమ్ఏ సౌత్ సినిమాకి నిజమైన ప్రతిబింబం, గ్లోబల్ సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఫ్యాన్స్‌ని సౌత్ ఇండియన్ పిల్మ్ స్టార్స్‌కి కనెక్ట్ చేస్తుంది. ఎస్ఐఎమ్ఎ 2024, 2023 క్యాలెండర్ ఇయర్‌లో విడుదలైన చిత్రాల నుంచి నామినేషన్లను అనౌన్స్‌చేసింది. సైమా 2024 ఈవెంట్ 2024 సెప్టెంబర్ 14, 15 తేదీల్లో దుబాయ్‌లో జరుగనుంది. సైమా ఛైర్‌పర్సన్ బృందాప్రసాద్ అడుసుమిల్లి 2023లో విడుదలైన చిత్రాలకు సైమా నామినేషన్‌లను అనౌన్స్ చేశారు. నామినేషన్ల గురించి బృందా ప్రసాద్ మాట్లాడుతూ 'గత రెండు సంవత్సరాలుగా సౌత్ ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ లాంగ్వేజ్ బారియర్‌ని అధికమించి జాతీయ స్థాయిలో విజయాన్ని సాధించారు. ఎస్ఐఎమ్ఎ 2024 స్ట్రాంగ్ కంటెడర్స్‌లిస్టుని కలిగి ఉంటుంది' దసరా (తెలుగు), జైలర్(తమిళం), కాటేరా, (కన్నడ), 2018 (మలయాళం) మోస్ట్ పాపులారిటీ కేటగిరీలలో ఎస్ఐఎమ్ఎ నామినేషన్‌లలో ముందున్నాయి. తెలుగులో నాని, కీర్తిసురేష్ జంటగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన 'దసరా' 11 నామినేషన్లతో ముందంజలో ఉండగా, నాని, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన 'హాయ్ నాన్న' 10 నామినేషన్లతో క్లోజ్‌గా ఉంది. తమిళంలో రజనీకాంత్ హీరోగా నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'జైలర్' 11 నామినేషన్లతో ముందంజలో ఉండగా, ఉదయనిధి స్టాలిన్, కీర్తిసురేష్ జంటగా నటించిన 'మామన్నన్'9 నామినేషన్‌లతో దగ్గరగా వుంది. కన్నడలో, దర్శన్ నటించిన తరుణ్‌సుధీర్ దర్శకత్వం వహించిన 'కాటేరా' 8 నామినేషన్లతో ముందంజలో ఉండగా, రక్షిత్‌శెట్టి, రుక్మిణివసంత్ నటించి 'సప్తసాగరదాచే ఎల్లో సైడ్ ఎ' 7 నామినేషన్లతో దగ్గరగా ఉంది. మలయాళంలో, టోవినో థామస్, అసిఫ్ అలీ నటించిన జూడ్ ఆంథనీ జోసెఫ్ దర్శకత్వం వహించిన '2018' 8 నామినేషన్లతో ముందజలో ఉండగా, ముమ్ముట్టి, జ్యోతిక నటించిన 'కథల్ – ది కోర్' 7 నామినేషన్లతో దగ్గరగా ఉంది. ఆన్‌లైన్ ఓటింగ్ విధానంద్వారా విజేతలను ఎంపిక చేస్తారు.



# 'రాయన్' పవర్ ప్యాక్డ్ ట్రైలర్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ యాక్టర్‌గా తన 50 మైల్ స్టోన్ మూవీకి దర్శకత్వం వహిస్తు న్నారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సందీప్ కిషన్, కాళిదాస్ జయరామ్ ఇతర లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. తాజాగా రాయన్ ట్రైలర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. 'అడవిలో బలమైన జంతువులు పులి, సింహాలే. కానీ ప్రమాదమైన జంతువు తోడేలు. ఎదురెదురుగా నిలబడితే సింహమే గెలుస్తుంది. కానీ తోడేలు చాలా జిత్తులమారిది. గుంపుగా చుట్టుముట్టి ఒక పథకం వేసి సింహాన్ని ఓడిస్తాయి' అనే పవర్‌ఫుల్ వాయిస్ ఇంట్రోతో మొదలైన ట్రైలర్ అండ్ అవుట్ యాక్షన్ ప్యాక్డ్ ఎలిమెంట్స్‌తో అదిరిపోయింది. 'బ్రహ్మారాక్షసుడిలా వస్తాడు. దహనం చేస్తాడు' అంటూ ధనుష్ క్యారెక్టర్ పవర్‌ఫుల్‌గా ఎంట్రీ ఇవ్వడం గూస్ బంప్స్ తెప్పించింది. ధనుస్ మేకోవర్, యాక్షన్ సీక్వెన్స్‌లు నెక్ట్స్‌లెవల్‌లో వున్నాయి. ట్రైలర్‌లో సందీప్ కిషన్ ప్రజెన్స్ చాలా ఇంట్రస్టింగా వుంది. ఎస్‌జే ఎస్‌జె సూర్య, ప్రకాష్‌రాజ్, సెల్వరాఘవన్, కాళిదాస్ జయరామ్ ఇంపార్టెంట్ రోల్స్‌లో కనిపించారు. ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఎర్ఆర్ రెహమాన్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ బ్రిలియంట్‌గా వుంది. ఓం ప్రకాష్ విజువల్స్, ప్రసన్న జికె ఎడిటింగ్, సన్‌పిక్చర్స్ ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్‌లో వున్నాయి. పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రఫీ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. ఈ పవర్ ప్యాక్డ్ యాక్షన్ ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీని నెక్ట్స్ లెవల్‌కి తీసు కెళ్లింది. జులై 26న రాయన్ ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్ ఎల్ఎల్‌పి తెలుగు వెర్షన్‌నుగ్రాండ్‌గా విడుదల చేయనుంది.



# బ్లాక్ బస్టర్ హిట్ 'సర్దార్ 2'

హీరో కార్తి 'సర్దార్' సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఇటీవలే సర్దార్ 2 రెగ్యులర్ షూటింగ్ చెన్నైలో భారీ సెట్స్‌లో ప్రారంభమయింది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్ 2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ నిర్మించనుంది. తాజాగా మేకర్స్ ఓ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో స్టార్ యాక్టర్ ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. కార్తీ, ఎస్ జె సూర్యలని స్క్రీన్‌పై చూడడానికి ఫ్యాన్స్ ఎక్సయిటింగ్‌గా ఎదురు చూస్తున్నారు. సర్దార్ 2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్‌లో తెరకెక్కనుంది. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. సర్దార్ 2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియమ్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలుకుట్టి ఎడిటర్. ఎపి పాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ వెంకటేష్ సహనిర్మాతగా, ఎస్.లక్ష్మణ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తారాగణం: కార్తి, ఎస్ జె సూర్య, సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: పిఎస్ మిత్రన్, నిర్మాత: ఎస్ లక్ష్మణ్ కుమార్, బ్యానర్: ప్రిన్స్ పిక్చర్స్, సహ నిర్మాత: ఎ వెంకటేష్, సంగీతం: యువన్ శంకర్ రాజా, డిఓపి: జార్జ్ సి విలియమ్స్, ఎడిటర్: విజయ్ వేలుకుట్టి, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవ్ నంబియార్, స్టంట్స్: దిలీప్ సుబ్బరాయన్.



# పర్యావరణానికి మేలు చేస్తూనే..



తక్కువ ధరకే వస్తున్నాయని కొనడం.. ఆపై బోర్ కట్టేసింది, ఇదిప్పుడు ఫ్యాషన్ కాదు అని పక్కన పెట్టేయడం. చాలామంది చినగకపోయినా దుస్తులు పక్కన పడేయడానికి ప్రధాన కారనాలు ఇవేనట! ఇలాగైతే భూమిపై బోలెడు వృథా పేరుకుంటుందిగా? ఇక డిజైనర్లు, వస్త్ర పరిశ్రమల నుంచి వచ్చే వృథి సంగతి సరే సరి! దీన్ని అరికట్టాలనుకుంది **అషితా సింఘాల్.** పర్యా వరణానికి మేలు చేస్తూనే రూ.కోట్లనూ సంపాదిస్తోంది.

ఉమ్మడి కుటుంబం. దీంతో అషితాకి ప్రతి వస్తువునీ జాగ్రత్తగా వాడుకోవడం చిన్నప్పటి నుంచే అలవాటైంది. ఇంట్లో చిన్నది. మురిపెంగా అన్నీ నేర్పేవారు. అలా గార్డెనింగ్ మెలకువలు నేర్చుకున్న తనకు పర్యావరణంపైనా ప్రేమ ఏర్పడింది. ఈమెది ఢిల్లీ. బీకాం ఆనర్స్ పూర్తయ్యాక పెరల్ యూనిర్సిటీ నుంచి ఫ్యాషన్ డిజైనింగ్‌లో పిజిలో చేరింది. అప్పుడే నేర్చుకునే క్రమంలో ఎంత వస్త్రం వృథా పేరిటచెత్తబుట్ట పాలవుతోందో అర్థమైంది. ఇక ఫాస్ట్ ఫ్యాషన్ఎంత చెత్తకు కారణమవుతోందో చూడా గ్రహించింది. దీనికి ఏదైనా పరిష్కారం కనుక్కోవాలి అనుకుంది. అషిత. సరిగా అప్పుడే ఆమెకు అమెరికాలోని 'లారెట్ ఇంటర్నేషనల్ యూని వర్సిటీ నెట్‌వర్క్' నిర్వహించే ఫ్యాషన్ పోటీలో పాల్గొనే అవకాశం వచ్చింది. దీనిలో ప్రపంచవ్యాప్తంగా ఫ్యాషన్ విద్యార్థులు పాల్గొంటారు. గెలిచినవారికి పెద్ద మొత్తంలో స్పాన్సర్‌షిప్‌తోపాటు వ్యాపారం నిర్వహించుకోవడానికి అవసరమైన మెంటార్‌షిప్ కూడా దొరుకుతుంది.

**ఆ తికమకలో ...** సమస్యల్లా.. ఏం చేయాలనే! ఓ వైపు పెరుగుతున్న వృథా ఆమె బుర్రను తొలిచేస్తోంది. మరోవైపు వచ్చిన అవకాశాన్ని అందుకుని నిరూపించుకోవాల్సిన పరిస్థితి. ఆ తికమకలో ఉండగా.. పడేసే ఆ వస్త్రాల ముక్కలతోనే ఏదైనా చేస్తే అన్న ఆలోచన వచ్చింది. ఆలోచన రావడం తడవు డిజైనర్లు, నేతకారులు, వస్త్ర తయారీ సంస్థలను కలిసింది. ఏదో హాబీ కోసం చేస్తున్నావు. కొద్దిరోజుల్లో నువ్వే ఆలోచన మానుకుంటావనేవారు. కానీ తను పట్టు వదల్లేదు. నోయిడాలో చిన్న గది అద్దెకు తీసుకొని అయిదు గురు సహాయకులు, ఇద్దరు నేతకారులను నియమించుకుంది. వస్త్ర వృథాని తీసుకొచ్చి నేతకారులతో నేయించడం, ప్యాచ్‌ల్లా కుట్టించడం లాంటివి చేసిది. వాటితో దుస్తులు డిజైన్ చేసి, అంతర్జాతీయ పోటీలో రెండో స్థానంలో నిలవడమే



కాదు, రూ.20 లక్షలు నగదు బహుమతినీ అందుకుంది. ఆ మొత్తంతో 2018లో 'ఫైవాండ్ స్టూడియో' ప్రారంభించింది. సేకరించిన వస్త్రాన్ని రంగు, మెటీరియల్ ఆధారంగా వేరు చేస్తాం. వాటిని నేతకారులతో తిరిగి నేయిస్తాం. దాంతో వస్త్రాలు, బ్యాగులు, జాకెట్లు వగైరా రూపొందించి అమ్ముతున్నాం. విదేశీ ఫ్యాషన్ షోల్లోనూ పాల్గొన్నా. ఫ్యాషన్, ఇంటీరియల్ డిజైనర్లకు వస్త్రాలనూ అమ్ముతున్నాం. ఇప్పుడు నా దగ్గర 35 మంది పనిచేస్తున్నారు. గత ఏడాది టర్నోవర్ రూ.కోటికిపైనే! దానికంటే పర్యావరణానికి మేలు చేస్తున్నా అన్నది ఎక్కువ ఆనందాన్ని స్తోంది. 30వేల కేజీల వృథాని వస్త్రంగా మార్చాం. కొన్ని వేల లీటర్ల నీటిని ఆదా చేయగలిగా'మంటోన్న అషిత 2021లో ఫోర్బ్స్ 30 అండర్ 30, ఈ ఏడాది ఫోర్బ్స్ ఆసియా 30 అండర్ 30 జాబితాల్లో చోటునీ సంపాదించింది.

# వృత్తి నైపుణ్యాలు నేర్పుతూ..



**అన్నం పెడితే ఆ రోజుకు వాళ్ల పొట్ట నిండుతుంది. అదే వాళ్లకు వృత్తి నైపుణ్యాలు నేర్పిస్తే.. జీవితాంతం ఆ ఆసరాతో బతుకుతారు అంటారు ఓర్నా సంస్థ వ్యవస్థాపకురాలు జుంకీ అయ్యంగార్. మహారాష్ట్రలోని నిరక్షరాస్యులైన గ్రామీణ మహిళలకు జూట్, కాంతా ఎంబ్రాయిడరీతో గృహోపకరణాలూ, యాక్సెసరీల తయారీలో శిక్షణ ఇచ్చి, అనేకమంది మహిళలను ఉపాధి బాట పట్టిస్తోందీమె.**

ఓర్నీ.. నా భావోద్వేగంలోంచి వచ్చిన ఆలోచన. రోజూ మా ఇంటి ముందు నుంచి సుందర్‌బాయి అనే మహిళ కట్టెల మోపు తలపై పెట్టుకుని వెళ్తుండేది. వెళ్తూ వెళ్తూ చిరువ్వుతో పలకరించేది. నేను మధ్య తరగతి కుటుంబంలో పుట్టినా అదృష్టం కొద్దీ బాగా చదువుకునే అవకాశం వచ్చింది. ఆమెకు ఆ అవకాశం రాక అలా ఉండిపోయింది. అందుకే అలాంటి వారికి ఏదైనా చేయాలనుకున్నా. 57 ఏళ్ల వయసులో 2018లో 'ఓర్నా' ఎంటర్‌ప్రైజ్‌ను ప్రారంభించా. ఇది నా జీవితానికి సరికొత్త అర్థాన్ని ఇస్తుందని భావించా' అంటారు 63 ఏళ్ల జుంకీ. రాజీలేకుండా... కొత్తగా నేర్చుకున్న వాళ్లయినా సరే.. నాణ్యత, డిజూనుల్లో రాజీ పడకుండా, గంటల కొద్దీ సమయం వెచ్చించి ఓపిగ్గా నేర్పిస్తున్నారు మరి.. పర్యావరణానికీ హానికలగకూడదు కదా! అందుకే స్క్రాప్ తోనూ ఉత్పత్తులు తయారుచేస్తున్నారు. ప్యాకేజింగ్ కోసం కూడా అప్‌సైకిల్ చేసిన చీరలనే ఉంచితే మంచి ఆదరణ లభించింది. సోషల్ ఇంపాక్ట్ వర్క్, మార్కెట్ ఇంక్యుబేటర్‌గానూ ఎంపికైంది. అందులోని రెండు ఉత్పత్తులు 'ది బెస్ట్ న్యూ ప్రొడక్ట్'గానూ ఎంపికయ్యాయి. అంతేకాదు, గ్రామీణ వ్యాపారుల సాధికారత కోసం పుణెలో జరిగే భీమతడీ యాత్రకూ 'ఓర్నా' డిజైన్లు ఎంపికయ్యాయి. గతేడాది ఈ ఉత్పత్తులను హైదరాబాద్, ఢిల్లీలో ఎగ్జిబిషన్లలోనూ ప్రదర్శనకు ఉంచారు. బొటిక్‌లకూ, విదేశాకు ఎగుమతి చేస్తూ, ఏటా రూ.10-12 లక్షల టర్నోవర్ సాధిస్తున్నారు. ఎంబ్రాయిడరీ మాత్రమే కాకుండా, ఆర్డర్లను మేనేజ్‌చేయడం, ఫొటోగ్రఫీ, అకౌంట్లు చూసుకోవడం, కస్టమర్లతో మాట్లాడడం, వంటి నైపుణ్యాలను మహిళలకు నేర్పిస్తూ ఆర్థిక స్వేచ్ఛ ఉండేలా చూస్తున్నారు జుంకీ.



# ఆకట్టుకునే ప్యాంట్ ఫ్యాషన్









నెక్ ఏది పెట్టించుకోవాలి? వెనక మెడకి డోరీ బాగుంటుందా.. పాట్‌నెక్‌తో సరిపెడదామా? చేతులకేమో బెల్ స్లీవ్స్.. ఒక టాప్ కుట్టించడానికి ఎంత ఆలోచిస్తాం! ప్యాంట్ విషయానికి వచ్చేసరికి నిర్ణయం మాత్రం టైలర్‌కే వదిలేస్తా. వాళ్లు ఏది బాగుందనుకుంటే మనమై దానికే ఓటేస్తాం. సరిగా ఫిట్ అవదు, కుట్టించడం దండగ అనిపిస్తే లెగ్గింగ్‌ని జోడించేస్తాం. కానీ ప్యాంట్‌నీ ఓసారి పట్టించుకొని చూడండి. దుస్తులతోపాటు మీ అందం ఎంతగా పెరుగుతుందో మీకే అర్థమవుతుంది! అందుకు ఉదాహరణలే ఇవన్నీ. లేస్ ప్యాటర్న్, లిలాక్ నెట్, ఎంబ్రాయిడరీ, స్కాలోప్డ్, కశ్మీరీ క్రాస్‌డ్ స్టిచ్, లేయర్డ్ స్టిచ్. ప్రయత్నించాలే కానీ ఆకట్టుకునే సొగసులెన్నో! చేయాల్సిందల్లా కుర్తీ భారీతనాన్ని కొద్దిగా ప్యాంటుకీ అద్దడమే. సీక్వెన్స్, ముత్యాలు, రూబీలు, చమ్కీ అందాలను అక్కడక్కడా అద్దినా లుక్ ఇట్టే మారిపోతుంది. సాదా టాప్‌నీ స్టైలిష్‌గా మార్చేస్తుంది. కాబట్టి, పాత తరహా బాటమ్‌వేర్‌కి టాటా చెప్పేసి..

ఈ ఆధునిక అందాలకు హలో చెప్పండి! ఈ ప్యాంట్ ఫ్యాషన్ ప్రయాణాన్ని ప్రారంభించడానికి మీరూ సిద్ధమేనా మరి?
















# ఆరు రకాలు ఒకే చెట్టుకు !

జామచెట్టుకు జామ, సపోటా చెట్టుకు సపోటాలే కాస్తాయి. ఈ చిట్టి చెట్టుకు అయితే పండు ఇంకొకటి రాదు కానీ.. ఒక చెట్టుకు ఆరు రకాల పండ్లు వస్తే ఇదేం ఫాంటసీ సినిమానా అనుకుంటున్నారా? అలాంటివి నిజం చేసి చూపిస్తున్నారు శాస్త్రవేత్తలు. ఆస్ట్రేలియాలో ఎక్కువ



అంట్లు కట్టడం (మల్టీ గ్రాఫెడ్) అనే పద్ధతిలో ఒక చెట్టుకు ఆరు రకాల పండ్లు వచ్చేలా అభివృద్ధి చేశారు. వీటిని ఫ్రూట్ సలాడ్ ట్రీస్' అంటారు. గమ్మత్తేమిటంటే ఒకే చెట్టుకు కాసినప్పటికీ ఆయా పండ్లు.. రంగు,రూపం, రుచి, వాసన.. ఎందులోనూ సహజత్వాన్ని కోల్పోవు. వీటని నేల మీదే కాదు కుండీల్లోనూ పెంచవచ్చు.

## చెలి చిట్కా

ఉత్తరేణి సమూల భస్మమును నూనెతో కలిపి చెవిలో పోసిన చెవినొప్పి తగ్గును.

# ఉద్వేగ లోపాలు సరిదిద్దాలి!

**ప్రశ్న:** మన సమాజంలో ఆడ బిడ్డలపై అఘాయిత్యాలు పెరిగి పోతున్నాయి. ఇటీవల గుంటూరు జిల్లాలో ఒకే రోజు రెండు దురదృష్ట సంఘటనలు చోటు చేసుకు న్నాయి. అలాగే ఏలూరు జిల్లాలో ఒక లైంగిక దాడి జరిగింది. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలానికి చెందిన 13 ఏళ్ళ దళిత బాలికను అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పంట పొలాల్లోకి తీసుకెళ్ళి అత్యాచారం చేశాడు. ఫిరంగిపురం మండలంలో 17 ఏళ్ళ బాలిక యువకుడి వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నది. కొన్నాళ్ళ క్రితం ఆమెకు బంధువుల అబ్బాయితో పరిచయం అయ్యింది. అప్పటి నుంచి అతను ఆమెను ప్రేమపేరుతో వేధిస్తు న్నాడు. ఇటీవల ఆమె తన బంధువు లతో కలిసి ఫిరంగిపురం తిరునాళ్ళకు వెళ్లింది. ఆ సమయంలో ఆ యువకుడు తన మిత్రులతో కలిసి వెళ్ళి ఆమెనుగూర్చి అసభ్యంగా మాట్లాడాడు. దీనితో ఆమె తండ్రి ఆ యువకుడిని మందలించాడు. ఆ యువకుడు మిత్రులను వెంట బెట్టుకుని ఆ గ్రామానికి వెళ్ళి బాలిక తండ్రిపై దాడి చేశాడు. దీనితో మనస్తాపానికి గురైన ఆమె పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడింది. దీనిపై పోలీసులు కేసుపెట్టడంతో ఆ యువకుడు అర్ధరాత్రి ఎలుకల మందుతాగి ఆత్మహత్యా ప్రయత్నం చేశాడు. అయితే తల్లిదండ్రులు సకాలంలో గురించి చేర్పించడంతో చావు తప్పి చికిత్స పొందాడు. ఏలూరు జిల్లా బొర్రంపాలేనికి చెందిన 16 ఏళ్ళ బాలిక ఇంటర్ చదువుతోంది. ఈ నెల ఆరున ఆమెను ప్రేమిస్తున్న యువకుడు మరో ముగ్గురితో కలిసి కిడ్నాప్ చేసి ఓ హోటల్ గదిలో బంధించి లైంగికదాడి చేశారు. ఆమె హైస్కూలో చదువుతున్న సమయంలోనే 20 ఏళ్ళ యువకుడు ప్రేమపేరుతో వెంటపడి వేధించేవాడు. దీంతో తల్లిదండ్రులు ఆమెను హాస్టల్లో పెట్టి చదివిస్తున్నారు. అయితే ఇంటికి వచ్చిన యువతిని ఏమార్చి కిడ్నాప్‌చేసి దారుణానికి పాల్పడ్డారు. ఇలాంటి సంఘటను తెలిసినప్పుడు ఆడపిల్లల తల్లిదండ్రులకు భయం వేస్తుంది. మానసిక ఆందోళనకు గురికాక తప్పదు. ఈ తరహా నేరాలకు కారణాలు, పరిష్కారమార్గాలపై అవగాహన కల్పించండి. సామాజిక బాధ్యతగా ఈ ప్రశ్న అడిగాను.

**- ఒక సోదరి, తిరుపతి.**



**జవాబు :** అమ్మా మీ ఆవేదన అర్థమయ్యింది. సమాజంలో పెరిగి పోతున్న అత్యాచారాలను పలుకోణాలలో పరిశీలించ వలసి వుంది. మొదటిది ఉద్వేగ లోపాలు లేదా లైంగిక ప్రకోపాలు. సహజంగా బాల బాలికలు, యువకులలో ఒకరిపట్ల ఒకరికి ఆకర్షణ కలుగుతుం టుంది. దీనికి హార్మోన్లు మూలం అయితే సామాజిక విలువలు, సంస్కారాలు, ఆచార వ్యవహారాలు, కట్టు బాట్లు ఇతర అంశాలు ఆకర్షణలను కట్టడి చేస్తుంటాయి. అయితే కొందరిలో ఆకర్షణ తీవ్ర రూపం దాల్చి వ్యామోహంగా పరిణమిస్తుంది. కోర్కె, తపన పగ, ప్రతీకారానికి దారితీస్తాయి. వివేకం కోల్పోయి అత్యాచారాలకు పాల్పడు తుంటారు. దీనికి కూడ శరీరంలో ఉత్పత్తి అయ్యే కొన్ని హార్మోన్స్ కారణం. వాటి ఉతనపత్తి ఎక్కువ అయిన ప్పుడు, వివేకం కోల్పోయి వికృతంగా ప్రవర్తిస్తారు. కొన్ని సందర్భాలలో శృంగార పరమైన లేదా లైంగిక రుగ్మతలు ప్రేరకాలుగా పనిచేస్తాయి. కొన్ని సందర్భాలలో అబ్బాయిల తోపాటు అమ్మాయిలది కూడ తప్పు ఉంటుంది. కుటుంబ నేపథ్యం, పరిసరాల ప్రభావం, ఆధునిక సాంకేతికత కూడ ఇందుకు కారణంగా పరిణిమించే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి బాల్యం, యవ్వనంలో ఉన్న పిల్లల ప్రవర్తనను తల్లితండ్రులు గమనించాలి. ఉద్వేగ లోపాలను సరిదిద్దాలి. అవసరం అయితే సైకాలజిస్టుల ద్వారా కౌన్సెలింగ్ చేయించాలి. సమాజం విద్యాసంస్థలలోని కొన్ని పరిస్థితులు నేరాలకు దారితసేలా చేస్తాయి. కాబట్టి బాల బాలికలు, యువతీయువకులకు జీవిత లోక్ష్యాలపట్ల అవగాహన కల్పించాలి. తాత్కాలిక వ్యామోహాలకు గురి కాకుండా, సంస్కారాలు పెంచాలి. పోలీసు వ్యవస్థ కూడ కొంత కఠినంగా వ్యవహరించాలి. న్యాయస్థానాలలో సత్వర విచారణ జరిగి శిక్షలు పడాలి. అప్పుడు భయం కలిగి తప్పు చేయడం మానేస్తారు. అన్నింటికంటే వ్యక్తిత్వ నిర్మాణం, ఉద్వేగ లోపాలు సరిదిద్దడం ముఖ్యం.



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

వ్యథ


## నల్ల కారం



కావలసినవి : ధనియాలు: కప్పు, మినపప్పు:3 టేబుల్ స్పూన్లు, సెనగపప్పు:3 టేబుల్ స్పూన్లు, ఎండుమిర్చి: 20, కరివేపాకు: 2 రెబ్బలు, చింతపండు: నిమ్మకాయంత, వెల్లుల్లి రెబ్బలు: ఆరు, నూనె:2 టీస్పూన్లు, ఉప్పు : రుచికి సరిపడా .

**తయారు చేసే విధానం :** 1.బాణలిలో నూనె వేసి కాగాక ధనియాలు వేసి వేయించి తీసి చల్లారనివ్వాలి. 2. బాణలిలో సెనగపప్పు, మినపప్పు వేసి వేగనివ్వాలి. తరవాత ఎండుమిర్చి, కరివేపాకు వేసి వేయించి తీయాలి. తరవాత చింతపండు, వెల్లుల్లి కూడా వేసి ఓ నిమిషం వేయించి తీయాలి. చల్లారిన తరవాత ఇప్పుడు అన్నీ కలిపి మిక్సీలో వేసి పొడి చేసి తీయాలి.


## పుదీనా కారం పొడి ..



**కావసినవి:** పుదీనా : రెండు కట్టలు (పెద్దవి), నూనె: టీస్పూను, మినపప్పు:3 టేబుల్ స్పూన్లు, సెనగపప్పు:పావుకప్పు, ఎండుమిర్చి: నాలుగు, ఇంగువ: చిటికెడు, చింతపండు: కొద్దిగా, మిరియాలు: అరటీస్పూను, జీలకర్ర: టీస్పూను, ఉప్పు: రుచికి సరిపడా.

**తయారు చేసే విధానం :** 1. బాణలిలో నూనె వేసి కాగాక మినపప్పు, సెనగపప్పు, ఎండుమిర్చి ఇంగువ, చింతపండు వేసి వేయించాలి. తరవాత జీలకర్ర కూడా వేఇస వేగనివ్వాలి. ఇప్పుడు చల్లారిన తరవాత అన్నీ కలిపి మిక్సీలో వేసి పొడి చేయాలి.

# కాలదర్పదమనాయ నమః



ఆధ్యాత్మికం



**అత్యంత అపూర్వమైన,** అద్భుతమైన, అసంభావ్యంగా కనిపించే కొన్ని విఘమాలరె మహనీయులు చేసిచూపుతారు. అలా చేసి చూపటం తమ మహత్తును ఆకాశమంత ఎత్తుకు ఎదిగించాలని కాదు. మహనీయులందరూ భగవానుని ప్రతినిధులవలె ప్రవర్తిస్తుంటారు. ఈ రోజు ఎండ మల మల మార్చివేస్తున్నది పూరీలో. యుక్తేశ్వర్‌గారు ఒక ఊరేగింపు జరపాలని నిశ్చయించుకున్నారు. పథకం కూడా తయారు చేశారు. శిష్యులను, సందర్శకులను పూరీ సముద్రం ఒడ్డు వెంట నిర్ణీత ప్రదేశానికి నడిపించాలి. దీనిని ఆయన శిష్యుడైన యోగానంద వింటున్నాడు. ఇందులో ఒక విషయం ఏమిటంటే చెప్పులు లేకుండా అంత దూరము నడవాలి. యోగానందుడు 'గురూజీ, కాళ్లకు చెప్పులు లేకుండా నిప్పులా కాలుతున్న ఈ ఇసుకలో ఎలా నడిపించ మంటారు? అని చనువుగా అడిగాడు. యోగానంద అంటే యుక్తేశ్వరులకు అభిమాన శిష్యుడు. మీరంతా సుఖంగా నడుస్తారు అన్నారు గురువుగారు. ఇక అందరూ బయలుదేరారు, నిప్పులు చెరిగే ఎండలో, మండిపోతున్న ఇసుకలో. అలా అందరూ ఆశ్రమం నుండి బయటకు వచ్చారో లేదో, ఆకాశమంతా మేఘములతో నిండిపోతూ వచ్చింది. నగర వీధుల్ని చల్లబరుస్తూ సన్నని వానజల్లు కురిసింది. సేద తీర్చినట్లు అతి సన్నని జల్లులు పడుతున్నాయి. ఊరేగింపు ముగిసింది. అందరూ ఆశ్రమానికి వచ్చారు. అదే క్షణం నుండి తీవ్రమైన ఎండ మబ్బులు ఎక్కడికి పోయాయో?

**ఇక షిరిడీలో..** ఒక వేసవి కాలంలో ఒక మధ్యాహ్నం పూట జరిగిన సంఘటన. అది ద్వారకామాయి. సాయి బాబాతోపాటు మరి కొందరు భక్తులు ఉన్నారు. ఎండ మండిపోతోంది. ధుని నుండి వేడి గాలి వీస్తోంది. బయట ఎండకు, లోపల ధుని సెగకు తట్టుకోక కొందరు ఇళ్లకు వెళ్లిపోయారు. ఇంకా కొందరు మాత్రమే ఉన్నారక్కడ. వారితో సాయి 'మీరు వెళ్లి ధుని దగ్గర కూర్చోండి అన్నారు. ధునికి దూరంగా కూడా కూర్చోలేక కొందరు వెళ్లిపోతే మిగిలిన వారితో సాయి అలా పలకటం ఆశ్చర్య మనిపించింది. సాయి మాటను శిరసావహించి ధుని దగ్గర కూర్చున్నారు. మసీదులోని వాతావరణము. చల్లని వాయువులు వీచసాగాయి వారికి. తనకేమీ పట్టనట్టు, కేవలం సాక్షీభూతుడనన్నట్లు కూర్చున్నారు. అందరూ అప్పుడు ఆ కాలదర్పదమనునికి నమస్కరించారు.

**- యం.పి.సాయినాథ్**

# అలాంటి వారే నాకు కావాలి



## మంచి టీమ్ నిర్మాణమే లక్ష్యం: గంభీర్

ఢిల్లీ: క్రికెట్‌లో మారుతున్న కొత్త విధానాలకు అనుగుణంగా ఆటగాళ్లలో మార్పు రావాలని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. గౌతమ్ త్వరలో జరగబోయే భారత్, శ్రీలంక వన్డే, టీ 20 సిరీస్‌లకు ప్రధాన కోచ్‌గా కనిపించనున్నాడు. భారత్ క్రికెట్ భవిష్యత్ ఎలా ఉండబోతుందో ఈ సిరీస్ స్పష్టం చేయనుంది. దీనికి సంబంధించి హెడ్ కోచ్‌గా నియామకం అయిన తదుపరి తొలిసారి గౌతమ్ గంభీర్ ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించాడు. ఇందులో అతను పరిమిత ఓవర్ల క్రికెట్ కోసం సమతుల్య జట్టును తయారు చేయడం గురించి ప్రధానంగా ఇందులో తన అభిప్రాయాలను సూటిగా చెప్పాడు. మంచి టీమ్‌ను ఎలా నిర్మించాలో వివరించాడు. అతడి మాటల్లోనే..' ఈ ఏడాది భారత్ మరిన్ని టెస్టులు ఆడాల్సి ఉంది. కాబట్టి వన్డే, టీ 20 ఫార్మాట్‌ల పరంగా శ్రీలంక పర్యటన కీలకం కానుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా వంటి అన్ని ఫార్మాట్ ఆటగాళ్లు ఈ పర్యటనలో ఆడరు. ఇక ఆధునిక క్రికెట్‌కు అనుగుణంగా ఆడాలండే సహజ పద్ధతిలో ఆడగల ఆటగాళ్లు అవసరం. ఇందు కోసం ఆటగాళ్లపై ఒత్తిడి తేవడం సరికాదు. కొత్త విధానం చోటు చేసుకుంటున్న నేపథ్యంలో దాని ప్రకారం ఆటగాళ్లను కనుగొనడం ముఖ్యం. అందుకు తగినట్లుగా హాయిగా ఆడగల ఇలాంటి ఆటగాళ్లు కావాలి. కొందరు ఆటగాళ్లు ఏ ఒక్క విధంగా ఆడలేకపోతున్నారు. అలా ఎందుకు ఆడాలని పట్టుబట్టారు. ఆ పద్ధతి వారికి సహజంగా రాదు. కాబట్టి నాకు ఒకే రకమైన 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేసి నిర్థిష్ట పద్ధతిలో ఆడడం కంటే ఆటగాళ్లను గుర్తించడం, సరైన మిశ్రమాన్ని సృష్టించడం చాలా ముఖ్యం'. అని అభిప్రాయం వ్యక్తం చేశాడు.

## స్క్వాష్ ఛాంపియన్స్‌లో శౌర్యకు పతకం

**ఢిల్లీ:** ప్రపంచ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ కుర్రాడు శౌర్య బావా సంచలనం సృష్టించాడు. అమెరికాలోని హ్యూస్టన్ వేదికగా జరిగిన ఈ మెగా టోర్నీలో బాలుర సింగిల్స్ సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లి కాంస్య పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. 2014లో కుష్ కుమార్ తర్వాత ఈ టోర్నీలో భారత్‌కు పతకం రావడం ఇదే ప్రథమం. ఢిల్లీకి చెందిన 18 ఏళ్ల శౌర్య క్వార్టర్ ఫైనల్లో 2-11, 11-4, 10-12, 11-8, 12-10తో మలేసియాకు చెందిన లో వా సెర్న్‌పై గెలపొందాడు. 80 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శౌర్య మూడు మ్యాచ్‌లో 5 పాయింట్లను కాపాడుకోవడం విశేషం. నిర్ణాయక ఐదో గేమ్‌లో శౌర్య 7-10తో ఓటమి అంచుల్లో నిలిచాడు. అయితే శౌర్య ఎక్కడా ఎటువంటి ఆందోళనలకు గురి కాకుండా నిబ్బరంగా సంయమనంతో ఆడి వరుసగా ఐదు పాయింట్లు గెలిచి గేమ్‌తో పాటు, మ్యాచ్‌ను కూడా సొంతం చేసుకున్నాడు. ఇక బాలికల సింగిల్స్ విభాగంలో జాతీయ ఛాంపియన్ అనాహత్ షింగ్ పోరాటం ముగిసింది. క్వార్టర్ ఫైనల్లో 16 ఏళ్ల అనాహత్ 8-11, 9-11, 11-5, 12-10, 11-13తో ఈజిప్ట్‌కు చెందిన నదీన్ ఎల్‌హామీ చేతిలో పోరాడి ఓడిపోయింది.

## విశ్వ క్రీడలకు భారత్ నుండి 117 మంది



**ఢిల్లీ:** పారిస్‌ఒలింపిక్స్-2024లో పాల్గొననున్న భారత క్రీడాకారుల సంఖ్య ఖరారైంది. దేశం నుండి 117 మంది అథ్లెట్లు ఈ విశ్వ క్రీడల్లో భాగం కానున్నారని భారత్ క్రీడాశాఖాధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో క్రీడాకారులతో పాటు 140 మంది సహాయక సిబ్బంది కూడా ప్యారిస్‌కు వెళ్లనున్నట్లు తెలిపింది. పారిస్ క్రీడల్లో పాల్గొననున్న భారత్ అథ్లెటిక్స్ బృందంలో 29 మంది ఉండగా, ఇందులో 11మంది మహిళలు, 18మంది పురుష క్రీడాకారులు ఉన్నారు. షూటింగ్‌టీమ్‌లో 21 మంది ఉండగా, హాకీ జట్టులో 19 మంది పేర్లు ఉన్నాయి. ఇక టేబుల్ టెన్నిస్ విభాగంలో 8 మంది, బాడ్మింటన్‌లో 7 గురు, రెజ్లింగ్, అర్చరీ, బాక్సింగ్ విభాగాల్లో ఒక్కో విభాగంలో 6 గురు చొప్పున, గోల్ఫ్ క్రీడాకారులు 4గురు, టెన్నిస్‌ప్లేయర్లు 3 గురు, సెయిలింగ్, స్విమ్మింగ్ నుండి ఒక్కో విభాగం నుండి 2 చొప్పున పారిస్ ఒలింపిక్స్ పోటీలో పాల్గొనే వారు ఉన్నారు. అదే విధంగా ఈక్వెస్ట్రియన్, జూడో, రోయింగ్, వెయిట్‌లిఫ్టింగ్ విభాగం నుండి ఒక్కొక్కరు భారత్ తరపున విశ్వ క్రీడల్లో పాల్గొనున్నారు. కాగా టోక్యోలో జరిగిన ఒలింపిక్స్-2020లో భారత్ నుండి వివిధ విభాగాల్లో 119 మంది క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించారు. అత్యధికంగా 7 పతకాలతో తిరిగి వచ్చారు. ఇందులో జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా పసిడి పతకం అత్యంత గొప్ప జ్ఞాపకం కావడం విశేషం.

# శ్రీలంక టూర్‌కు ఖరారు కాని భారత్ టీమ్

## హార్థిక్ ప్లేస్‌లో ఛాన్స్ ఎవరికి?

## జాబితాలో ముగ్గురు మొనగాళ్లు



**ఢిల్లీ:** ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024 తర్వాత భారత్ జట్టు జింబాబ్వేలో టీ 20 అంతర్జాతీయ సిరీస్ ఆడింది. యువ ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన కారణంగా 41తో సిరీస్ కైవసం చేసుకున్నారు. అయితే ఇప్పుడు తదుపరి సవాల్ ఈ నెల 27 నుండి ప్రారంభం కానున్న శ్రీలంక పర్యటన నుండి రానుంది. ఈ పర్యటనలో 3టీ 20లు, 3 వన్డేలు ఆడాల్సి ఉంది. దీని కోసం భారత్ జట్టును ఇంకాప్రకటించలేదు. శ్రీలంకతో ఆడే టీమిండియాలో ఎవరిని ఎంపిక చేయాలనేదానిపై ఇంకా సందిగ్ధత నెలకొంది. ఇక ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా టీ 20 సిరీస్‌కు అందుబాటులోకి వచ్చాడు. కానీ అతడు వన్డే మ్యాచ్‌లలో కనిపించడు. తాను వన్డే సిరీస్‌కు అందుబాటులో లేనని హార్థిక్ ఇప్పటికే ప్రకటించాడు. వ్యక్తిగత కారణాలతో తప్పుకుంటుననట్లు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు సైతం తెలపడం, అందుకు అంగీకరించడం జరిగిపోయింది. అయితే ఇప్పుడు హార్థిక్ స్థానంలో ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై సెలక్టర్లకు పెద్ద సవాలు అయింది. ఈ నేపథ్యంలో సెలక్టర్లు ప్రధానంగా ముగ్గురిపై దృష్టి సారించినట్లు సమాచారం. వీరిలో శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, వెంకటేశ్ అయ్యర్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. 32 టీ 20 మ్యాచ్‌లు ఆడిన శివమ్ దూబే ఇప్పటి వరకూ కేవలం 1 వన్డే మ్యాచ్ మాత్రమే ఆడాడు. అదే అతని అరంగేట్రం. అతడు 2019 సంవత్సరంలో వెస్టిండీస్‌తో తన వన్డ కెరీర్‌ను ప్రారంభించాడు. కానీ ఆ తర్వాత జట్టు నుండి తొగించబడ్డాడు. అయితే శివమ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో వరుసగా రెండు సీజన్లలో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత భారత్ టీ 20 జట్టులోకి తిరిగి తీసుకున్నారు. టీ 20 ప్రపంచ కప్, జింబాబ్వే సిరీస్‌లను కూడా ఆడడంతో బౌలింగ్‌తో పాటు, లోయర్ ఆర్డర్‌లో భారీ హిట్‌లు కొట్టే సత్తా దూబేకి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అవకాశం వస్తే వన్డేలోనూ ప్రతిభ చూపగలడని భావిస్తున్నారు. ఇక వాషింగ్టన్ సుందర్ ఇటీవల జింబాబ్వే పర్యటనలో అద్భుత ప్రదర్శన చేశాడు. సుందర్ వన్డే సిరీస్‌లో హార్థిక్ పాండ్యా స్థానంలో కూడా మంచి ఎంపిక కావచ్చనే దిశగా సెలక్టర్లు ఆలోచన చేస్తున్నారు. స్పిన్ బౌలింగ్‌తో పాటు, లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే సత్తా కూడా తనకు ఉందని సుందర్ చాలాసార్లు నిరూపించుకున్నాడు. సుందర్ టీమ్ ఇండియా తరపున మూడు ఫార్మాట్లలో ఆడాడే. కాబట్టి అతనికి పెద్ద జట్లపై కూడా ఆడిన అనుభవం ఉంది. ఈ ఆటగాడికి వన్డేలెకల 19 మ్యాచ్‌ల అనుభవం ఉంది. అందులో అతడు 18 వికెట్లు, 265 పరుగులు చేశాడు. ఇక వెంకటేశ్ అయ్యర్ విషయానికి వస్తే గత కొంత కాలంగా టీమిండియా తరపున ఆడిన అతడి ఆటతీరు సంతృప్తికరంగానే ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీలోనూ తన సత్తా చాటాడు. అదే సమయంలో దేశవాళీ క్రికెట్‌లోనూ రాణిస్తున్నాడు. హార్థిక్‌లా మీడియం పేస్ బౌలింగ్ చేయగలిగిన సత్తా వెంకటేశ్‌కు ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో వెంకటేశ్ శ్రీలంకలో వన్డే సిరీస్‌కు ఆదర్శవంతమైన ఎంపికగా మారే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకూ టీమిండియా తరపున 2 వన్డేలు, 9 టీ 20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. మరి ఈ ముగ్గురిలో ఎవరితో హార్థిక్ పాండ్యా ప్లేస్‌ను భర్తీ చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.



# రేపు మహిళల హై ఓల్టేజ్ మ్యాచ్

### భారత్, పాక్ మధ్య తొలి సమరం

### 19 నుండి 28 వరకూ టోర్నీ

### ఇందులో 8 దేశాలు, 15 మ్యాచ్‌లు

### శ్రీలంక వేదికగా టి 20 ఆసియా కప్

**ఢిల్లీ:** క్రికెట్ అభిమానులను అలరించేందుకు మరో టోర్నీ సిద్ధమైంది. మహిళల టీ 20 ఆసియా కప్-2024 ఈ నెల 19వ తేదీ నుండి ప్రారంభమై 28వ తేదీతో ముగియనుంది. క్రికెట్ అభిమానులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న టీమిండియా- పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్‌తో ఈ టోర్నీ మొదలవుతోంది. ఇందు కోసం హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో టీమిండియా ఇప్పటికే శ్రీలంక బయలుదేరి వెళ్లింది. టీ 20 ఆసియా కప్‌కు శ్రీలంక ఆతిథ్యం ఇస్తోంది. కాగా గ్రూప్ దశ ఈ నెల 19 నుండి 24 వరకూ జరగనుంది. ఈ నెల 26న సెమీ ఫైనల్స్, 28న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీలో 8 దేశాలకు చెందిన మహిళా జట్లు పాల్గొంటుండగా, మొత్తం 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇందులో రెండు సెమీ ఫైనల్, ఓ ఫైనల్ కూడా ఉంది. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఎలో టీమిండియా, పాకిస్థాన్, యునైట్ అరబిక్ ఎమిరేట్స్, నేపాల్ ఉండగా, గ్రూప్ బిలో శ్రీలంక, బంగ్లాదేశ్, మలేషియా, థాయ్‌లాండ్‌లు ఉన్నాయి. గ్రూపులోని ఒక్కో జట్టు మిగిలిన జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడనుంది. ఈ గ్రూప్ స్టేజ్‌లో టీమిండియా ఈ నెల 19న పాకిస్థాన్‌తోను, 21న యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌తోను, 23న నేపాల్‌తోను ఆడనుంది. అనంతరం గ్రూప్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌లో తలపడనున్నాయి. టీమిండియా ఈ టోర్నీలోని అన్ని మ్యాచ్‌లు కూడా దంబుల్లా వేదికగానే జరుగనున్నాయి. మ్యాచ్‌లు అన్నీ భారత కాలమానం ప్రకారం రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతాయి. అయితే మహిళల క్రికెట్‌కు ఆదరణ పెంచే ఉద్దేశ్యంతో ప్రేక్షకులకు స్టేడియాల్లోకి ఫ్రీ ఎంట్రీ ఇస్తున్నట్లు శ్రీలంక క్రికెట్ బోర్డు ప్రకటించింది. దీంతో ఎలాంటి నగదు చెల్లించకుండానే అభిమానులు స్టేడియంలో కూర్చుని మ్యాచ్‌లను ప్రత్యక్షంగా చూసే అవశం ఉంటుంది. ఆసియా కప్‌కు భారత్ మహిళల జట్టులో హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), ఉమా ఛైత్రీ (వికెట్ కీపర్), పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేనుకా సింగ్ ఠాకూర్, దయాళన్ హేమలత, ఆశా శోభన, రాధ యాదవ్, శ్రేయాంక పాటిల్, సజన సజీవన్ ఉన్నారు.

# వృద్ధిరేటుపై ఎడిబి అంచనా..

**వాణిజ్యం**

**న్యూఢిల్లీ, జూలై 17:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత జిడిపి వృద్ధిరేటు అంచనాలను ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఏడు శాతం వద్ద స్థిరంగా ఉంచింది. సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదువుతుందన్న అంచనాల మధ్య వ్యవసాయ రంగం పుంజుకుంటుందని తెలిపింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ వృద్ధి రేటు అంచనాలను 6.8శాతం నుంచి 7 శాతానికి పెంచిన విషయం విదితమే. గత నెల రిజర్వ్ బ్యాంకు సైతం 7 నుంచి 7.2శాతానికి సవరించింది. 2024 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థలో 8.2శాతం వృద్ధి రేటు నమోదైంది. అంతకుముందు యేడాది ఇది 7శాతంగా ఉంది. 2023-24 నాలుగో త్రైమాసికంలో సేవారంగం గణనీయంగా వృద్ధి చెందినట్లు ఎడిబి తెలిపింది. ఈ యేడాది కూడా అది కొనసాగుతుందని అంచనా వేసింది. తయారీ, నిర్మాణ రంగాల కార్యకలాపాలు చురుగ్గా సాగుతున్నట్లు పేర్కొంది. 2023లో నెమ్మదించిన సాగు రంగం ఈ యేడాది సాధారణం కంటే అధిక వర్షపాతం నేపథ్యంలో పుంజుకుంటుందని తెలిపింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఇది దన్నుగా నిలుస్తుందని పేర్కొంది. ప్రభుత్వ రంగ సాయంతో పెట్టుబడులకు డిమాండ్ ఊపందుకుందని ఎడిబి తెలిపింది. బ్యాంకురుణాల మంజూరు వల్ల హౌసింగ్ రంగం పుంజుకొని ప్రైవేట్ పెట్టుబడులు కూడా మెరుగ్గా ఉన్నాయని వివరించింది. ఎగుమతుల్లో వృద్ధికి మాత్రం సేవల రంగమే దన్నుగా నిలు స్తోందని తెలిపింది. సరకుల ఎగుమతుల్లో తక్కువ వృద్ధి కనిపిస్తోందని తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఆర్థికస్థితి బలంగా ఉందని, ఇది వృద్ధికి మరింత ఊతమిస్తుందని వివరించింది. అయితే వాతావరణం, భూగోళికరాజకీయాల అంశాలనుంచి ముప్పుపొంచి ఉందని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిద్రవ్యోల్బణం 4.6శాతం వద్ద ఉంటుందని, వచ్చే యేడాది 4.5 శాతానికి తగ్గుతుందని తెలిపింది.



## ఐటిఆర్ ఫైలింగ్‌లో సమస్యలు..

**న్యూఢిల్లీ, జూలై 17:** ఆదాయపు పన్ను రిటర్నులు సమర్పించడానికి జులై 31తో గడువు ముగియనుంది. ఇంకా మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఐటి వెబ్‌సైట్ ప్రకారం జులై 14 నాటికి 2.7 కోట్ల రిటర్నులు దాఖలయ్యాయి. క్రితం యేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 13శాతం అధికం. ఐటిఆర్ ఫైలింగ్‌లో ఇప్పటికీ అనేక మంది సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇ-ఫైలింగ్ సైట్‌లోకి లాగిన ఇబ్బందులు, పాస్‌వర్డ్ రీసెట్ నుంచి ఐటిఆర్ ఫారాల్లో ముందే నింపి ఉన్న సమాచారంలో తప్పుల వరకు అనేక సమస్యలు ఉంటున్నాయి. ఇ-వెరిఫికేషన్‌లోనూ సమస్యలు ఎదురవుతున్నాయి. చార్టర్డ్ అకౌంటెంట్లు సహా ఆర్థిక రంగంలోని నిపుణులు ఈ విషయాన్ని ఆదాయపు పన్ను విభాగం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కర్ణాటక చార్టెర్డ్ అకౌంటెంట్ల సమాఖ్య ఐటి ఫైలింగ్‌లో తలెత్తుతున్న కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఇన్‌కమ్ టాక్స్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వడంలో సమస్య, కీలక ఫారాలను డౌన్‌లోడ్ చేసుకోలేకపోవడం, పోర్టల్‌లోని సమాచారం, ఫారం 26ఎఎస్/ఎఐఎస్‌లోని వివరాల మధ్య వ్యత్యాసం, ఎఐఎస్, టిఐఎస్



రెస్పాన్స్‌లను సమర్పించేటప్పుడు ఆలస్యం లేదా ఫెయిల్యూర్, పాస్‌వర్డ్ రీసెట్టింగ్‌లో ఇబ్బందులు, పన్ను చెల్లింపు చలాన్ జనరేషన్‌లో సమస్య, ఫైలింగ్ సమర్పించే సమయంలో ఎర్రర్ మెసేజ్‌లు, దాఖలు చేసిన పన్ను రిటర్నులను ఇ-వెరిఫై చేయడంలో ఇబ్బందులు బహుళ ఒటిపిల జనరేషన్, ఐటిఆర్ రిసీట్ డౌన్‌లోడ్‌లో సమస్యలు వంటి ఇబ్బందులు ఉన్నాయి.

## టారిఫ్‌ల పెంపుతో పెరిగిన సగటు ఆదాయం

**ముంబై, జూలై 17:** టారిఫ్‌ల పెంపు టెలికం కంపెనీలకు మరింత ఆదాయాన్ని తెచ్చిపెట్టనుంది. ప్రతి యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం (ఎఆర్‌పియు) 2025-26లో దశాబ్ద గరిష్ట స్థాయి రూ.225-230కి చేరుకుంటుందని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎఆర్‌పియు రూ.182తో పోలిస్తే 25శాతం వృద్ధి చెందుతుందని తెలిపింది. అధిక లాభాలు, తక్కువ మూలధన వ్యయాలతో టెలికం కంపెనీల పరపతి కూడా మెరుగుపడుతుందని పేర్కొంది. రిలయన్స్ జియో, భారతీఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా టెలికం ఛార్జీలను 20 శాతం మేర పెంచడం తెలిసిందే. ఈ రేట్లు ఈ నెల 3 నుంచి అమల్లోకి వచ్చిన విషయం విదితమే. అయితే తదుపరి రీఛార్జ్‌ల నుంచే పెంచిన ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది కనుక, దీని అసలు ప్రతిఫలం వచ్చే ఆర్థిక సంవత్సరంలోనే కనిపిస్తుందని వివరించింది. 5జి సేవలతో డేటా వినియోగం పెరుగుతుందని, ఇది కూడా ఎఆర్‌పియు



పెరిగేందుకు మద్దతుగా నిలుస్తుందని క్రిసిల్ రేటింగ్స్ చీఫ్ రేటింగ్ ఆఫీసర్ మనీష్ గుప్తా తెలిపారు. విడియో స్ట్రీమింగ్ సేవల కోసం కస్టమర్లు అధిక డేటా ప్లాన్లకు మారుతున్నట్లు క్రిసిల్ తన నివేదికలో తెలిపింది. తాజా ఛార్జీల పెంపుతో టెలికం పరిశ్రమ రిటర్న్ ఆన్ కేపిటల్ ఎంప్లాయిడ్ 2023-24లో ఉన్న 7.5 శాతం నుంచి 2025-26లో 11 శాతానికి పెరుగుతుందని క్రిసిల్ అంచనా వేసింది. ఆదాయంలో మూలధన వ్యయాల శాతం 2023-24లో 28శాతంగా ఉంటే, 2025-26లో 19శాతానికి దిగొస్తుందని తెలిపింది. చాలా వరకు టెలికం సంస్థలు 5జి సేవలను అమల్లోకి తెచ్చాయని, అలాగే స్పెక్ట్రమ్‌పై అధిక వ్యయాలు 2022-23లోనే చేసినట్లు గుర్తుచేసింది. దీంతో కంపెనీల రుణ భాగం 6.4లక్షల కోట్ల నుంచి రూ.5.6 లక్షల కోట్లకు దిగొస్తుందని వివరించింది. కంపెనీలు మరో విడత రేట్లను పెంచితే, తమ తాజా అంచనాలకు ఇంకా మెరుగుపడతాయని తెలిపింది.

## బంగారం, వెండి ధరల పరుగు



**ముంబై, జూలై 17:** దేశంలో పసిడి, వెండి ధరలు ఆకాశమే హద్దుగా పెరిగిపోతున్నాయి. దేశవ్యాప్తంగా బంగారం ధరలు బుధవారం భారీగా పెరిగాయి. మేలిమి బంగారం 10 గ్రాముల ధర రూ.75వేల మార్కుకు చేరింది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ సహా తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో 24 క్యారెట్ల మేలిమి బంగారం తులం ధర ఏకంగా రూ.900 పెరిగింది. దీంతో రూ.75వేలకు చేరింది. అలాగే 22 క్యారెట్ల ఆర్నమెంట్ బంగారం ధర రూ.980 పెరిగి రూ.68,750 వద్దకు చేరింది. బెంగళూరు, ముంబైలలోనూ ఇలాగే బంగారం ధరలు పెరిగాయి. దేశ రాధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం 10గ్రాముల ధర రూ.900 పెరిగి రూ.68,900 వద్దకు చేరగా, 24క్యారెట్ల బంగారంధర రూ.980 పెరిగి రూ.75,150 వద్దకు చేరింది. ఇక చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.900 పెరిగి రూ.69,200 లకు, 24 క్యారెట్ల బంగారం ధర రూ.980 పెరిగి రూ.75,490 లకు చేరింది. దేశవ్యాప్తంగా వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. హైదరాబాద్‌లో వెండి కేజీకి రూ.1000చొప్పున పెరిగింది. దీంతో ప్రస్తుతం ఇక్కడ కేజీ వెండి ధర రూ.1,00,500 వద్దకు చేరింది.

## బడ్జెట్లో కస్టమ్స్ డ్యూటీని హేతుబద్ధం చేయాలి: ఐసిసి

**ముంబై, జూలై 17:** మరికొద్ది రోజుల్లో కేంద్ర బడ్జెట్ 2024ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పరిశ్రమ వర్గాల నుంచి పలు ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసిసి) కొన్ని కీలక అంశాల గురించి ప్రభుత్వానికి సూచనలు అందించింది. దేశీయ తయారీని పెంచే ప్రయత్నంలో భాగంగా స్టీల్,సోలార్ బ్యాటరీ, అల్యూమినియం, లిథియం సెల్‌లతో సహా వివిధ రంగాలలో కస్టమ్స్ డ్యూటీలను హేతుబద్ధం చేయాలని కోరింది. భారత్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. వీటిని ప్రభుత్వం ఉపయోగించుకోవాలి. ముడి పదార్థాలపై విధించే సుం కాలు దేశీయ తయారీదారులపై ప్రత్యేకించి దిగువ సంస్థలపై ప్రభావం చూపుతున్నాయని, పరిశ్రమల వృద్ధికి రక్షణ చర్యలు అవసరమని ఐసిసి ప్రెసిడెంట్ అమేయ ప్రభు అన్నారు. మిక్స్‌డ్ పెట్రోలియం గ్యాస్‌పై సుంకాన్ని 5శాతం నుంచి 2.5 శాతానికి తగ్గించడం ద్వారా ఇన్‌వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్‌ను సరిదిద్దాలని ఆయన కోరారు. పాలీ వినైల్ క్లోరైడ్, పాలిథిలిన్ టెరెఫ్తాలేట్, పాలీ ప్రొఫైలిన్, పాలిస్టర్లపై సుంకాన్ని 10 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. ఇది దిగుమతిపై ఆధారపడడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో దేశీయంగా ఉత్పత్తి పెరిగి, పెట్రోకెమికల్ తయారీ విభాగంలో భారత దేశాన్ని స్వయం సమృద్ధి వైపు నడిపిస్తుందని అమేయ ప్రభు చెప్పారు. పన్నుల విషయంలో ఆదాయపు పన్ను చట్టం 1961ని పూర్తిగా సమీక్షించడానికి, నిబంధనలను సరళీకృతం చేయడానికి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఐసిసి ఛాంబర్ సూచించింది. అలాగే డివిడెండ్లపై పన్ను విధించవద్దని ప్రభుత్వానికి ఐసిసి సిఫార్సు చేసింది.



## ఫిన్‌టెక్ కంపెనీలకు ఆర్‌బిఐ ఆదేశాలు

**న్యూఢిల్లీ, జూలై 17:** ఫిన్‌టెక్ స్టార్టప్‌లు కస్టమర్ వెరిఫికేషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆదేశించింది. ఇటీవల కెవైసి నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ అధికారులు ఫిన్‌టెక్ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. చర్చల అనంతరం ఆర్‌బిఐ గతంలో వెల్లడించిన నిబంధనల్లో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేశారు. ఆఫ్‌లైన్ ఆధార్ ధ్రువీకరణ, సెంట్రలైజ్డ్ కెవైసి, డిజిలాకర్ వంటి అన్ని డాక్యుమెంట్ సేకరణ ప్రక్రియలతో పాటు ఫిన్‌టెక్ కంపెనీలు డిజిటల్ కస్టమర్ ఆన్‌బోర్డింగ్‌లో భాగంగా విడియో కెవైసిని పాటించాలని ఆర్‌బిఐ తెలిపింది. గతంలో విడియో కెవైసి తప్పనిసరనే నిబంధనేదీ లేదు. కానీ ఇటీవల ఆర్‌బిఐ ఫిన్‌టెక్ కంపెనీల కస్టమర్ కెవైసి విధానంలో మార్పులు తీసుకొచ్చింది. అందులో భాగంగా కస్టమర్ ఆన్‌బోర్డింగ్‌లో తప్పకుండా విడియో కెవైసి నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే దీన్ని సడలించాలని కంపెనీ ప్రతినిధులు ఆర్‌బిఐతో చర్చలు జరిపారు. కానీ నిబంధనల్లో ఎలాంటి మార్పులు లేవని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. కచ్చితంగా అన్ని ఫిన్‌టెక్ కంపెనీలు, స్టార్టప్‌లు నిబంధనలు పాటించాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.